ఆంధ్రగ్రంథములు

వివిధగ్రంథములు

		రూ.	అ.
	ప్రతి 1-కి	రూ.	అ.
హిందీ ఇంగ్లీషు బాలశిక్ష	...	0	4
హిందీ తెనుఁగు బాలబోధ	...	0	4
పెద్దబాలశిక్ష	...	1	8
చిన్నబాలశిక్ష	...	0	8
ఆంధ్రకన్నడబాలశిక్ష	...	0	4
ఆంధ్రద్రావిడబాలశిక్ష	...	0	4
ఆంధ్రద్రావిడ మొదటివాచకము	...	0	6
డిటో రెండవవాచకము	...	0	6
చిత్రలేఖనము (Painting)	...	1	4
జంత్రి, భూమిశిస్తు, అధికపన్నులవిభజనలు విశదముగ నున్నవి		0	8
పాకశాస్త్రము, కంది సుబ్బరావుగారిది	...	1	12

సంగీతగ్రంథములు

కృష్ణలీలాతరంగిణి	...	3	0
గీతగోవిందము (అష్టపదులు)	...	2	8
క్షేత్రయపదములు	...	1	8
భగవద్గీతాసార సంకీర్తనలు	...	0	2
అధ్యాత్మరామాయణసంకీర్తనలు	...	1	4
,, కాలికో	...	1	12

ఆంధ్ర
సంస్కృత వ్యాకరణము
(ప్రథమ శిక్షాత్మకము.)

ఇది
ఆంధ్రవిద్యార్థుల సహాయార్థము
వి. ఆర్. కాలేజీహైస్కూలులో సహాయోపాధ్యాయుఁడుగానుండిన
వేదము. సూర్యనారాయణశాస్త్రిగారిచే
రచించినది.

మొదటికూర్పు.

చెన్నపురి:
వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్సన్స్ వారిచే
ప్రకటితము.

[... ghts Reserved.] [*Price Rs.* 1-4-0.

" కం. ....

....
పలువిద్య లెన్నియైనను
కులవిద్యకు సాటిరావు కువ్వలచెన్నా!"

చాటువు.

" దేశభాషలందుఁ దెలుఁగు లెస్స"—

శ్రీ కృష్ణదేవరాయలు.

ఈగ్రంథముయొక్క సర్వస్వామ్యములును నాచేత వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి అధీనము చేయఁబడినవి.

గ్రంథకర్త.

తొలిపలుకు.

బ్రహ్మశ్రీ వేదము సూర్యనారాయణశాస్త్రిగారు రచించిన ఆంధ్ర సంస్కృత వ్యాకరణమును పరిశీలించితిని. శ్రీ శాస్త్రుల వారు తమ వార్ధకమును సయితము లెక్కింపక శ్రమఁజేసి ఈ గ్రంథమును నిర్దుష్టముగఁ బ్రకటించినందున ఆంధ్ర దేశీయులకు స్వభాషలో సులభముగ సంస్కృతమున ప్రథమప్రవేశమున కనువగు పొత్తము లేని కొఱంత ప్రాయికముగఁ దీరినది. రాజ భాషను ప్రధానముగ నభ్యసించు సంస్కృతము నుపభాషగ పఠింపఁగోరిన విద్యార్థులకు ముఖ్యముగ నియ్యది అత్యంతోపయుక్తము.

వేదసంస్కృతకళాశాల,
నెల్లూరు.
13—1—1943

గా. హనుమచ్ఛాస్త్రి,
అధ్యక్షుఁడు.

ప్రస్తావన.

సంస్కృతమునకు ఆంధ్రభాష పెద్దకొమారితవంటిది. తల్లి లక్షణములు మెండుగా పెద్దకొమారితయం దగపడునట్లే ఆంధ్రమునందు సంస్కృతభాషయొక్క లక్షణము లెన్నియో కానవచ్చును.

అట్లయ్యును ఆంధ్రభాషలో ఇటీవల వెలువడిన రెండు మూఁడు గ్రంథములుతప్ప ఇప్పటికి బాలురకు సంస్కృత వ్యాకరణము బోధించు గ్రంథములు వేఱు కానరావు. గడచిన అఱువది డెబ్బదియేండ్లుగా పాఠశాలలయందు క్లిష్టమైన ఆంగ్లపరిభాషలో రచింపఁబడిన సంస్కృతవ్యాకరణములే పాఠ్యపుస్తకములుగా ఉన్నవి. ఇవి యాంగ్లము చక్కఁగాఁ జదివి యర్థముఁ జేసికొనఁగల విద్యార్థులకుఁగూడ ఉపాధ్యాయ నిరపేక్షముగా బోధపడునవి కావు.

ఇందువలన వీనిని బోధించుటకు మూఁడుభాషలు (సంస్కృతము, ఆంగ్లము, ఆంధ్రము) సమానముగాఁ దెలిసిన పండితులు కావలసివచ్చినది. ఇట్టివారు దొరకుట దుర్లభ మగుటంజేసి బాలురకు విషయము చక్కఁగా బోధగాక సంస్కృతము మిగుల కష్టమైన భాష యను భావముకలిగి కాల క్రమమున దానిని బొత్తిగా వదలుకొనుట సంభవించినది.

ఇదియే పాఠశాలలందు ఏతరగతిలోఁగాని పదిపండ్రెండుగురు సంస్కృత విద్యార్థులకన్న నెక్కువమంది చేరకపోవుటకుఁ గారణము. పాఠశాలాధికారు లిందలికారణముఁ దెలిసికొనక తటస్థముగా నుండుటచే సంస్కృతవిద్య మఱింత యధోగతికి వచ్చినది. మాతృభాషకుఁబట్టిన యీ దురవస్థను జిరకాలము చూడనోల్లక విద్యార్థుల విముఖతను యథాశక్తిఁ దొలఁగింపఁ దలంచి యీ గ్రంథరచనకు గడంగినాఁడను.

ఇందులకై ప్రసిద్ధములగు ప్రాచీనాధునిక సంస్కృత వ్యాకరణములఁ బెక్కింటిని శోధించి యందలి బోధనాపద్ధతులనే యనుసరించి బాలురకువలయు ముఖ్యాంశములను సమకూర్చి దీనిని రచించినాఁడను.

ఇట్టి యితర గ్రంథములలోఁ జెప్పఁబడిన విషయములకన్న దీనియందు ఎక్కువవిషయములు కాననగును.

హైస్కూలు విద్యార్థులకుఁ గావలసిన యంశములకన్ననిందు ఎక్కువ యంశములు బోధింపఁబడి యున్నవి.

అక్షరగుణితము దెలిసిన ప్రతిబాలుఁడునుగూడ దీనిని పరాపేక్ష లేకయే చదివి యర్థముచేసికొనునట్లు తేట తెలుఁగు [illegible]ధులు విడఁదీసి వ్రాయఁబడియున్నది. మఱియు గ్రంథ[illegible] వాడఁబడిన కఠినపదములకేమి, ఉదాహరణములకేమి [illegible]కిని అర్థము చెప్పఁబడినది. బాలురు సులువుగా జ్ఞప్తి[illegible]ంచుకొనుటకు సంధిసూత్రములకు మూలసూత్రములు

కూడ వ్రాయఁబడినవి. ఇదిగాక అచ్చటచ్చట సంస్కృతమున కును ఆంగ్లాంధ్రములకును గల సాదృశ్యము తేటపఱుపఁబడు టయేగాక సంస్కృత పరిభాషకుఁ దుల్యమగు నాంగ్ల పరిభాష యును దెలుపఁబడినది. కావున, ఇది పిన్న విద్యార్థులకు వలయు సాయ మొసంగి భాషాభివృద్ధికై నాపడిన శ్రమను సార్థకముఁ జేయవలయునని సర్వేశ్వరునిఁ బ్రార్థించుచున్నాను.

ఈ గ్రంథ రచనలో సుప్రసిద్ధులును లోకోపకారధు రీణులునగు నాధునిక వైయాకరణులవలన నేను పొందిన సాయమునకు వారికెల్లరకును నాభక్తిపూర్వక నమస్కృతు లర్పించుచున్నాను.

ఇట్లు,

విద్యార్థి శ్రేయోభిలాషి,

వేదము సూర్యనారాయణశాస్త్రి.

నెల్లూరు.
7—12—45.

విషయ సూచిక.

అధ్యాయము		పుట.
౧.	...	1
	అక్షరములను వ్రాయువిధము ...	5
౨.	మాహేశ్వరసూత్రములు ...	8
౩.	సన్ధిప్రకరణము ...	9
	I అచ్ సన్ధి ...	9
	II హల్ సన్ధి ...	16
౪.	శబ్దప్రకరణము, సాధారణ శబ్దములు	29
	(i) (అజన్తశబ్దములు) ...	31
	(ii) హలన్తశబ్దములు ...	52
	(iii) సర్వనామములు ...	77
	సంఖ్యావాచక సర్వనామములు ...	87
౫.	విశేషణములు (Adjectives)	94
౬.	ఉపసర్గలు (Prepositions)	98
౭.	క్త్వార్థకాది క్రియారూపములు	99
౮.	అవ్యయములు ...	104
౯.	ధాతువులు ...	109
	I క్రియలు, కర్త్రార్థకరూపములు, అకర్తృకరూపములు	122
	II క్రియలకు సంబంధించిన మఱికొన్ని విషయములు ...	138

అధ్యాయము		పుట
	III 2-వ వికరణిలో చేరిన జ్ఞా, క్రీఞ్ ధాతువులకు, ఉభయపదరూపములలో 'ల'కారముల యందు కలుగు భేదములు	149
౧౦.	సమాసములు (Compounds)	150
	I తత్పురుషము (Determinative Compounds)	151
	II కర్మధారయ సమాసము (Appositional Determinative Compounds)	152
	III ద్విగుసమాసము (Numeral Determinative Compounds) ...	155
	IV బహువ్రీహి సమాసము (Attriibutive Compounds) ...	156
	V అవ్యయీభావ సమాసము (Adverbial Compounds) ...	158
	VI ద్వంద్వసమాసము (Copulative Compounds)	159
	వృత్తులు ...	160

సంస్కృత వ్యాకరణము.

అధ్యాయము - ౧.

1. సంస్కృత భాష యనఁగా పూర్వకాలము ఈ దేశములో చదువుకొన్నవారు వాడుచుండిన పవిత్రమగు భాష.

సంజ్ఞలు - అక్షరములు.

2. ఈ భాషకు నలువది యెనిమిది అక్షరములు కలవు. ఇవి అచ్చులని, హల్లులని రెండు విధములు. వీనిలో అచ్చులు పదుమూఁడు, హల్లులు ముప్పది యైదు.

అచ్చులు (Vowels).

अ అ, आ ఆ, इ ఇ, ई ఈ, उ ఉ, ऊ ఊ, ऋ ఋ, ॠ ౠ, ऌ ఌ, ए ఏ, ऐ ఐ, ओ ఓ, औ ఔ అనునవి. ఇవి 'ప్రాణులు' అనఁగా వీనికి వేరు వర్ణములు (అక్షరములు) చేరకయే పూర్తిగా పలుకును. కావున ఇవి 'స్వరములు' అని చెప్పఁబడును. వీనిలో ए, ऐ, ओ, औ లు సంయుక్తాచ్చులు, అనఁగా ఒక్కొక్కటి రెండేసి అచ్చులు చేరి ఏర్పడినవి. తక్కిన వానివలె కేవలాచ్చులు కావు.

అచ్చులు 'హ్రస్వములు' (పొట్టివి) అని, 'దీర్ఘములు' (పొడుగువి) అని రెండువిధములు. अ, इ, उ, ऋ, ऌ అనునవి హ్రస్వములు. आ, ई, ऊ, ॠ, ए, ऐ, ओ, औ దీర్ఘములు.

హల్లులు (Consonants)

1. కంఠ్యములు. क् క్, ख् ఖ్, ग् గ్, घ् ఘ్, ङ् ఙ్, Gutturals.

2. తాలవ్యములు. च् చ్, छ् ఛ్, ज् జ్, झ् ఝ్, ञ् ఞ్, Palatals.

3. మూర్ధన్యములు. ट् ట్, ठ् ఠ్, ड् డ్, ढ् ఢ్, ण् ణ్, Linguals.

4. దంత్యములు. त् త్, थ् థ్, द् ద్, ध् ధ్, न् న్, Dentals.

5. ఓష్ఠ్యములు. प् ప్, फ् ఫ్, ब् బ్, भ् భ్, म् మ్, Labials.

వీనికి స్వతంత్రమైన ఉచ్చారణ అనఁగా పలుకుబడి లేదు. కాఁబట్టి వీనికి अ కారము చేర్చి 'क క, ख ఖ, च చ, छ ఛ' అని పలుకుదురు.

3. ఈ హల్లులలో మొదటి వరుసలో నుండువానికి ఉత్పత్తిస్థానము (పలుకునట్టి స్థానము) కంఠము గనుక ఇవి 'కంఠ్యములు' అనఁబడును. వీనినే 'క' వర్గమని చెప్పుదురు.

రెండవ వరుసలోనివానికి తాలువు అనఁగా లోపలి దవుడలు స్థానము—కావున వీనిని 'తాలవ్యములు' అని చెప్పుదురు. వీనికి 'చ' వర్గమని పేరు.

మూడవ వరుసవానికి మూర్ధము లేక తల స్థానము గనుక వీనికి 'మూర్ధన్యములు' అని పేరు. వీనిని 'ట' వర్గ మందురు.

నాల్గవ వరుసవానికి దంతములు (పండ్లు) స్థానము. వీనిని 'దంత్యములు' అని 'త' వర్గమని చెప్పుదురు.

అయిదవ వరుసవానికి ఉత్పత్తిస్థానము ఓష్ఠములు అనఁగా పెదవులు. ఇందువలన వీనిని 'ఓష్ఠ్యములు' అని 'ప' వర్గమని అందురు.

4. 'క' కారము మొదలు 'మ' కారముతో అంతమగు వర్ణములు 'స్పర్శములు'.

य्, र्, ल्, व्, అను వర్ణములు పైన చెప్పిన అయిదు వర్గములకును, ఊష్మములు (Sibilants) అనఁగా श्, ष्, स्, ह లకును నడుమ ఉండుటచేత "అంతఃస్థములు" (Semi-Vowels) అను పేరును పొందినవి.

श्, ष्, स्, ह లు ఊష్మములు - ఇవి శ్వాసతో పలుకు నట్టి వర్ణములు. వీనిలో ह 'మహాప్రాణము' (Aspirate) అనఁ బడును. మహాప్రాణమనఁగా బలమగు శ్వాసతో పలుకునది.

5. ఈ క్రింది వర్ణములస్థానములను కూడ జ్ఞప్తియం దుంచుకొనవలెను.

(1) अ, आ, ह: (h) - కంఠ్యములు.

ః విసర్గ (h) - ఇది ఒక పదము చివరవచ్చునట్టి 'హ' కారమునకు గుర్తు. ఉ.—रामः (రామః)

(2) इ, ई, य, श—తాలవ్యములు.

(3) ऋ, ॠ, र, ष—మూర్ధన్యములు.

(4) ऌ, ॡ, ल, स—దంత్యములు.

उ, ऊ ఉపధ్మానీయము-ఓష్ఠ్యములు- प, फ లకు ముందు వచ్చునట్టి అర్ధవిసర్గకు 'ఉపధ్మానీయము'అని పేరు. ఉ-गप, गफ.

ञ, म, ङ, ण, न లకు ముందు చెప్పిన ప్రత్యేకస్థానములుగాక నాసిక అనఁగా ముక్కుకూడ స్థానము. కాఁబట్టి వీనిని 'అనునాసికములు' (ముక్కుతో పలుకునవి) అందురు.

ए, ऐ లకు కంఠము తాలువులు, ओ, औ లకు కంఠము, ఓష్ఠములు, व అను వర్ణమునకు దన్తములు, ఓష్ఠములును, జిహ్వామూలీయమునకు అనఁగా क, ख లకు ముందు వచ్చునట్టి అర్ధవిసర్గకు జిహ్వాయొక్క మూలము లేక నాలుకయొక్క మొదలు స్థానము. ఉ- गक, गख.

6. మొదటి అయిదు వర్గములలోని కడపటి మూఁడు వర్ణములును, అంతఃస్థములు, ह యును చేరి 'హాశ్శు'లు (Soft Consonants) అనఁబడును. తక్కినవి 'ఖర్రు'లు (Hard Consonants) అనఁబడును.

7. म అనువర్ణమునకు గుర్తుగా ఏదేని ఒక అక్షరము పైన ఉండునట్టి బిందువు లేక చుక్కకు 'అనుస్వారము' అని పేరు. అనుస్వారము కేవలము నాసిక (ముక్కు)తో పలుకునట్టి వర్ణము. ఉ- अंशः (భాగము) అనుచోట अ కారము మీఁద నున్న చుక్క 'అనుస్వారము'

౩. కొన్నిచోట్ల ङ, ञ, ण అనునవి అనునాసికము లగును. అప్పుడు వానిని ङँ, ञँ, णँ అని అర్ధ చంద్రాకారపు గీతలో చుక్కపెట్టి వర్ణముపైన వ్రాయవలెను. ఈగుర్తును 'చంద్రబిందువు' అందురు.

అక్షరములను వ్రాయువిధము.

1. ఉత్తహల్లును వ్రాయునప్పుడు దానిక్రింద గీతపెట్టి వ్రాయవలెను. క్ - क्.
2. హల్లుతో అచ్చులు చేరినపుడు क క, का కా, कि కి, की కీ, कु కు, कू కూ, कृ కృ, कॄ కౄ, कॢ క్లృ, के కే, कै కై, को కో, कौ కౌ అని వ్రాయవలెను.

హల్లుతో आ, इ, ई మొదలగు అచ్చులు చేరినపుడు పైవిధముగా వ్రాయవలెను.

अ కారముతో చేర్చి సంయుక్తహల్లులను ఒకటిగా వ్రాయువిధము:—

क्क	క్క	क्म	క్మ	क्ष	క్ష	ग्न	గ్న
क्ख	క్ఖ	क्य	క్య	क्ष्ण	క్ష్ణ	ग्र	గ్ర
क्च	క్చ	क्र	క్ర	क्ष्म	క్ష్మ	ग्र्य	గ్ర్య
क्त	క్త	र्क	ర్క	क्ष्य	క్ష్య	ग्ल	గ్ల
क्त्य	క్త్య	क्ल	క్ల	क्ष्व	క్ష్వ	ग्व	గ్వ
क्त्व	క్త్వ	क्व	క్వ	ख्य	ఖ్య	घ्न	ఘ్న
क्न	క్న	क्व्य	క్వ్య	ग्ध	గ్ధ	घ्य	ఘ్య

र्घ्य	ర్ఘ్య	ण्म	ణ్మ	द्द	ద్ద	प्ल	ప్ల
घ्र	ఘ్ర	ण्य	ణ్య	द्ध	ద్ధ	प्स	ప్స
घ्व	ఘ్వ	ण्व	ణ్వ	द्भ	ద్భ	ब्ज	బ్జ
ङ्क	ఙ్క	त्त	త్త	द्म	ద్మ	ब्द	బ్ద
ङ्क्त	ఙ్క్త	त्त्र	త్త్ర	द्य	ద్య	ब्ध	బ్ధ
च्च	చ్చ	त्थ	త్థ	र्द्य	ర్ద్య	ब्य	బ్య
च्छ	చ్ఛ	त्म्य	త్మ్య	द्र	ద్ర	ब्र	బ్ర
च्छ्र	చ్ఛ్ర	त्र्य	త్ర్య	द्र्य	ద్ర్య	भ्य	భ్య
च्छ्व	చ్ఛ్వ	थ्य	థ్య	द्व	ద్వ	भ्र	భ్ర
च्म	చ్మ	र्थ्य	ర్థ్య	ध्न	ధ్న	म्म	మ్మ
च्य	చ్య	त्न	త్న	ध्म	ధ్మ	म्य	మ్య
र्च्य	ర్చ్య	त्प	త్ప	ध्य	ధ్య	र्म्य	ర్మ్య
ज्ज	జ్జ	त्प्र	త్ప్ర	ध्र	ధ్ర	म्र	మ్ర
ज्र	జ్ర	त्फ	త్ఫ	ध्व	ధ్వ	म्ल	మ్ల
ज्व	జ్వ	त्म	త్మ	न्न	న్న	र्ण्य	ర్ణ్య
ट्ट	ట్ట	त्य	త్య	न्म	న్మ	र्ध्व	ర్ధ్వ
ट्य	ట్య	त्र	త్ర	न्य	న్య	ल्क	ల్క
ठ्य	ఠ్య	त्व	త్వ	न्व	న్వ	ल्प	ల్ప
ड्य	డ్య	त्स	త్స	प्त	ప్త	ल्म	ల్మ
ढ्य	ఢ్య	त्स्न	త్స్న	प्न	ప్న	ल्य	ల్య
र्ढ्य	ర్ఢ్య	त्स्य	త్స్య	प्य	ప్య	ल्ल	ల్ల
ण्ण	ణ్ణ	द्ग	ద్గ	प्र	ప్ర	ल्व	ల్వ

व्य	వ్య	ष्क	ష్క	ष्म	ష్మ	स्र	స్ర
र्व्य	ర్వ్య	ष्क्र	ష్క్ర	ष्य	ష్య	ह्ण	హ్ణ
व्र	వ్ర	ष्ट	ష్ట	र्ष्य	ర్ష్య	ह्न	హ్న
श्च	శ్చ	ष्ट्य	ష్ట్య	ष्व	ష్వ	ह्म	హ్మ
श्न	శ్న	ष्ट्र	ష్ట్ర	स्क	స్క	ह्य	హ్య
श्म	శ్మ	ष्ट्व	ష్ట్వ	स्ख	స్ఖ	र्ह्य	ర్హ్య
श्य	శ్య	ष्ठ	ష్ఠ	स्त	స్త	ह्र	హ్ర
र्श्य	ర్శ్య	ष्ठ्य	ష్ఠ్య	स्थ	స్థ	ह्ल	హ్ల
श्र	శ్ర	ष्ण	ష్ణ	स्न	స్న	ह्व	హ్వ
श्र्य	శ్ర్య	र्ष्ण	ర్ష్ణ	स्फ	స్ఫ		
श्ल	శ్ల	ष्प	ష్ప	स्म	స్మ		
श्व	శ్వ	ष्प्र	ష్ప్ర	स्य	స్య		

వీనితో अ, आ, इ, ई మొదలగు అచ్చులు చేరినపుడు का, कि, की మొదలగు వానివలెనే వ్రాయవలెను.

ఉ.—प्ता ప్తా, क्ति క్తి, न्त्री న్త్రీ, क्तु క్తు, ग्यो గ్యో, क्षौ క్షౌ, न्त्रू న్త్రూ, श्र्यौ శ్ర్యౌ మొ.

అధ్యాయము ౨.

మాహేశ్వరసూత్రములు.

అక్షరములనన్నింటిని తెలిసికొనుటకు సూత్రములు.

ఇవి యేవనఁగా - अइउण्, ऋऌक्, एओङ्, ऐऔच्, हयवरट्, लण्, ञमङणनम्, झभञ्, घढधष्, जबगडदश्, खफछठथचटतव्, कपय्, शषसर्, हल्.

వీనివలన 'ప్రత్యాహారములు' అనఁగా కావలసిన అక్షరములను ఒకటిగా చేర్చి సంగ్రహముగా చెప్పునట్టి పద్ధతి ఏర్పడినది. అది ఎట్లనఁగా— अइउण् అను సూత్రములో మొదటనుండు अ అనువర్ణమును చివరనుండు ण् అను వర్ణమును చేర్చిన अण् అను ప్రత్యాహార మేర్పడును. ఇది మొదటి अ అను అచ్చునకును इ उ అను అచ్చులకును గుర్తు. ఇందు తుదనుండు ण् అను వర్ణము अ, इ, उ అను వానిని ఒకటిగా చేర్చి చెప్పుటకు ఆధారమేగాని వానితో చేరదు. అనఁగా ప్రత్యాహారములలో తుదివర్ణమును వదలివేయవలెను. ఇట్లే अक् అనునది अ इ उ ऋ ऌ అను వానికి గుర్తు. अच् అనునది अ మొదలు च् వరకు నుండు వర్ణములను, हल् అనునది ह మొదలు ल् వరకు నుండు వర్ణములను తెలుపును. ఇదియే 'అచ్చులు' 'హల్లులు' అను పేళ్లకు కారణము (మా॰ సూ. णादयोऽणाचर्थाः)

అధ్యాయము. 3.

సన్ధి ప్రకరణము.

'సన్ధి' యనఁగా ఒకటిగా చేరుట. సంస్కృతములో ఎదురెదురుగానుండు రెండువర్ణములను వేర్వేఱుగా పలుకుట కష్టమైనపుడు ఆ రెంటిని గాని ఒక దానిని గాని తీసి వైచి మఱియొక వర్ణమునుగాని రెండువర్ణములను గాని పలుకుట కలదు. ఈయేర్పాటుకు సన్ధి యని పేరు.

I. అచ్సన్ధి (అచ్చులను ఒకటిగా చేయుట.)

సవర్ణమనఁగా తనజాతిలో చేరిన వర్ణము. రెండువర్ణములకు పలుకునట్టి స్థానము ఒకటే అయినయెడల ఆ రెండును 'సవర్ణము' లని చెప్పఁబడును. ఉదా - अ, आ లకు अ గాని आ గాని సవర్ణములు. इ, ई లకు इ గాని ई గాని సవర్ణములు. అంతే గాని अ, आ లకు इ, ई లు సవర్ణములు కావు.

1. హ్రస్వదీర్ఘములైన अ इ उ ऋ ऌ (अक्) లకు సవర్ణముపరమైనపుడు పూర్వాపరములకు బదులుగా అనఁగా మొదటి దానికిని రెండవ దానికిని బదులుగా మొదటి అచ్చే దీర్ఘమైవచ్చును. (अकः सवर्णे दीर्घः)

ఉ.—मम+अन्नम् = ममान्नम् (నాఅన్నము) ఇచట म् అను హల్లుతో अ అను అచ్చుచేరుటచేత म అయినది కావున. अ కారమునకు अ కారము పరమయినది.

तव+आशा = तवाशा (నీ ఆశ) ఇచ్చట अ కారమునకు आ కారము పరమయినది.

धरा+अधिपः = धराधिपः (భూమినేలువాఁడు)
कथा+आरम्भः = कथारम्भः (కథయొక్క ఆరంభము).
कवि+ईशः = कवीशः (కవులలో శ్రేష్ఠుఁడు)
गुणी+इह = गुणीह (గుణవంతుఁడు ఈలోకమున)
वाणी+ईशः = वाणीशः (సరస్వతికి ఈశుఁడు లేక బ్రహ్మ)
वदति+इति = वदतीति (చెప్పును అని)
गुरु+उष्णम् = गुरूष्णम् (హెచ్చు వేడిమి)
साधु+उक्तम् = साधूक्तम् (బాగుగా చెప్పఁబడినది)
चमू+उत्साहः = चमूत्साहः (సేనయొక్క ఉత్సాహము)
वधू+ऊरुः = वधूरुः (స్త్రీయొక్క తొడ)
पितृ+ऋणम् = पितॄणम् (తండ్రికి అప్పు)
कर्तृ+ऌकारः = कर्तॄकारः (కర్తయొక్క ఌకారము)
कर्तॄकारः - ఇట ऋ, ऌ వర్ణములు సవర్ణములు.

2. अ, आ లకు హ్రస్వదీర్ఘములగు इ उ ऋ ऌ లు పరమైనపుడు పూర్వములకు బదులు రెండవవాని గుణము వరుసగా ఏకాదేశమగును (ఒకటే వచ్చును). (आद्गुणः)

इ, ई లకు గుణము ए
उ, ऊ లకు ,, ओ
ऋ, ॠ లకు ,, अर्
ऌ కు ,, अल्

ఉదా:—गच्छ+इति = गच्छेति (పొమ్ము అని)

रमा+इयम् = रमेयम् (లక్ష్మి ఈమె)

तव+ईशः = तवेशः (నీ ప్రభువు)

आत्मा+ईप्सितम् = आत्मेप्सितम् (తనచేత కోరం బడినది).

मम+उन्नतिः = ममोन्नतिः (నా హెచ్చు)

रम्भा+उवाच = रम्भोवाच (రంభ చెప్పెను)

तव+ऊहा = तवोहा (నీ ఊహ)

स्थिरा+ऊर्ध्वम् = स्थिरोर्ध्वम् (భూమికి పైన)

घन+ऋद्धिः = घनर्द्धिः (గొప్పవృద్ధి)

पर+ऌकारः = परल्कारः (పరమైన ఌకారము)

अक् (ए, ऐ, ओ, औ లు తప్ప తక్కిన అచ్చులకు)

(హ్రస్వ ఋ కారము పరమైనపుడు సన్ధి వైకల్పికము-సన్ధి రానపుడు వానికి హ్రస్వమువచ్చును - హ్రస్వము రానపుడు సన్ధివచ్చును.

ఉదా:—ब्रह्मा+ऋषिः = ब्रह्मऋषिः లేక ब्रह्मर्षिः—(ऋत्यकः)

4. अ, आ లకు ए, ऐ లు పరమయినపుడు పూర్వాపరములకు బదులుగా ऐ అను వృద్ధి అక్షరమును, ओ, औ లు పరమైనపుడు औ అనువృద్ధి అక్షరమును ఏకాదేశమగును. (वृद्धिरादैच्)

अ आ లకు వృద్ధి అక్షరము आ
इ ई ए ऐ లకు „ „ ऐ
उ ऊ ओ औ లకు „ „ औ
ऋ ॠ లకు „ „ आर्
ऌ కు „ „ आल्

ఉదా:—मम+एव = ममैव (నాకే)

रमा+एति = रमैति (లక్ష్మివచ్చును)

तस्य+ऐश्वर्यम् = तस्यैश्वर्यम् (వానియొక్క ఐశ్వర్యము)

सुत्रामा+ऐरावतः = सुत्रामैरावतः (ఇంద్రునిఐరావతము)

वन+ओषधिः = वनौषधिः (అడవిమూలిక)

शूर+औत्सुक्यम् = शूरौत्सुक्यम् (శూరునియొక్క ఉత్సాహము)

दुर्गा+ओष्ठः = दुर्गौष्ठः (పార్వతియొక్క పెదవి)

कुटिला+औद्धत्यम्=कुटिलौद्धत्यम् (దుష్టురాలిదౌర్జన్యము)

5. పదాన్తమందుండు హ్రస్వదీర్ఘములైన इ, उ, ऋ ऌ (इक्) లకు మఱియొకపదము మొదటనుండు అసవర్ణముపర మయినయెడల వానికి మారుగా य्, व्, र्, ल् లు వరుసగా వచ్చును. (इकोयणचि)

ఎట్లనఁగా—

इ, ई లకు ... य्

उ, ऊ లకు ... व्

ऋ కు ... र्

ऌ కు ... ल्

ఉదా:—इति+अवदत् = इत्यवदत् (అని చెప్పెను)

इति+आज्ञा = इत्याज्ञा (అని ఉత్తరువు)

వీనిలో इ కారమునకు अ आ లు అసవర్ణములు కావున य् వచ్చినది.

मधु+आनयति = मध्वानयति (తేనె తెచ్చుచున్నాఁడు)

धातृ+अंशः = धात्रंशः (బ్రహ్మయొక్క అంశము)

ऌ+आकृतिः = लाकृतिः ('ఌ' యొక్క ఆకారము)

వీనిలో उ, ऋ, ऌ లకు పరమయినవి అసవర్ణములు గావున వానికి మారుగా व्, र्, ल् లు వచ్చినవి.

इति+एवम् = इत्येवम् (అని ఇట్లు)

गुणी+एषः = गुण्येषः (గుణవంతుఁడు వీఁడు)

धनी+ऐच्छत् = धन्यैच्छत् (ధనవంతుఁడు కోరెను)

వీనిలో इ ई లకు ए ऐ లు అసవర్ణములు. కావున వానికి य् వచ్చినది.

ओ, औ లు పరమైనపుడును ఇట్లే य् వచ్చును.

ఉదా:—दधि+ओदनम् = दध्योदनम् (పెరుఁగన్నము)

वृद्धि+औषधम् = वृद्ध्यौषधम् (వృద్ధికి మందు)

6. పదాన్తమందుండు ए, ओ లకు अ వర్ణము పరమైన యెడల పరమైన अ వర్ణమునకు లోపము కలుగును. అనఁగా అది పలుకఁబడదు. దాని స్థానములో ऽ అనుగుర్తు పెట్టఁబడును. దీనికి 'అవగ్రహ' మని పేరు. (एङः पदान्तादति)

ఉదా:—ते+अम्बा = तेऽम्बा (నీతల్లి)

शम्भो+अव = शम्भोऽव (ఓశివుఁడా కాపాడుము)

7. ए, ओ ऐ औ (एच्) లకు అచ్చు పరమయినపుడు వానికి క్రమముగా अय्, अव्, आय्, आव् లు వచ్చును. పరమైన అచ్చుమాత్రము అట్లే ఉండును. వీనిలోని य्, व् లు పదాన్తమందుండెనేని వానికి సన్ధి వైకల్పికము, అనఁగా సన్ధి చేసిన చేయవచ్చును. లేదా వదలివేయవచ్చును. ఇట్లు వదలివేయుటవలన వాని కెదురగు అచ్చులకు సన్ధి రాదు.

(एचोयवायावः, लोपः शाकल्यस्य)

ఉదా:—ते+इच्छन्ति = तयिच्छन्ति లేక तइच्छन्ति (వారు కోరుచున్నారు)

गुरो+एहि = गुरवेहि లేక गुरएहि (గురువా, రమ్ము)

कस्मै+अयच्छत् = कस्माययच्छत् లేక कस्मा अयच्छत् (ఎవని కిచ్చెను?)

तौ+आगतौ = तावागतौ లేక ताआगतौ (వారిద్దఱు వచ్చినారు)

8. ఉపసర్గ (Preposition) చివరనుండు अ, आ లకు వదేనిధాతువు (క్రియయొక్క తొలిరూపము) మొదటనుండు ऋ కారము పరమైనచో వృద్ధి ఏకాదేశ మగును.

(उपसर्गादृति धातौ)

ఉదా:—प्र + ऋच्छति = प्रार्च्छति (వాఁడు వడిగా పోవుచున్నాఁడు.)

9. ఉపసర్గ (Preposition) చివరనుండు अ, आ లకు ధాతువు (Verbal root) మొదటనుండు ए, ओ లు పరమైన యెడల పూర్వపరములకు బదులు ए, ओ లే ఏకాదేశ మగును. కాని ఈ अ, आ లు इ=పోవు एध् = పెరుగు అనుధాతువుల యొక్క రూపములకు మొదటనుండు ए తో చేరినపుడు ए కు బదులు ऐ వచ్చును. (एङि पररूपम् ; एत्येधत्यूठ्सु)

ఉదా:—प्र+एजते = प्रेजते (వాఁడు వణకుచున్నాఁడు)

परा+ओहति = परोहति (అమితముగా స్తుతి చేయుచున్నాఁడు)

अव+एति = अवैति (తెలిసికొనును)

परा+एधते=परैधते (విరుద్ధముగా వృద్ధియగుచున్నాఁడు)

10. ధాతువుయొక్క అర్థమును మార్చుటకు దానికి ముందు ఉంచఁబడు प्र, उप, अव, अनु మొదలగువానికి 'ఉపసర్గ' లని పేరు. (उपसर्गाः क्रियायोगे)

11. ई, ऊ, ए లు ఒక నామవాచకముయొక్కగాని క్రియారూపముయొక్కగాని ద్వివచనమునకు చివర నున్న యెడల వానికి అచ్చుపరమైనను సన్ధి రాదు. అప్పుడు వానిని 'ప్రగృహ్యము' లందురు. (ईदूदेद्द्विवचनं प्रगृह्यम्)

ఉదా:—हरी+इमौ = हरी इमौ (ఈ ఇద్దఱు హరులు)

शम्भू+एतौ = शम्भू एतौ (ఈ ఇద్దఱు శంభువులు)

रमे+इमे = रमे इमे (ఈ ఇద్దఱు లక్ష్ములు)

भजेते+अमू = भजेते अमू (వీ రిద్దఱు అనుభవించుచు న్నారు)

याचेते+इदम् = याचेते इदम् (ఇద్దఱు దీనిని యాచించు చున్నారు)

युध्येते+उभौ = युध्येते उभौ (వారిద్దఱు యుద్ధము చేయు చున్నారు)

अमू (వీరిద్దఱు), अमी (వీరందఱు) అను సర్వనామములయందలి ఈ, ఊ లకుకూడ అచ్చుపరమైనను సన్ధి రాదు.

ఉదా:—अमी+ईशाः = अमी ईशाः (వీరు ప్రభువులు)

अमू + आसाते = अमू आसाते (వీరిద్దఱు ఉన్నారు)

12. ఒక్కటే అచ్చుగానుండు 'నిపాతము' (Interjection) ను, అంతమందు ఆ ఉండు నిపాతమును ప్రగృహ్యములు - అనఁగా సన్ధిలో మాఱవు.

(निपातएकाजनाङ् ; ओत्)

ఉదా:—इ+इन्द्र = इइन्द्र (ఓ ఇంద్రుఁడా !)

उ+उमेश = उउमेश (ఓ ఈశ్వరుఁడా !)

अहो+ईशाः = अहोईशाः (ఓహో, ప్రభువులారా !)

II. హల్సన్ధి (హల్లులయొక్క సన్ధి)

1. 'स' కార 'त' వర్గములు 'श' కార 'च' వర్గములతో చేరినయెడల వానికి బదులు 'श' కార 'च' వర్గములు వచ్చును. ఎట్లనఁగా 'स' కారమునకు బదులు 'श'

కారము त, थ, द, ध, न లకు బదులు च, छ, ज, झ, ञలును వచ్చును. (स्तोश्चुनाश्चुः)

ఉదా:—कृष्णस्+शेते = कृष्णश्शेते (కృష్ణుఁడు నిద్రించుచున్నాఁడు)

रामस्+चिनोति = रामश्चिनोति (రాముఁడు ప్రోగుచేయుచున్నాఁడు)

सत्+चरित्रम् = सच्चरित्रम् (మంచినడత)

शार्ङ्गिन्+जय = शार्ङ्गिञ्जय (ఓ విష్ణువా! జయింపుము)

2. 'स' కార 'त' వర్గములు 'ष' కార 'ट' వర్గములతోఁ జేరినయెడల వానికి బదులు 'ष' కార 'ट' వర్గములు వచ్చును. ఎట్లనఁగా—स కారమునకు బదులు ष కారమును, त, थ, द, ध, न లకు బదులు ट, ठ, ड, ढ, ण లును వచ్చును. (स्तोःष्टुना ष्टुः)

ఉదా:—पुत्रस्+षष्ठः = पुत्रष्षष्ठः (ఆఱవకొడుకు)

मित्रस्+टीकते = मित्रष्टीकते (మిత్త్రుఁడు ఉన్నాఁడు)

पेष्+ता = पेष्टा (తిరుగలి)

तत्+टीका = तट्टीका (దానికి టీక)

चक्रिन्+ढौकसे = चक्रिण्ढौकसे (ఓ విష్ణువా! నీవు పోవుచున్నావు)

3. హ్రస్వాచ్చుకు పరమైన 'छ' కారమునకు ద్విత్వము నిత్యముగా వచ్చును, అనఁగా దానికి ద్విత్వము, తప్పక వచ్చును. (छेच ह्रस्वस्य छेतुक्)

ఉదా:—शिव+छाया = शिवच्छाया (శివునియొక్క నీడ)

4. పదాన్తమందు దీర్ఘమగు అచ్చునకు छ కారము పరమైనయెడల దానికి च्छ కారము వైకల్పికముగ వచ్చును.

(पदान्ताद्वा)

ఉదా:—लक्ष्मी+छाया = लक्ष्मीच्छाया లేక लक्ष्मी छाया (లక్ష్మియొక్క నీడ)

5. छ కారమునకు ముందు आ, मा అను ఉపసర్గలు ఉన్నపుడుకూడ దానికి ద్విత్వము నిత్యముగ వచ్చును.

(आङ्माङो श्च)

ఉదా:—आ + छादितः = आच्छादितः (కప్పఁబడినవాఁడు లేక కప్పఁబడినది)

मा+छेदय = माच्छेदय (నఱుకవలదు)

6. ఒకపదము చివరనుండు ఏ హల్లుకుగాని (అంతఃస్థములకును అనునాసికములకును తప్ప) 'హశ్శు' (Soft Consonant) గాని, అచ్చుగాని పరమయినయెడల దానివర్గములోని మూఁడవ అక్షరము దానికిబదులుగా వచ్చును.

(झलां जशोऽन्ते)

ఉదా:—तत्+भोगः = तद्भोगः (వాని భోగము)

द्विट्+घोषः = द्विड्घोषः (శత్రువుయొక్క ఘోష)

तत्+रागः = तद्रागः (ఆరాగము)

वाक्+ईशः = वागीशः (బృహస్పతి)

तत्+आगमनम् = तदागमनम् (వానిరాక)

7. పదాన్తమందుండు ఏ హల్లుకుగాని అనునాసికము పరమైనయెడల వానికిబదులు దాని వర్గములోని అనునాసికము వైకల్పికముగ వచ్చును. (यरोऽनुनासिकेऽनुनासिको वा)

ఉదా:—एतत्+मुरारिः అనుదానికి एतन्मुरारिः (= ఈవిష్ణువు) అనిగాని एतद्मुरारिः అనిగాని అగును. ఇట్లే षड्+मुखः= षण्मुखः (ఆఱుమొగములు గలవాఁడు లేక షణ్ముఖుఁడు), षड्मुखः అనియును, भवत्+महिमा=भवन्महिमा, भवद्महिमा అనియును అగును.

పరమగు అను నాసికము ఒక ప్రత్యయము (Termination) మొదట నుండెనేని ఈసన్ధినిత్యము అనఁగా తప్పక వచ్చును.

ఉదా:—तत्+मात्रम् =तन्मात्रम् (అదిమాత్రము; ఆమాత్రము)

चित्+मयम् = चिन्मयम् (జ్ఞానమువలన ఏర్పడినది)

8. 'त' వర్గాక్షరమునకు ल కారము పరమయినచో పూర్వపరములకు బదులు రెండవదాని సవర్ణము వచ్చును. (तोर्लि)

ఉదా:—तत्+लक्षणम् =तल्लक्षणम् (దానిలక్షణము)

विद्वान्+लिखति = विद्वाँल्लिखति (పండితుఁడు వ్రాయును) ఇచట 'न' కారమునకు మారుగా అనునాసిక ल కారము వచ్చును. ఈ 'ल' కారము అనునాసికమని తెలుపుటకు

దానిపైన అర్ధచన్ద్రాకారపు గుర్తు లేక చన్ద్రబిందువు ँ పెట్టఁబడును.

9. 'ఝల్లు'లకు 'ఖర్రు'లు (Surds లేక Hard Consonants) పరమయినపుడు వానికి బదులు 'చర్రు'లు వచ్చును.

(खरि झलां चरः स्युः)

'ఝల్లు' లనఁగా మాహేశ్వరసూత్రములలో తుది వర్ణములను విడిచి 'ఝ'కారమునకును కడపటి 'ञ' కారమునకును నడుమనుండు వర్ణములు.

'ఖర్రు' లనఁగా 'ख' కారము మొదలు 'ष' కారము వఱకునుండు వర్ణములు.

'చర్రు' లనఁగా 'च' కారము మొదలు ष కారము వఱకునుండు వర్ణములు.

ఉదా:—उद्+स्थानम् = उत्थानम् (పైకిలేచుట)

उद्+स्तम्भनम् = उत्तम्भनम् (ప్రాపు)

10. 'ఝయ్'కు అనఁగా వర్గాక్షరములలోని మొదటి నాల్గింటిలో దేనికిఁగాని 'ह' కారము పరమయినచో దానికి బదులుగా దాని పూర్వవర్ణముయొక్క వర్గములోని నాల్గవ అక్షరము వైకల్పికముగ వచ్చును. (झयोहोऽन्यतरस्याम्)

ఉదా:—वाक्+हरिः = वाग्हरिः లేక वाग्घरिः (మాటలలో సింహము)

तत्+हयः = तद्हयः లేక तद्धयः (వానిగుఱ్ఱము)

11. 'श' కారమునకు ముందు వర్గాక్షరములలో మొదటి నాల్గింటియందు ఏదిగాని ఉండిదానికి అచ్చు, అంతఃస్థము, 'హ' కారము, అనునాసికము పరమయినచో అది ('श' కారము) వైకల్పికముగ छ కారమగును.

(शश्छोऽटि ; शश्छोऽमि)

ఉదా:—तत्+शिवः = तच् शिवः లేక तच्छिवः (ఆశివుఁడు)

सत्+शास्त्रम् = सच् शास्त्रम् లేక सच्छास्त्रम् (మంచిశాస్త్రము)

एतत्+श्रुतम् = एतच् श्रुतम् లేక एतच्छ्रुतम् (ఇది వేదము)

सम्यक्+श्लाघ्यः = सम्यच् श्लाघ्यः లేక सम्यच्छ्लाघ्यः

(చక్కగా శ్లాఘింపఁదగినవాఁడు)

12. పదాన్తమందుండు म् అను వర్ణము దానికి ఏఅచ్చు పరమయినను మార్పుచెందదు.

ఉదా:—तम् + आह्वय = तमाह्वय (వానిని పిలువుము)

अहम्+एव = अहमेव (నేనే)

13. పదాన్తమందుండు म् కు హల్లు పరమైనయెడల దానికి అనుస్వారము వైకల్పికముగా వచ్చును. श्, ष्, स्, ह्, र् లు పరమైనపుడు మాత్రము నిత్యము గావచ్చును.

(मोऽनुस्वारः)

ఉదా:—एनम्+सः = एनं सः (వీనిని వాఁడు)

धनम्+हरति=धनं हरति (ధనమును హరించుచున్నాఁడు)

सम्+रक्षति = संरक्षति (చక్కగా కాపాడును)

14. తక్కిన హల్లులకు ముందు తుది म् అనుస్వారముగా నైనను పరమయినహల్లుయొక్క వర్గములోని అను నాసికముగా నైనను మారును. य्, व्, ल् లు పరమైనచో వానికి బదులు అను నాసిక य्, व्, ल् లు వచ్చును. వీనిని यँ, वँ, लँ అని వ్రాయవలెను. (वापदान्तस्य)

ఉదా:—वयम्+कुर्मः = वयं कुर्मः లేక वयङ्कुर्मः (మేము లేక మనము చేయుచున్నాము)

त्वम्+च = त्वंच లేక त्वञ्च (నీవును)

सम्+प्राप्तिः = संप्राप्तिः లేక सम्प्राप्तिः (లెస్సగ పొందుట)

अहम्+युध्ये = अहं युध्ये లేక अहँय्युँध्ये (యుద్ధముచేయుచున్నాను)

उत्तरम्+लिखसि=उत्तरं लिखसि లేక उत्तराँल्लिखसि (ఉత్తరము వ్రాయుచున్నావు)

हरिम्+वन्दे = हरिं वन्दे లేక हरिवँन्दे (హరినిగూర్చి లేక హరికి నమస్కరించుచున్నాను)

15. ఒకపదము చివర ङ्, ण्, न् లకుముందు హ్రస్వముగు అచ్చు ఉండి వానికి ఏ అచ్చుగాని పరమయినయెడల ద్విత్వము వచ్చును. (ङमो ह्रस्वादचि ङमुण्नित्यम्)

ఉదా:—प्रत्यङ्+आत्मा = प्रत्यङ्ङात्मा (స్పష్టముగనుండు ఆత్మ)

सुगण्+ईशः = सुगण्णीशः (శ్రేష్ఠమయిన సంఘమునకు అధిపతి)

हसन्+आगतः = हसन्नागतः (నవ్వుచు వచ్చెను)

16. పదాన్తమందుండు 'न्' కు 'ఛవ్' (छ्, ठ्, थ्, च्, ट्, त्) పరమయినయెడల వానికి బదులుగ అనుస్వార విసర్గములు వచ్చును. విసర్గ च्, छ् లకుముందు श् గను, ट्, ठ् లకుముందు ष् గను, त्, थ्, లకు ముందు स् గను మారును.

ఉదా:—कस्मिन्+चित्रे = कस्मिंश्चित्रे (ఏచిత్రమునందు)

गुरून्+छात्रः = गुरूंश्छात्रः (గురువులను శిష్యుడు)

महान्+टङ्कः – महांष्टङ्कः (గొప్పగర్వము)

कान्+तरून् = कांस्तरून् (ఏ చెట్లను ?)

కాని ఈసూత్రము प्रशान् (శాంతుడు) అనుపదమునందలి 'न्' కు మాత్రము చెల్లదు.

ఉదా:—प्रशान्+तनोति = प्रशान् तनोति (శాంతుడు వ్యాపింపఁజేయును) (नश्छव्यप्रशान्)

17. 'చ' వర్గపదాన్తమం దున్నపుడుగాని ఝల్ (అంతఃస్థములు, అనునాసికములుతప్ప తక్కినహల్లులు) పరమైనపుడుగాని 'క' వర్గగా మారును. (चोः कुः)

ఉదా:—वाच्+युक्तिः = वाग्युक्तिः (వాక్కుతో కూడిక)

सुयुज् – सुयुक् (గట్టిప్రయత్నము చేయువాడు)

18. రేఫమునకు రేఫము (र्) పరమయినయెడల మొదటిరేఫమునకు లోపము కలుగును. అనఁగా అది వదలివేయఁ

బడును—దానికిముందుండు ऋ కు తప్ప 'अण्' కు అనఁగా अ, इ, उ లకు దీర్ఘము వచ్చును.

(रोरि; ढ्लोपे पूर्वस्य दीर्घोऽणः)

ఉదా:—पुनर् + रमते = पुनारमते (మరల ఆడుచున్నాఁడు)

हरिर् + रम्यः = हरीरम्यः (విష్ణువు అందమైనవాఁడు)

शम्भुर् + राजते = शम्भूराजते (శివుఁడు ప్రకాశించు చున్నాఁడు)

19. ఒకేపదమునందు ऋ, ॠ, र, ष లకు తర్వాత వచ్చునట్టి न् కు అచ్చుగాని न्, म्, य्, व् లుగాని పరమయినపుడు అది (न्) ण् అగును. వీనికిని (ऋ, ॠ, र, ष లు) न् కును నడుము అచ్చులు, क వర్గాక్షరములు, प వర్గాక్షరములు य, व, ह, అనుస్వారము ఉన్నపుడుకూడ ఇదేమార్పు కలుగును.

ఉదా:—भर्तृ+नाम् = भर्तॄणाम् (భర్తలయొక్క)

पूर् + अनम् = पूरणम् (పూర్తిచేయుట; నింపించుట)

हरि+ना = हरिणा (హరిచేత)

गुरु+नाम् = गुरूणाम् (గురువులయొక్క)

राम+इन = रामेण (రాముని చేత)

द्वेष+इन = द्वेषेण (ద్వేషము చేత)

गृह्+नाति = गृह्णाति (తీసికొనును)

కాని, आर्त+नाम् = आर्तानाम् (బాధపడు వారియొక్క)

अर्थ+इन = अर्थेन (ధనము చేత)

అనియే అగును.

(ऋरषाभ्यां नोणः समानपदे ; अट्कुप्वाङ्नुम्व्यवायेऽपि)

20. न् కారము ऋ, र्, ष లకుతర్వాత వచ్చినను ఒక పదముచివర ఉండెనేని దానికి ण కారము రాదు.

(नेपदान्तस्य)

ఉదా:—तरून् (చెట్లను)

21. ఒకప్రత్యయములోని स् కు అచ్చు ह వర్ణాక్షరము, य्, र्, व् లు పరముగా నున్నపుడు దానికిముందు अ, आ లు తప్ప మఱియే అచ్చుగాని, क्, र्, ल् లు గాని ఉండెనేని (వీనికిని स् కును నడుమ విసర్గ అనుస్వారముతో కూడిన వర్ణములు ఉన్ననుకూడ) ष् గా మారును. (इण्कोः)

ఉదా:—धेनु+सु = धेनुषु (ఆవులయందు)

दिक्+सु = दिक्षु = दिक्षु (దిక్కులయందు)

वच् + स्यति = वक्ष्यति (చెప్పుచున్నాఁడు)

ज्योतिस् + आ = ज्योतिषा (వెలుతురుచేత)

अर्चिः+सु = अर्चिःषु లేక अर्चिष्षु (జ్యోతులయందు)

चक्षुस् (కన్ను) ఇది ప్ర-బ-లో चक्षूंषि (కండ్లు) అగును.

हल्+सु = हल्षु (హల్లులయందు)

22. ఒకపదముచివర ఒకహల్లుకంటె ఎక్కువహల్లులు ఉన్నపుడు ముందుహల్లు తప్ప తక్కినవి వదలివేయఁబడును.

ఉదా:—कुभृत्+स् = कुभृत्स् = कुभृत् (పర్వతము)

23. పదాన్త स् కారమునకు ఒకవర్ణము పరమైనను కాకపోయినను అది విసర్గ యగును.

ఉదా:—रामस् = रामः

24. పదాన్తమందు ర్ కు 'ఖర్' (Hard Consonants) పరమయినను కాకపోయినను అది విసర్గమగును.

(खरवसानयोर्विसर्जनीयः)

ఉదా:—पूर् = पूः (పట్టణము)

पुनर् + पुनर् = पुनः पुनः (మరల మరల)

25. పదాన్త స్ కారమునకు ముందు अ, आ లు తప్ప మఱియేఅచ్చుగాని ఉండి దానికి 'హశ్చు' (Soft Consonant) గాని అచ్చుగాని పరమయినయెడల అది ర్ కారముగ మారును. (ससजुषोरुः)

ఉదా:—कविस् + आगतः = कविरागतः (కవి వచ్చినాఁడు)

धेनुस् + गच्छति = धेनुर्गच्छति (ఆవు పోవుచున్నది)

26. ర్ కు ముందు अ కార మున్నపుడు దానికి अ కారముగాని 'హశ్చు' గాని పరమయినయెడల అది उ కారముగ మారును. ఈ उ కారము దానికి ముందున్న अ కారముతోఁ జేరి గుణసన్ధివలన ओ కార మగును.

(अतोरोरप्लुतादप्लुते ; हशि च)

ఉదా:—शिवर् + अर्च्यः = शिव+उ+अर्च्यः = शिवो+अर्च्यः = शिवोऽर्च्यः (శివుఁడు పూజింపఁదగినవాఁడు)

ఇట పూర్వసూత్రమువలన ओ కారమునకు పరమయిన अ కారమునకు లోపము కలుగుటచే దానికి గుర్తుగా 'అవగ్రహము' - ऽ పెట్టఁబడినది. (అచ్ సన్ధి చూడుము)

ఉదా:—रामर् + वन्द्यः = राम+उ+वन्द्यः = रामो वन्द्यः (రాముఁడు వంద్యుఁడు)

పరమయిన 'ఖర్' తో శ్, ష్, స్ లు చేరి వచ్చినపుడు ఈ మార్పుకలుగదు.

ఉదా:— कः + क्षमः = कः क्षमः (ఎవఁడు సమర్థుఁడు ?

(शर्परे विसर्जनीयः)

30. भोः, भगोः, अघोः లేక अ, आ లు పూర్వమందుండు విసర్గకు అచ్చుగాని, 'హశ్శు' గాని పరమైనయెడల దానికి య్ ఆదేశముగవచ్చును. ఈ య్ అచ్చులకుముందు వైకల్పికముగను హల్లులకు ముందు నిత్యముగను లోపించును. ఈలోపమువలన ఎదురైన అచ్చులకు సన్ధిరాదు.

(भो भगो अघो अपूर्वस्य योऽशि; ओतो गार्ग्यस्य; लोपः शाकल्यस्य ; हलिसर्वेषाम्)

भोः, भगोः, अघोः అనునవి స్ కారాన్తములగు నిపాతములు (Interjections)

ఉదా:— देवाः + इह = देवा इह లేక देवा यिह (దేవతలు ఇచట)

भोः + देवाः = भो देवाः (ఓదేవతలారా !)

भगोः + नमस्ते = भगो नमस्ते (ఓహో, నీకునమస్కారము)

अघोः + एहि = अघो एहि లేక अघो येहि (అహో, రమ్ము)

31. सः, एषः అను శబ్దములయందలి విసర్గ హల్లుకు ముందు లోపించును.

(एतत्तदोः सुलोपोऽकोरनञ्समासे हलि)

ఉదా:— एषः विष्णुः = एष विष्णुः (ఇతఁడు విష్ణువు)

सः + शम्भुः = सशम्भुः (అతఁడు శివుఁడు)

उ కారాంతములుగను పలువిధములుగ నుండును. ఉదా:—
राम-अ కారాంతము, हरि-इ కారాంతము, श्वश्रु-उ కారాంతము,
पितृ (తండ్రి) ऋ కారాంతము.

3. తెనుగునందు వలెనే సంస్కృతమునందును ఎనిమిది విభక్తులు (Cases) కలవు. ఇవి ప్రథమా (Nominative) సంబోధన ప్రథమా (Vocative), ద్వితీయా (Accussative), తృతీయా (Instrumental), చతుర్థీ (Dative), పఞ్చమీ (Ablative), షష్ఠీ (Genitive), సప్తమీ (Locative) అనునవి.

4. పుంలిఙ్గ స్త్రీలిఙ్గశబ్దములకు విభక్తు లేర్పడుటకు ప్రకృతి (మొదటి రూపము—base)కి చేర్పఁబడు ప్రత్యయములేవియనఁగా.

	ఏ	ద్వి	బ
Nom. case ప్రథమావిభక్తి	स् (:)	औ	अस् (अः)
Accus. case ద్వితీయావిభక్తి	अम्	,,	,, (अः)
Instr. case తృతీయావిభక్తి	आ	भ्याम्	भिस् (भिः)
Dative case చతుర్థీ విభక్తి	ए	,,	भ्यस् (भ्यः)
Ablative case పఞ్చమీవిభక్తి	अस् (अः)	,,	,, (भ्यः)

అ కారాన్త శబ్దములకు సంబోధన ప్రథమైక వచనములో ప్రకృతిరూపమే ఉండును. తక్కిన వచనములు ప్రథమకువలెనే.

ఉదా:—(हे) गज (हे) गजौ (हे) गजाः. 'नाम्' అను ప్రత్యయమునకు ముందుండు హ్రస్వాచ్చు దీర్ఘమగును. ఉదా:—गज+नाम् = गजानाम्. తుది अ కారము ओस् కును सु కును ముందు ए అగును. ఉదా:—गज+ओस् = गजे+ओस् = गजयोः (సం. సూ. చూ.) गज+सु = गजे+सु = गजेषु.

అ కారాన్త పుంలిఙ్గ राम (రాముడు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	रामः	रामौ	रामाः
సం. ప్ర.	(हे) राम	(हे) ,,	(हे) ,,
ద్వి.	रामम्	रामौ	रामान्
తృ.	रामेण	रामाभ्याम्	रामैः
చ.	रामाय	,,	रामेभ्यः
పం.	रामात्	,,	,,
ష.	रामस्य	रामयोः	रामाणाम्
స.	रामे	,,	रामेषु

ఇట పదాన్త स् కారము విసర్గయగును.

राम+स् = रामस् = रामः ; राम + औ = रामौ. राम+आस्=रामाः. राम+आन् = रामान्. राम+इन = रामेन (గుణసన్ధి) न కారము ण కారమగుటచేత (సం. సూ. చూ.) रामेण అగును.

राम+ऐस् = रामैः (వృద్ధిసన్ధి) य, भ्याम् లకుముందు अ కారము దీర్ఘముగను, भ्यस् కుముందు ए గనుమారును. ఇట్లు रामाय, रामाभ्याम्, रामेभ्यः అగును.

राम + अत् = रामात्

राम+ओस् = रामयोः } ముందు చెప్పిన गजयोः,
राम+नाम् = रामानाम् } गजानाम् వలెనే కాని न కారమునకు ण కారము వచ్చుటచేత (సం. సూ. చూ.) रामाणाम् అగును.

राम+इ = रामे (గుణసన్ధి)

रामे+सु = रामे+षु = रामेषु (गजेषु వలెనే)

2. आ కారాన్త స్త్రీలిఙ్గ ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	లేదు	ई	अस्
ద్వి.	आम्	ई	अस्
తృ.	आ	भ्याम्	भिस्
చ.	ए	भ्याम्	भ्यस्
పం.	अस्	भ्याम्	भ्यस्
ష.	अस्	ओस्	नाम्
స.	आम्	,,	सु

సంబోధన ప్రథమైకవచనములో శబ్దము తుదనుండు आ, ए అగును. తక్కిన వచనములు ప్రథమవలెనే.

ఆ కారాన్త స్త్రీలిఙ్గ रमा (లక్ష్మి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	रमा	रमे	रमाः
సం. ప్ర.	(हे)रमे	(हे) रमे	हे (रमाः)
ద్వి.	रमाम्	रमे	रमाः
తృ.	रमया	रमाभ्याम्	रमाभिः
చ.	रमायै	,,	रमाभ्यः
పం.	रमायाः	,,	,,
ష.	,,	रमयोः	रमाणाम्
స.	रमायाम्	,,	रमासु

శబ్దాన్తమందుండు ఆ తృతీయైకవచనములో ఏ గా మారును. చతుర్థి మొదలగు తక్కిన విభక్తుల యేకవచనములందు ప్రత్యయములకు ముందు या అను అగమము వచ్చును. ఇట్లు తృతీయలో रमा + आ = रमे + आ లేక रमया.

చతుర్థి. रमा + या + ए = रमायै

పఞ్చమి. रमा + या + अस् = रमायाः

షష్ఠి. रमा + या + अस् = रमायाः

సప్తమి. रमा + या + आम् = रमायाम्

షష్ఠీ సప్తమీ ద్వివచనములందు తుది ఆ కారము ప్రత్యయములకు ముందు ए అగును. रमा + ओस् = रमे + ओस् లేక रमयोः

(3) అ కారాన్తనపుంసకలిఙ్గ ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్రథమా.	म्	ई	आनि
ద్వితీయా.	म्	ई	आनि

ఇవి తప్ప తక్కిన విభక్తి ప్రత్యయములన్నియు పుంలిఙ్గమునకువలెనే ఉండును. సంబోధన ప్రథమైకవచనములో మాత్రము అ కారాన్త పుంలిఙ్గశబ్దములకు వలెనే ప్రకృతి రూపము ఉండును. మిగిలినవచనములు ప్రథమలోవలెనే.

అ కారాన్త నపుంసకలిఙ్గ ज्ञान (తెలివి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	ज्ञानम्	ज्ञाने	ज्ञानानि
సం. ప్ర.	(हे) ज्ञान	(हे) ज्ञाने	(हे) ज्ञानानि
ద్వి.	ज्ञानम्	ज्ञाने	ज्ञानानि

ज्ञान + ई = ज्ञाने (గుణసన్ధి) ज्ञान + आनि = ज्ञानानि (సవర్ణదీర్ఘసన్ధి)

తక్కినవిభక్తులు राम శబ్దమునకువలెనే ఏర్పడును. తృతీయలోను షష్ఠిలోను न् కారము ण् కారముకాదు. కాబట్టి ज्ञानेन, ज्ञानानाम् అని వచ్చును.

(4) इ కారాన్తపుంలిఙ్గ ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	स्	—	अस्
ద్వి.	म्	—	न्
తృ.	ना	भ्याम्	भिस्
చ.	ए	भ्याम्	भ्यस्
పం.	अस्	,,	,,
ష.	,,	ओस्	नाम्
స.	औ	,,	सु

(క) సంబోధన ప్రథమైక వచనమునందు इ కారము ए కారమగును. ఉదా—(हे) हरे

(ఖ) ప్రథమా, సం. ప్ర., ద్వితీయా విభక్తులందుండు इ కారమునకు బహువచన अस् కు ముందు గుణమును, ద్వివచనమందు బహువచన न् కు ముందు దీర్ఘమును వచ్చును.

ఉదా:—गिरी (ద్వివచనము) गिरि + अस् = गिरे + अस्
లేక गिरयः (సన్ధిమూ°)

गिरीन् (ద్వితీయాబహువచనము)

(గ) పుంలిఙ్గశబ్దముల తుదనుండు इ కారమునకు చతుర్థీ, పఞ్చమీ, షష్ఠ్యేకవచన ప్రత్యయములకు ముందుగుణము వచ్చును.

(ఘ) పఞ్చమీ షష్ఠ్యేకవచనములందు अस् లోని अ కారము లోపించును.

(ఙ) సప్తమ్యేకవచనమునందు औ కు ముందు శబ్దము చివరనుండు इ కారమునకు లోపము కలుగును.

इ కారాన్తపుంలిఙ్గ गिरि (కొండ) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	गिरिः	गिरी	गिरयः
సం॰ ప్ర.	(हे) गिरे	(हे) गिरी	(हे) गिरयः
ద్వి.	गिरिम्	गिरी	गिरीन्
తృ.	गिरिणा	गिरिभ्याम्	गिरिभिः
చ.	गिरये	,,	गिरिभ्यः
పం.	गिरेः	,,	,,
ష.	,,	गिर्योः	गिरीणाम्
స.	गिरौ	,,	गिरिषु

ప్ర. 1. गिरि + अस् = गिरे + अस् లేక गिरयः (సన్ధి-పైన 'क' సూ. చూ.)

తృ. 2. गिरि + ना = गिरिणा. (సన్ధి)

చ. 3. गिरि + ए = गिरे + ए లేక गिरये. (పైన 'ग' సూ. చూ.)

పం. 4. गिरि + अस् = गिरे + अस् లేక गिरेः (పైన 'గ, 'ఛ' సూ చూ)

ష. 5. गिरि + ओस् = गिर्योः (సన్ధి)

" 6. गिरि + नाम् = गिरीणाम् (नाम् అను ప్రత్యయమునకు ముందుండు హ్రస్వాచ్చుదీర్ఘమగును)

స. 7. गिरि + औ = गिरौ (పైన 'జ' సూ. చూ)

" 8. गिरि + सु = गिरिषु—

5. इ కారాన్తస్త్రీలిఙ్గ ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	स्	—	अस्
ద్వి.	म्	औ	स्
తృ.	आ	भ्याम्	भिस्
చ.	ए	"	भ्यस्
పం.	अस्	"	"
ష.	"	ओस्	नाम्
స.	औ	"	सु

(i) ద్వితీయా బహువచనములో स् కుముందుశబ్దము తుదనుండు అచ్చుదీర్ఘమగును. కడపటినాలుగు విభక్తుల ఏక వచనములందు వీనికి పైకల్పికరూపములు వచ్చును. సంబోధన ప్రథమలో శబ్దము తుదనుండు इ కారము ए అగును.

ఇ కారాన్త స్త్రీలిఙ్గ मति (బుద్ధి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	मतिः	मती	मतयः
సం. ప్ర.	(हे)मते	(हे) मती	(हे) मतयः
ద్వి.	मतिम्	मती	मतीः
తృ.	मत्या	मतिभ्याम्	मतिभिः
చ.	मतये / मत्यै	,,	मतिभ्यः
పం.	मतेः / मत्याः	,,	मतिभ्यः
ష.	,,	मत्योः	मतीनाम्
స.	मतौ / मत्याम्	,,	मतिषु

6. ఇ కారాన్త స్త్రీలిఙ్గ ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	—	औ	अस्
ద్వి.	म्	औ	इस्
తృ.	आ	भ्याम्	भिस्
చ.	ए	,,	भ्यस्
పం.	अस्	,,	,,
ష.	,,	ओस्	नाम्
స.	आम्	,,	सु

(1) సంబోధనప్రథమలో ఏకవచనమునందు సామాన్యముగా ఈ కారముహ్రస్వమగును. తక్కిన వచనములు ప్రథమకువలెనే.—श्री, धी శబ్దములు చూడుము.

(2) చతుర్థి మొదలు తక్కినవిభక్తులయందు ఏకవచన ప్రత్యయములకుముందు आ అను ఆగమమువచ్చును.

(3) సప్తమీ బహువచములో सु అనునది षु అగును.

ఈ కారాన్తస్త్రీలిఙ్గ गौरी (పార్వతి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	गौरी	गौर्यौ	गौर्यः
సం. ప్ర.	(हे) गौरि	(हे) गौर्यौ	(हे) गौर्यः
ద్వి.	गौरीम्	गौर्यौ	गौरीः
తృ.	गौर्या	गौरीभ्याम्	गौरीभिः
చ.	गौर्यै	,,	गौरीभ्यः
పం.	गौर्याः	,,	,,
ష.	,,	गौर्योः	गौरीणाम्
స.	गौर्याम्	,,	गौरीषु

చ. गौरी + आ + ए = गौर्यै

పం, ష. गौरी + आ + अस् = गौर्याः

స. गौरी + आ + आम् = गौर्याम्

गौरी + सु = गौरीषु

7. इ కారాన్తనపుంసకలిఙ్గప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	—	ई	इ
ద్వి.	—	ई	इ
తృ.	आ	भ्याम्	भिस्
చ.	ए	,,	भ्यस्
పం.	अस्	,,	,,
ష.	,,	ओस्	नाम्
స.	इ	,,	सु

(1) సం. ప్ర. లో శబ్దముతుదనుండు इ కారము ए కారముగ కూడమారును.

(2) అచ్చుమొదటనుండు ప్రత్యయములకు ముందు न् చేర్పఁబడును.

(3) ప్రథమా ద్వితీయా బహువచనములకు ముందు इ కారము దీర్ఘమగును.

(4) इ కారాన్తశబ్దములు కొన్ని పుంలిఙ్గమునందును, నపుంసక లిఙ్గమునందునుకూడ ఒక్కటే అర్థమునందు వచ్చును- వీనిని "భాషితపుంస్కములు" అందురు. తక్కిన వానిని "అభాషితపుంస్కములు" అందురు. शुचि శబ్దము భాషితపుంస్కము, वारि శబ్దము కాదు. పుంలిఙ్గమునందు शुचिः, शुची, शुचयः అనియును, నపుంసకలిఙ్గమునందు शुचि, शुचिनी, शुचीनि అనియును ఉండును.

ఇ కారాన్త నపుంసకలిఙ్గ वारि (నీళ్లు) శబ్దము.

(అభాషితపుంస్కము)

	ఏ	ద్వి	బ
ప్ర.	वारि	वारिणी	वारीणि
సం. ప్ర.	(हे) वारे (हे) वारि	(हे) ,,	(हे) ,,
ద్వి.	वारि	वारिणी	वारीणि
తృ.	वारिणा	वारिभ्याम्	वारिभिः
చ.	वारिणे	,,	वारिभ्यः
పం.	वारिणः	,,	,,
ష.	,,	वारिणोः	वारीणाम्
స.	वारिणि	,,	वारिषु

ఇ కారాన్తనపుంసకలిఙ్గ शुचि శబ్దము (శుద్ధమైనది)

	ఏ	ద్వి	బ
ప్ర.	शुचि	शुचिनी	शुचीनि
సం. ప్ర.	(हे) शुचे (हे) शुचि	(हे) ,,	(हे) ,,
ద్వి.	शुचि	शुचिनी	शुचीनि
తృ.	शुचिना	शुचिभ्याम्	शुचिभिः
చ.	शुचिने शुचये	,,	शुचिभ्यः

పం.	शुचिनः / शुचेः	शुचिभ्याम्	शुचिभ्यः
ష.	शुचिनः / शुचेः	शुचिनोः / शुच्योः	शुचीनाम्
స.	शुचिनि / शुचौ	शुचिनोः / शुच्योः	शुचिषु

ఉ కారాన్తశబ్దములు.

(1) వీని విభక్తులలో इ కారాన్త శబ్దములయందలి इ ई ए य् లకు బదులు క్రమముగా उ ऊ ओ व् లువచ్చును.

(2) పుంలిఙ్గ శబ్దముల చివరనుండు उ కారమునకు చతుర్థీ, పఞ్చమీ, షష్ఠ్యేకవచనములందు గుణమువచ్చును. కావున विष्णवे, विष्णोः అని ఏర్పడును.

(3) మూఁడు లిఙ్గములయందును వీని విభక్తులుకూడ इ కారాన్తముల విభక్తులవలెనే ఏర్పడును. కాని చతుర్థీ, పఞ్చమీ, షష్ఠీ, సప్తమ్యేకవచనములందును, నపుంసక లిఙ్గషష్ఠీ, సప్తమీ ద్వివచనములందును వీనికి ఆయావిభక్తుల పుంలిఙ్గ రూపములు కూడవచ్చును.

ఉ కారాన్త పుంలిఙ్గ विष्णु (విష్ణువు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	विष्णुः	विष्णू	विष्णवः
సం. ప్ర.	(हे) विष्णो	(हे) विष्णू	(हे) विष्णवः
ద్వి.	विष्णुम्	विष्णू	विष्णून्

తృ.	विष्णुना	विष्णुभ्याम्	विष्णुभिः
చ.	विष्णवे	,,	विष्णुभ्यः
పం.	विष्णोः	,,	विष्णुभ्यः
ష.	,,	विष्णवोः	विष्णूनाम्
స.	विष्णौ	,,	विष्णुषु

ఉకారాన్త స్త్రీలిఙ్గ तनु (దేహము) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	तनुः	तनू	तनवः
సం. ప్ర.	(हे) तनो	(हे) तनू	(हे) तनवः
ద్వి.	तनुम्	तनू	तनूः
తృ.	तन्वा	तनुभ्याम्	तनुभिः
చ.	तन्वै } तनवे	,,	तनुभ्यः
పం.	तन्वाः } तनोः	,,	,,
ష.	तन्वाः } तनोः	तन्वोः	तनूनाम्
స.	तन्वाम् } तनौ	तन्वोः	तनुषु

(1) దీనికి తృతీయైకవచన ప్రత్యయము आ ద్వితీయా బహువచన ప్రత్యయమగు स् కు ముందు తుది అచ్చుదీర్ఘ మగును. तनु + आ = तन्वा, 'तनु + स् = तनूः— కడపటి

నాలుగు విభక్తులయందు ఏకవచనములో तन्वै, तन्वाः, तन्वाम् అనురూపములు వైకల్పికముగా వచ్చును.

(2) నపుంసక ఉకారాన్తశబ్దముల విభక్తులు ఏర్పడుటకుకూడ పుంలిఙ్గశబ్దములకు చెప్పినపద్ధతి యే పనికివచ్చును.

ఉకారాన్త నపుంసకలిఙ్గ मधु (తేనె) శబ్దము.

(అభాషితపుంస్కము)

	ఏ	ద్వి	బ
ప్ర.	मधु	मधुनी	मधूनि
సం. ప్ర.	(हे) मधो } (हे) मधु	(हे) ,,	(हे) ,,
ద్వి.	मधु	मधुनी	मधूनि
తృ.	मधुना	मधुभ्याम्	मधुभिः
చ.	मधुने	,,	मधुभ्यः
ప.	मधुनः	,,	,,
ష.	,,	मधुनोः	मधूनाम्
స.	मधुनि	,,	मधुषु

ఉకారాన్తనపుంసకలిఙ్గ मृदु (మెత్తనిది) శబ్దము

(భాషితపుంస్కము)

	ఏ	ద్వి	బ
ప్ర.	मृदु	मृदुनी	मृदूनि
సం.	(हे) मृदो } (हे) मृदु	(हे) ,,	(हे) ,,

ద్వి.	मृदु	मृदुनी	मृदूनि
తృ.	मृदुना	मृदुभ्याम्	मृदुभिः
చ.	मृदुने / मृद्वे	,,	मृदुभ्यः
పం.	मृदुनः / मृदोः	,,	मृदुभ्यः
ష.	मृदुनः / मृदोः	मृदुनोः / मृद्वोः	मृदूनाम्
స.	मृदुनि / मृदौ	मृदुनोः / मृद्वोः	मृदुषु

ఊ కారాన్తస్త్రీలిఙ్గ वधू (ఆడుది) శబ్దము.

ఈ కారాన్తస్త్రీలిఙ్గ శబ్దములలోని इ ई ए లను उ ऊ లుగా మార్చినయెడల ఈశబ్దముయొక్క రూపము లేర్పడును దీనికి ప్రథమైకవచన ప్రత్యయము स्

	ఏ	ద్వి	బ
ప్ర.	वधूः	वध्वौ	वध्वः
సం. ప్ర.	(हे) वधु	(हे) वध्वौ	(हे) वध्वः
ద్వి.	वधूम्	वध्वौ	वधूः
తృ.	वध्वा	वधूभ्याम्	वधूभिः
చ.	वध्वै	,,	वधूभ्यः
పం.	वध्वाः	,,	,,
ష.	,,	वध्वोः	वधूनाम्
స.	वध्वाम्	,,	वधूषु

ऋ కారాన్తపుంలిఙ్గశబ్దములు.

(1) వీనిలో ప్రత్యయములకుముందు ప్రథమా విభక్తిలోను ద్వితీయైకవచన, ద్వివచనములయందును అంతమందుండు ‘ऋ’ आर् గామారును. पितृ, मातृ, भ्रातृ మొదలగు కొన్నిశబ్దములయందు మాత్రము ऋ అనునది अर् అగును. ప్రథమైకవచనములో र् కారమునకును स् అను ప్రత్యయమునకును లోపముకలుగుటచే అంతమందు आ మాత్రము నిలుచును.

వీని ప్రత్యయములు:—

	ఏ	ద్వి	బ
ప్ర.	स्	औ	अस्

సం. ప్ర. లో ఏకవచనమునందు अर् లోని र् లోపించుటచేత अः అగును (సం. సూ. చూ.)

ద్వి.	अम्	औ	न्

न् కుముందు ऋ దీర్ఘమగును.

తృ.	आ	भ्याम्	भिस्
చ.	ए	,,	भ्यस्
పం.	లేదు	,,	,,
ష.	లేదు	ओस्	नाम्
స.	इ	,,	सु

(2) పఞ్చమీషష్ఠీ విభక్తులయేకవచనములో ‘ऋ’ उर्

గామారును. సప్తమ్యేకవచనమందలి ఇ కారమునకు ముందిది अर् అగును. नाम् కు ముందు ऋ కారము దీర్ఘమగును.

ऋ కారాన్తపుంలిఙ్గ धातृ (బ్రహ్మ) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	धाता	धातारौ	धातारः
సం. ప్ర.	(हे) धातः	(हे) धातारौ	(हे) धातारः
ద్వి.	धातारम्	धातारौ	धातॄन्
తృ.	धात्रा	धातृभ्याम्	धातृभिः
చ.	धात्रे	,,	धातृभ्यः
పం.	धातुः	,,	,,
ష.	,,	धात्रोः	धातॄणाम्
స.	धातरि	,,	धातृषु

ऋ కారాన్తపుంలిఙ్గ पितृ (తండ్రి) శబ్దము.

	ఏ.	ద్వి	బ
ప్ర.	पिता	पितरौ	पितरः
సం. ప్ర.	(हे) पितः	(हे) पितरौ	(हे) पितरः
ద్వి.	पितरं	पितरौ	पितॄन्
తృ.	पित्रा	पितृभ्याम्	पितृभिः
చ.	पित्रे	,,	पितृभ्यः
పం.	पितुः	,,	,,
ష.	,,	पित्रोः	पितॄणाम्
స.	पितरि	,,	पितृषु

ఋ కారాన్త పుంలిఙ్గ నృ (నరుఁడు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	ना	नरौ	नरः
సం. ప్ర.	(हे) नः	(हे) नरौ	(हे) नरः
ద్వి.	नरम्	नरौ	नॄन्
తృ.	त्रा	नृभ्याम्	नृभिः
చ.	त्रे	,,	नृभ्यः
పం.	नुः	,,	नृभ्यः
ష.	,,	त्रोः	नृणाम् / नॄणाम्
స.	नरि	,,	नृषु

ఈ శబ్దములో नाम् కు ముందు దీర్ఘము వైకల్పికము. షష్ఠీ బహువచనములో नृणाम्, नॄणाम् అని రెండురూపములు వచ్చును.

బంధుత్వార్థకములగు स्वसृ, मातृ, दुहितृ, यातृ మొదలగు ఋ కారాన్త స్త్రీలిఙ్గముల ద్వితీయా బహువచన ప్రత్యయము स्.

దీనికి ముందువీని ఋ కారము దీర్ఘమగును.

ఉదా:—स्वसॄः, मातॄः, दुहितॄः మొ.

स्वसृ (ఆఁడుతోఁడఁబుట్టువు) శబ్దము మాత్రము తక్కినవిభక్తులలో नप्तृ (మనుమఁడు) శబ్దమువలెనే చెప్పఁబడును. మిగిలినవి पितृ శబ్దమువలెనే. ఉదా:—दुहिता दुहितरौ दुहितरः మొ.

(1) ఋకారాన్తపుంలిఙ్గ नप्तृ (మనుమఁడు) శబ్దము

	ఏ	ద్వి	బ
ప్ర.	नप्ता	नप्तारौ	नप्तारः
సం. ప్ర.	(हे) नप्तः	(हे) नप्तारौ	(हे) नप्तारः
ద్వి.	नप्तारम्	नप्तारौ	नप्तॄन्

(2) ఋకారాన్తస్త్రీలిఙ్గ स्वसृ (అఁడుతోఁడఁబుట్టువు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	स्वसा	स्वसारौ	स्वसारः
సం. ప్ర.	(हे) स्वसः	(हे) स्वसारौ	(हे) स्वसारः
ద్వి.	स्वसारम्	स्वसारौ	स्वसॄः

తక్కినవిభక్తులు రెంటికిని సమానము. శేషము, पितृ శబ్దమువలెనే.

(3) ఋకారాన్తస్త్రీలిఙ్గ मातृ (తల్లి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	माता	मातरौ	मातरः
సం. ప్ర.	(हे) मातः	(हे) मातरौ	(हे) मातरः
ద్వి.	मातरम्	मातरौ	मातॄः

శేషము पितृ శబ్దమువలె.

(4) ఋ కారాన్తస్త్రీలిఙ్గ यातृ (తోడికోడలు, అత్త) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	याता	यातरौ	यातरः
సం. ప్ర.	(हे) यातः	(हे) यातरौ	(हे) यातरः
ద్వి.	यातरम्	यातरौ	यातॄः

శేషము पितृ శబ్దమువలె.

ఋ కారాన్త నపుంసలిఙ్గ శబ్దములు ఈ దిగువ చూపఁబడిన శబ్దమువలెనే చెప్పఁబడును.

ఋ కారాన్త నపుంసకలిఙ్గ कर्तृ (చేయునది) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	कर्तृ	कर्तृणी	कर्तॄणि
సం. ప్ర.	(हे) कर्तृ (हे) कर्तः	(हे) ,,	(हे) ,,
ద్వి.	कर्तृ	कर्तृणी	कर्तॄणि
తృ.	कर्तृणा कर्त्रा	कर्तृभ्याम्	कर्तृभिः
చ.	कर्तृणे कर्त्रे	,,	कर्तृभ्यः
పం.	कर्तृणः कर्तुः	,,	,,
ష.	,,	कर्तृणोः कर्त्रोः	कर्तॄणाम्

స.	कर्तृणि } कर्तरि }	,,	कर्तृषु

ఇంతమట్టుకు అజన్తశబ్దముల విషయము చెప్పఁబడినది.

(ii) హలన్త శబ్దములు.

(1) వీనికి సామాన్యముగా చేర్పఁబడు విభక్తి ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర., సం. ప్ర.	स्	औ	अस्

మొదలగునవి ఇంతకుముందే చెప్పఁబడినవి (వానిని చూడుము.) పుంలిఙ్గ స్త్రీలిఙ్గ హలన్తశబ్దములకు వీనిని చేర్చినపుడు వానికి ఎట్టిమార్పును కలుగదు. శబ్దప్రకృతిలో మాత్రము కొన్ని భేదములు కలుగును. కొన్ని పుంలిఙ్గ స్త్రీలిఙ్గశబ్దములు మార్పుఁజెందక రూపములో ఒకటే విధముగా ఉండును.

ఉదా :—इन्द्रजित् (పుం.) ఇన్ద్రజిత్తు.

दिविषद् (పుం.)—దేవత, मुद् (స్త్రీ) (సంతోషము) మొ॥

त కారాన్త పుంలిఙ్గ इन्द्रजित् (ఇంద్రజిత్తు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	इन्द्रजित्	इन्द्रजितौ	इन्द्रजितः
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	इन्द्रजितम्	इन्द्रजितौ	इन्द्रजितः
తృ.	—जिता	—जिद्भ्याम्	—जिद्भिः

చ.	—जिते	,,	—जिद्भ्यः
పం.	—जितः	,,	,,
ష.	,,	—जितोः	—जिताम्
స.	—जिति	,,	—जित्सु

द కారాన్త పుంలిఙ్గ दिविषद् (దేవత) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	दिविषत्	दिविषदौ	दिविषदः
సం. ప్ర.	(हे) दिविषत्	(हे) दिविषदौ	(हे) दिविषदः
ద్వి.	दिविषदम्	दिविषदौ	दिविषदः
తృ.	—षदा	—षद्भ्याम्	—षद्भिः
చ.	—षदे	,,	—षद्भ्यः
పం.	—षदः	,,	,,
ష.	— ,,	—षदोः	—षदाम्
స.	—षदि	,,	—षत्सु

श కారాన్త స్త్రీలిఙ్గ दिक् (దిక్కు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	दिक्	दिशौ	दिशः
సం. ప్ర.	(हे) दिक्	(हे) दिशौ	(हे) दिशः
ద్వి.	दिशम्	दिशौ	दिशः
తృ.	दिशा	दिग्भ्याम्	दिग्भिः
చ.	दिशे	,,	दिग्भ्यः

పం.	दिशः	,,	,,
ష.	,,	दिशोः	दिशाम्
స.	दिशि	,,	दिक्षु

(2) वत्, मत् అంతమందుగల పుంలిఙ్గ శబ్దములకు ప్రథమా. సం. ప్ర. ద్వితీయా (బహువచనములో తప్ప) తుది त् కారమునకు ముందు न् ఉంచఁబడును.

తకారాన్త పుంలిఙ్గ गुणवत् (గుణవంతుఁడు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	गुणवान्	गुणवन्तौ	गुणवन्तः
సం. ప్ర.	(हे) गुणवन्	(हे) गुणवन्तौ	(हे) गुणवन्तः
ద్వి.	गुणवन्तम्	गुणवन्तौ	गुणवतः
తృ.	गुणवता	गुणवद्भ्याम्	गुणवद्भिः
చ.	—वते	,,	गुणवद्भ्यः
పం.	—वतः	,,	,,
ష.	—,,	गुणवतोः	गुणवताम्
స.	—गुणवति	,,	गुणवत्सु

(3) పుంలిఙ్గశబ్దముల ప్రథమైకవచనములో 'वन्त्' లోని अ కారమునకు దీర్ఘమువచ్చి वान् అగును.

(4) गच्छत्, पचत् మొదలగు (వర్త-విశే) శబ్దములకు దీనివలెఁగాక ప్ర. ఏ. లో మాత్రము अ కారము హ్రస్వమై गच्छन्, पचन् అని యుండును.

वसत् (వర్త-విశే) (నివసించుచున్న) శబ్దమునకు ప్ర. ఏ वसन् (వసించువాఁడు). తక్కిన విషయములలోనిది పై శబ్దము వలెనే ఉండును.

(5) హలన్తములగు నపుంసకలిఙ్గ నామవాచకముల ప్ర., సం. ప్ర., ద్వితీయా విభక్తులలో ఏకవచనమునకు ప్రత్యయము లుండవు. ద్వివచన ప్రత్యయము ई. బహువచన ప్రత్యయము इ. బహువచనములో తుది హల్లు అను నాసికముగ గాని అంతఃస్థముగ గాని ఉండనియెడల इ కారమునకు ముందు न् పెట్టఁబడును. తక్కిన విభక్తులు అదే అంతముగల పుంలిఙ్గ శబ్దములకువలెనే ఏర్పడును.

त కారాన్త నపుంసకలిఙ్గ यकृत् (మాంసవిశేషము) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	यकृत्	यकृती	यकृन्ति
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	यकृत्	यकृती	यकृन्ति
తృ.	यकृता	यकृद्भ्याम्	यकृद्भिः
చ.	यकृते	,,	यकृद्भ्यः
పం.	यकृतः	,,	,,

శేషము पचत् శబ్దమునకు వలెనే.

(6) भू, दिव्, चुर् జాతి (1,4,10) వికరణుల పరస్మైపద ధాతువులకు సంబంధించిన నపుంసకములగు వర్త-విశేషణముల ప్ర. సం. ప్ర. ద్వితీయావిభక్తుల ద్వివచనమునందు తుది त्

కారమునకుముందు న్ ఉంచఁబడును. ఇట్లు న్ కారము ఉండుట తుద్ వికరణి (6-వ వికరణి) ధాతువులవర్త-విశేషణములకు వైకల్పికము. ఉదా:—बुध् (बोध्)

తెలిసికొను—1-వ వికరణి—వర్తవిశేషణము बोधत् (తెలిసికొనుచున్న). बोधत् శబ్దమునకు ప్ర., సం. ప్ర., ద్వితీయా విభక్తులు—बोधत्, बोधन्ती, बोधन्ति అని యుండును.

दिव् (ఆడుకొను) 4-వ వికరణి - వర్తవిశే - दीव्यत्—दीव्यत् శబ్దమునకు ప్ర., సం. ప్ర., ద్వితీయావిభక్తులు—दीव्यत्, दीव्यन्ती, दीव्यन्ति

चुर् (దొంగిలించు)—10-వ వికరణి-వర్తవిశే - चोरयत्, चोरयत् శబ్దమునకు ప్ర., సం. ప్ర., ద్వితీయావిభక్తులు-चोरयत् चोरयन्ती चोरयन्ति.

विश् (ప్రవేశించు) - 'तुद्' జాతిలేక 6-వ వికరణి-వర్తవిశే- विशत् (ప్రవేశించుచున్న). ప్ర., సం. ప్ర., ద్వితీయావిభక్తులు.

विशत् विशन्ती లేక विशती, विशन्ति दिश् (చూపు) - तुद् జాతి లేక 6-వ వికరణి-వర్త-విశే - दिशत् (చూపుచున్న). ప్ర. సం. ప్ర. ద్వితీయావిభక్తులు-दिशत्, दिशन्ती లేక दिशती, दिशन्ति.

शास् అను ధాతువుయొక్క వర్త-విశే - शासत् (ఏలుచున్న) - నపుంసకలిఙ్గ शासत् శబ్దమునకు ప్ర., సం. ప్ర., ద్వితీయా బహువచనముల ఇ కారమునకు ముందుమాత్రము న్ వైకల్పికముగా వచ్చును.

ప్ర. సం. ప్ర. ద్వితీయా విభక్తులు.

शासत्	शासती	शासन्ति / शासति

తక్కిన విభక్తులు महत् శబ్దమునకువలెనే.

अन्, इन् అంతమందుండు నామవాచకములు.

(1) వీని ప్రథమ, సం. ప్ర. లలో ఏకవచనప్రత్యయము స్ లోపించును. ఉదా:—राजन् + स् = राजन्स्

= राजन्

गुणिन् + स् = गुणिन्स्

= गुणिन् (సం. సూ. చూ.)

(2) ప్రథమైకవచనమునందును హల్లు మొదటనుండు ప్రత్యయము లన్నిటికి ముందును न् వదలివేయఁబడును. ద్వితీయా బహువచనమందు తప్ప ప్ర., సం. ప్ర., ద్వితీయావిభక్తులలో పుంలిఙ్గ శబ్దముల अ కారమునకు దీర్ఘము వచ్చును.

ఉదా:—

न కారాన్త పుంలిఙ్గ राजन् (రాజ) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	राजा	राजानौ	राजानः
సం. ప్ర.	(हे) राजन्	(हे) राजानौ	(हे) राजानः
ద్వి.	राजानम्	राजानौ	राज्ञः
తృ.	राज्ञा	राजभ्याम्	राजभिः

మొ.

ఇట్లే आत्मन् శబ్దములో

	ఏ	ద్వి	బ
ప్ర.	आत्मा	आत्मानौ	आत्मानः
సం. ప్ర.	(हे) आत्मन्	(हे) आत्मानौ	(हे) आत्मानः
ద్వి.	आत्मानम्	आत्मानौ	आत्मनः

అనివచ్చును.

इन् అంతమందుండు పుంలిఙ్గ శబ్దముల इ కారమునకు ప్రథమైకవచనములో మాత్రము దీర్ఘము వచ్చును. ఉదా:— **गुणिन्** (పుం) **गुणी गुणिनौ गुणिनः** నపుంసకశబ్దము లకిట్లు కాదు. వీని ప్ర., సం. ప్ర., ద్వితీయా బహువచనములయందు इ కారము దీర్ఘమగును. **गुणिन्** (నపుం) ప్ర. ఏ. **गुणि.** దీనికి ప్ర. సం. ప్ర. ద్వితీయా బహువచనము. **गुणीनि**

(3). अन् అంతమందుగల పుంలిఙ్గ శబ్దములలోని अ కారము తృతీయా బహువచన ప్రత్యయమగు अस् మొదలుగా అచ్చు మొదటనుండు ప్రత్యయములకుముందు వదలివేయఁబడును. ఈ अ కారమునకు ముందు म्, व् లు తుదనుండు సంయుక్త హల్లు ఉండెనేని అది అట్లే ఉండును. అనఁగా దానికి లోపము కలుగదు. ఈ లోపము పుంలిఙ్గ నపుంసకలిఙ్గ శబ్దముల సప్తమ్యేకవచనమందును నపుంసకముల ప్ర., సం. ప్ర., ద్వితీయా ద్వివచనమందును వైకల్పికము. సంబోధన ప్రథమైకవచనము ప్రకృతివలెనే ఉండును. నపుంసక లిఙ్గములో न् కారమునకు లోపము వైకల్పికము.

ఉదా :—राजन् (పుం.),

సం. ప్ర. ఏ. (हे) राजन्.

తృ. ఏ. राज्ञा, సప్త. ఏ. राज्ञि లేక राजनि.

(4) नामन् (నపుం). ప్ర. సం. ప్ర. ద్వితీయా ద్వివచనము नाम्नी లేక नामनी సం. ప్ర. ఏ. (हे) नामन् లేక (हे) नाम.

राज्ञा (తృ. ఏ.) అను రూపము ఎట్లు ఏర్పడుననఁగా राजन्+आ అని ఉండఁగా ప్రత్యయమునకు ముందున్న अ లోపించుటచేత राजन् + आ అగును. ఇట न् కారము ज् కారముతో చేరుటవలన దానికి బదులు ञ् వచ్చును. ఈ ञ् దానికి ముందుండు ज् తో చేరి ज्ञ అగును. ఇట్లు राज्ञ् + आ = राज्ञा (సన్ధి సూ. చూ)

ఇట్లే సన్ధివలన राज्ञे, राज्ञः, राज्ञाम्, राज्ञि అనునవియును ఏర్పడును. राजन् శబ్దము స్త్రీలిఙ్గములో राज्ञी (రాణి) అగును.

आत्मनः అనుదానిలో ద్వితీయా బహువచన ప్రత్యయమగు अस् లేక अः కు ముందు त्म् అను म् కారము తుదనుండు సంయుక్త హల్లు ఉన్నది. కావున अ కారమునకు లోపము కలుగదు. అట్లు आत्मनः అని ఏర్పడును.

यज्वन् శబ్దము ద్వితీయా బహువచనము यज्वनः यज्वनः అనుదానిలో ద్వి. బహువచన ప్రత్యయమగు अस् లేక अः కు ముందు ज्व् అను व् తుదనుండు సంయుక్త హల్లు ఉన్నది. కావున अ కారమునకు లోపము కలుగదు. అట్లు यज्वनः అని ఏర్పడును.

महिमन् శబ్దము राजन् శబ్దమువలెనే.

न కారాన్త పుంలిఙ్గ महिमन् (మహిమ) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	महिमा	महिमानौ	महिमानः
సం. ప్ర.	(हे) महिमन्	(हे) महिमानौ	(हे) महिमानः
ద్వి.	महिमानं	महिमानौ	महिम्नः
తృ.	महिम्ना	महिमभ्याम्	महिमभिः
చ.	महिम्ने	,,	महिमभ्यः
పం.	महिम्नः	,,	,,
ష.	,,	महिम्नोः	महिम्नाम्
స.	महिम्नि महिमनि	,,	महिमसु

महिमन् + अस् = महिमन् + अः = महिम्नः

यज्वन् శబ్దము आत्मन् శబ్దమువలెనే.

न కారాన్త పుంలిఙ్గ यज्वन् (యాగము చేసినవాడు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	यज्वा	यज्वानौ	यज्वानः
సం. ప్ర.	(हे) हेयज्वन्	(हे) यज्वानौ	(हे) यज्वानः
ద్వి.	यज्वानम्	यज्वानौ	यज्वनः
తృ.	यज्वना	यज्वभ्याम्	यज्वभिः
చ.	यज्वने	,,	यज्वभ्यः
పం.	यज्वनः	,,	,,

ష.	,,	यज्वनोः	यज्वनाम्
స.	यज्वनि	,,	यज्वसु

दामन् శబ్దము नामन् శబ్దమువలెనే.

नకారాన్త నపుంసకలిఙ్గ दामन् (పుష్పమాల) శబ్దము:

	ఏ	ద్వి	బ
ప్ర.	दाम	दाम्नी दामनी	दामानि
సం. ప్ర.	(हे) दामन् (हे) दाम	(हे) दाम्नी (हे) दामनी	(हे) दामानि
ద్వి.	दाम	दाम्नी दामनी	दामानि
తృ.	दाम्ना	दामभ्याम्	दामभिः
చ.	दाम्ने	,,	दामभ्यः
పం.	दाम्नः	,,	,,
ష.	,,	दाम्नोः	दाम्नाम्
స.	दाम्नि दामनि	,,	दामसु

नకారాన్తపుంలిఙ్గ गुणिन् (గుణవంతుఁడు) శబ్దము-

	ఏ	ద్వి	బ
ప్ర.	गुणी	गुणिनौ	गुणिनः
సం. ప్ర.	(हे) गुणिन्	(हे) ,,	(हे) ,,
ద్వి.	गुणिनम्	गुणिनौ	गुणिनः

తృ.	गुणिना	गुणिभ्याम्	गुणिभिः
చ.	गुणिने	,,	गुणिभ्यः
పం.	गुणिनः	,,	,,
ష.	,,	गुणिनोः	गुणिनाम्
స.	गुणिनि	गुणिनोः	गुणिषु

न కారాన్త నపుంసకలిఙ్గ गुणिन् (గుణముగలది) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	गुणि	गुणिनी	गुणीनि
సం. ప్ర.	(हे) गुणिन्, (हे) गुणि	(हे) गुणिनी	(हे) गुणीनि
ద్వి.	गुणि	गुणिनी	गुणीनि
తృ.	गुणिना	गुणिभ्याम्	गुणिभिः
చ.	गुणिने	,,	गुणिभ्यः
పం.	गुणिनः	,,	,,
ష.	,,	गुणिनोः	गुणिनाम्
స.	गुणिनि	,,	गुणिषु

स्, वस्, ईयस्, एवस् లు అంతమందుగల నామవాచకములు :—

(1) स् అంతమందుగల నామవాచకములకు ప్రథమైకవచనమునందు स् అను ప్రత్యయమునకు లోపమును దానికి ముందుండు अ కారమునకు దీర్ఘమును వచ్చును. శబ్దము తుదనుండు स् పిమ్మట విసర్గగా మారును.

ఉదా :—वेधस् + स् = वेधास् = वेधाः (బ్రహ్మ.)

(2) హల్లులు మొదటనుండు ప్రత్యయములకుముందు स् విసర్గగా మారును. ఈ విసర్గ ప్రత్యయములలో సన్ధి ప్రకారము కలియును. ईयस्, एयस् లు మొదటనుండు నామవాచకములకుకూడ ఇట్లే అగును.

(3) वस्, ईयस्, एयस् లు అంతమందుండు నామవాచకములకు పుంలిఙ్గములో తుది स् కు ముందు न् ఉంచఁబడును. వాని తుదివర్ణమునకు ముందుండు अ కారము ప్ర., సం. ప్ర. లలోను ద్వితీయా విభక్తిలో మొదటి రెండు వచనములలోను దీర్ఘమగును. ప్రథమైక వచనములో అంతమున वान्, यान् అని ఉండును.

(4) वस् లోని व కారము ద్వితీయా బహువచన ప్రత్యయము మొదలుగా అచ్చులు మొదటనుండు ప్రత్యయములకు ముందును నపుంసకముల ప్రథమ, సం. ప్ర., ద్వితీయా ద్వివచన ई కారమునకు ముందును उ గా మారును. ఈ उ కు ముందు इ కార ముండెనేని దానిని వదలి వేయవలెను. మఱి హల్లులు ఆదియందుండు ప్రత్యయములకు ముందును నపుంసకముల ప్ర. సం. ప్ర. ద్వితీయైక వచనమునందును स् కుమారుగా द् వచ్చును.

(5) నపుంసకముల ప్రథమ సం. ప్ర. ద్వితీయైక వచనములో వీనికిముందు अ కారము ఉండెనేని దానికి దీర్ఘము రాదు. బహువచనమందలి इ కారమునకు ముందు తుదివర్ణ

మునకు ముందుండు అచ్చుదీర్ఘమై దానికి ఒక అను నాసికము చేర్పఁబడును.

(6) వీని సం ప్ర. లో దేనియందును తుదివర్ణమునకు ముందు వర్ణము దీర్ఘముకాదు. ఉదా:—वेधः, श्रेयन्.

స కారాన్త పుంలిఙ్గ श्रेयस् (శ్రేష్ఠుఁడు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	श्रेयान्	श्रेयांसौ	श्रेयांसः
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	श्रेयांसम्	श्रेयांसौ	श्रेयसः
తృ.	श्रेयसा	श्रेयोभ्याम्	श्रेयोभिः
చ.	श्रेयसे	,,	श्रेयोभ्यः
పం.	श्रेयसः	,,	,,
ష.	,,	श्रेयसोः	श्रेयसाम्
స.	श्रेयसि	,,	श्रेयस्सु

దీని స్త్రీలిఙ్గరూపము श्रेयसी (శ్రేష్ఠురాలు).

స కారాన్త పుంలిఙ్గ वेधस् (బ్రహ్మ) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	वेधाः	वेधसौ	वेधसः
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	वेधसम्	वेधसौ	वेधसः
తృ.	वेधसा	वेधोभ्याम्	वेधोभिः
చ.	वेधसे	,,	वेधोभ्यः

పం.	वेधसः	वेधोभ्याम्	वेधोभ्यः
ష.	„	वेधसोः	वेधसाम्
స.	वेधसि	„	वेधःसु లేక वेधस्सु

स కారాన్త పుంలిఙ్గ सेदिवस् (కూర్చున్నవాఁడు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	सेदिवान्	सेदिवांसौ	सेदिवांसः
సం. ప్ర.	(हे) सेदिवन्	(हे) सेदिवांसौ	(हे) सेदिवांसः
ద్వి.	सेदिवांसम्	सेदिवांसौ	सेदुषः
తృ.	सेदुषा	सेदिवद्भ्याम्	सेदिवद्भिः
చ.	सेदुषे	„	सेदिवद्भ्यः
పం.	सेदुषः	„	„
ష.	„	सेदुषोः	सेदुषाम्
స.	सेदुषि	„	सेदिवत्सु

ఇది స్త్రీలిఙ్గములో सेदुषी యగును. विद्वस् (పుం) శబ్దముకూడ ఇట్లే. దీని స్త్రీలిఙ్గరూపము विदुषी.

स కారాన్త పుంలిఙ్గ गरीयस् (గొప్పవాఁడు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	गरीयान्	गरीयांसौ	गरीयांसः
సం. ప్ర.	(हे) गरीयन्	(हे) „	(हे) „
ద్వి.	गरीयांसम्	गरीयांसौ	गरीयसः

తృ.	गरीयसा	गरीयोभ्याम्	गरीयोभिः
చ.	गरीयसे	,,	गरीयोभ्यः
పం.	गरीयसः	,,	,,
ష.	,,	गरीयसोः	गरीयसाम्
స.	गरीयसि	,,	गरीयस्सु

దీని స్త్రీలిఙ్గము गरीयसी (పెచ్చుది.)

సకారాన్త నపుంసకలిఙ్గ **पयस्** (పాలు, నీరు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	पयः	पयसी	पयांसि
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	पयः	पयसी	पयांसि

శేషము **वेधस्** శబ్దమువలె.

సకారాన్త నపుంసకలిఙ్గ **सेदिवस्** (కూర్చున్నది) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	सेदिवत्	सेदुषी	सेदिवांसि
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	सेदिवत्	सेदुषी	सेदिवांसि

శేషము పుంలిఙ్గరూపములవలెఁగాని **विद्वस्** శబ్దము వలెఁగాని.

స కారాన్త స్త్రీలిఙ్గ उदर्चिस् (ప్రకాశించునది) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	उदर्चिः	उदर्चिषौ	उदर्चिषः
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	उदर्चिषम्	उदर्चिषौ	उदर्चिषः
తృ.	उदर्चिषा	उदर्चिर्भ्याम्	उदर्चिर्भिः
చ.	उदर्चिषे	,,	उदर्चिर्भ्यः
పం.	उदर्चिषः	,,	,,
ష.	उदर्चिषः	उदर्चिषोः	उदर्चिषाम्
స.	उदर्चिषि	,,	उदर्चिःषु లేక उदर्चिष्षु

పైన చెప్పిన శబ్దములుగాక ఈ క్రిందిశబ్దములుకూడ జ్ఞప్తియందు ఉంచుకొనఁదగినవి.

ఇ కారాన్త పుంలిఙ్గ सखि (స్నేహితుఁడు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	सखा	सखायौ	सखायः
సం. ప్ర.	(हे) सखे	(हे) ,,	(हे) ,,
ద్వి.	सखायम्	सखायौ	सखीन्
తృ.	सख्या	सखिभ्याम्	सखिभिः
చ.	सख्ये	,,	सखिभ्यः
పం.	सख्युः	,,	,,

ష.	सख्युः	सख्योः	सखीनाम्
స.	सख्यौ	,,	सखिषु

ఇది స్త్రీ లిఙ్గములో सखी (చెలికత్తె) అగును.

इ కారాన్త పుంలిఙ్గ पति (భర్త) శబ్దము.

దీనికిని हरि శబ్దమునకును తృతీయా విభక్తిమొదలు భేదము.

	ఏ	ద్వి	బ
ప్ర.	पतिः	पती	पतयः
సం. ప్ర.	(हे) पते	(हे) ,,	(हे) ,,
ద్వి.	पतिम्	,,	पतीन्
తృ.	पत्या	पतिभ्याम्	पतिभिः
చ.	पत्ये	,,	पतिभ्यः
పం.	पत्युः	,,	,,
ష.	पत्युः	पत्योः	पतीनाम्
స.	पत्यौ	,,	पतिषु

దీనికి స్త్రీలిఙ్గరూపము पत्नी (భార్య).

न కారాన్త నపుంసకలిఙ్గ अहन् (దినము) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	अहः	अह्नी / अहनी	अहानि
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,

ద్వి.	अहः	अह्नी } अहनी }	अहानि
తృ.	अह्ना	अहोभ्याम्	अहोभिः
చ.	अह्ने	,,	अहोभ्यः
పం.	अह्नः	,,	,,
ష.	,,	अह्नोः	अह्नाम्
స.	अह्नि } अहनि }	,,	अहस्सु } अहःसु }

राजन्, सखि, अहन् శబ్దములు సమాసాంతమున అకారాన్తములగును.

ఉదా :—महाराजः, रामसखः, मध्याह्नः మొ.

సమాసములో पति శబ్దము हरि శబ్దమువలెనే చెప్పఁబడును.

ఉదా:—सीतापतिना, सीतापतये మొ.

न కారాన్త పుంలిఙ్గ पथिन् (త్రోవ) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	पन्थाः	पन्थानौ	पन्थानः
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	पन्थानम्	पन्थानौ	पथः
తృ.	पथा	पथिभ्याम्	पथिभिः
చ.	पथे	,,	पथिभ्यः

పం.	पथः	पथिभ्याम्	पथिभ्यः
ష.	,,	पथोः	पथाम्
స.	पथि	,,	पथिषु

न కారాన్త పుంలిఙ్గ पुंस् (పురుషుడు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	पुमान्	पुमांसौ	पुमांसः
సం. ప్ర.	(हे) पुमन्	(हे) ,,	(हे) ,,
ద్వి.	पुमांसम्	पुमांसौ	पुंसः
తృ.	पुंसा	पुम्भ्याम्	पुम्भिः
చ.	पुंसे	,,	पुम्भ्यः
పం.	पुंसः	,,	,,
ష.	पुंसः	पुंसोः	पुंसाम्
స.	पुंसि	,,	पुंसु

आ కారాన్త స్త్రీలిఙ్గ जरा (ముసలితనము) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	जरा	जरे } जरसौ }	जराः } जरसः }
సం. ప్ర.	(हे) जरे	(हे) ,,	(हे) ,,
ద్వి.	जराम् } जरसम् }	जरे } जरसौ }	जराः } जरसः }
తృ.	जरया } जरसा }	जराभ्याम्	जराभिः

చ.	जरायै / जरसे	जराभ्याम्	जराभ्यः
పం.	जरायाः / जरसः	,,	,,
ష.	,,	जरयोः / जरसोः	जराणाम् / जरसाम्
స.	जरायाम् / जरसि	,,	जरासु

న కారాన్త పుంలిఙ్గ श्वन् (కుక్క) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	श्वा	श्वानौ	श्वानः
సం. ప్ర.	(हे) श्वन्	(हे) ,,	(हे) ,,
ద్వి.	श्वानम्	श्वानौ	शुनः
తృ.	शुना	श्वभ्याम्	श्वभिः
చ.	शुने	,,	श्वभ्यः
పం.	शुनः	,,	,,
ష.	,,	शुनोः	शुनाम्
స.	शुनि	,,	श्वसु

దీని స్త్రీలిఙ్గ రూపము शुनी

ఈ కారాన్త స్త్రీలిఙ్గ धी (బుద్ధి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	धीः	धियौ	धियः

సం. ప్ర.	(हे) धीः	(हे) धियौ	(हे) धियः
ద్వి.	धियम्	धियौ	धियः
తృ.	धिया	धीभ्याम्	धीभिः
చ.	धिये / धियै	,,	धीभ्यः
పం.	धियः / धियाः	,,	,,
ష.	,,	धियोः	धियाम् / धीनाम्
స.	धियि / धियाम्	,,	धीषु

ऊ కారాన్త స్త్రీలిఙ్గ भू (భూమి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	भूः	भुवौ	भुवः
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	भुवम्	भुवौ	भुवः
తృ.	भुवा	भूभ्याम्	भूभिः
చ.	भुवे / भुवै	,,	भूभ्यः
పం.	भुवः / भुवाः	,,	,,
ష.	,,	भुवोः	भुवाम् / भूनाम्

స.	भुवि / भुवाम्	भुवोः	भूषु

ఊకారాన్త స్త్రీలిఙ్గ भ्रू (కనుబొమ్మ) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	भ्रूः	भ्रुवौ	भ्रुवः
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	भ्रुवम्	भ्रुवौ	भ्रुवः
తృ.	भ्रुवा	भ्रूभ्याम्	भ्रूभिः
చ.	भ्रुवै / भ्रुवे	,,	भ्रूभ्यः
పం.	भ्रुवाः / भ्रुवः	भ्रूभ्याम्	,,
ష.	,,	भ्रुवोः	भ्रूणाम् / भ्रुवाम्
స.	भ्रुवाम् / भ्रुवि	,,	भ्रूषु

ఈకారాన్త స్త్రీలిఙ్గ स्त्री (ఆడుది) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	स्त्री	स्त्रियौ	स्त्रियः
సం. ప్ర.	(हे) स्त्रि	(हे) स्त्रियौ	(हे) स्त्रियः
ద్వి.	स्त्रियम् / स्त्रीम्	स्त्रियौ	स्त्रियः / स्त्रीः

తృ.	स्त्रिया	स्त्रीभ्याम्	स्त्रीभिः
చ.	स्त्रियै	,,	स्त्रीभ्यः
పం.	स्त्रियाः	,,	,,
ష.	,,	स्त्रियोः	स्त्रीणाम्
స.	स्त्रियाम्	,,	स्त्रीषु

ఈ కారాన్త స్త్రీలిఙ్గ श्री (లక్ష్మి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	श्रीः	श्रियौ	श्रियः
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	श्रियम्	श्रियौ	श्रियः
తృ.	श्रिया	श्रीभ्याम्	श्रीभिः
చ.	श्रियै / श्रिये	,,	श्रीभ्यः
పం.	श्रियाः / श्रियः	,,	,,
ష.	,,	श्रियोः	श्रीणाम् / श्रियाम्
స.	श्रियाम् / श्रियि	,,	श्रीषु

ఈ కారాన్త స్త్రీలిఙ్గ लक्ष्मी (లక్ష్మి) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	लक्ष्मीः	लक्ष्म्यौ	लक्ष्म्यः

సం ప్ర (हे) लक्ष्मि (हे) लक्ष्म्यौ (हे) लक्ष्म्यः

తక్కినవి गौरी శబ్దమువలెనే.

సకారాన్త స్త్రీలిఙ్గ आशिस् (దీవన) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	आशीः	आशिषौ	आशिषः
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	आशिषम्	आशिषौ	आशिषः
తృ	आशिषा	आशीर्भ्याम्	आशीर्भिः
చ.	आशिषे	,,	आशीर्भ्यः
పం.	आशिषः	,,	,,
ష.	,,	आशिषोः	आशिषाम्
స.	आशिषि	,,	आशीष्षु

సకారాన్త నపుంసకలిఙ్గ चक्षुस् (కన్ను) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	चक्षुः	चक्षुषी	चक्षूंषि
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	चक्षुः	चक्षुषी	चक्षूंषि
తృ.	चक्षुषा	चक्षुर्भ्याम्	चक्षुर्भिः
చ.	चक्षुषे	,,	चक्षुर्भ्यः
పం.	चक्षुषः	,,	,,
ష.	,,	चक्षुषोः	चक्षुषाम्
స.	चक्षुषि	,,	चक्षुष्षु

అ కారాన్త పుంలిఙ్గ पाद (పాదము) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	पादः	पादौ	पादाः
సం. ప్ర.	(हे) पाद	(हे) ,,	(हे) ,,
ద్వి.	पादम्	पादौ	पादान् / पदः
తృ.	पादेन / पदा	पादाभ्याम् / पद्भ्याम्	पादैः / पद्भिः
చ.	पादाय / पदे	पादाभ्याम् / पद्भ्याम्	पादेभ्यः / पद्भ्यः
పం.	पादात् / पदः	,,	,,
ష.	पादस्य / पदः	पादयोः / पदोः	पादानाम् / पदाम्
స.	पादे / पदि	,,	पादेषु / पत्सु

ప కారాన్త స్త్రీలిఙ్గ अप् (నీరు) శబ్దము.

దీనికి బహువచనములో మాత్రమే ప్రయోగము.

ప్ర. आपः. ద్వి. अपः. తృ. अद्भिः. చ. अद्भ्यः. పం. अद्भ्यः ష. अपाम्. స. अप्सु.

అ కారాన్త పుంలిఙ్గ दार (భార్య) శబ్దము.

ప్ర. दाराः. ద్వి. दारान्. తృ. दारैः. చ. दारेभ्यः. పం. दारेभ्यः. ష. दाराणाम्. స. दारेषु.

దీనికిని బహువచనములోనే (ప్రయోగము)

ह కారాన్త స్త్రీలిఙ్గ उपानत् (చెప్పు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	उपानत्	उपानहौ	उपानहः
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	उपानहम्	उपानहौ	उपानहः
తృ.	उपानहा	उपानद्भ्याम्	उपानद्भिः
చ.	उपानहे	,,	उपानद्भ्यः
పం.	उपानहः	,,	,,
ష.	,,	उपानहोः	उपानहाम्
స.	उपानहि	,,	उपानत्सु

(iii) సర్వనామములు (Pronouns)

(1) ఈ క్రిందిశబ్దములు సర్వనామములు :—

सर्व - विश्व - कतर - कतम - यतर - यतम - ततर - ततम - एकतर - एकतम - अन्य - अन्यतर - इतर - त्व - सम - सिम - नेम - पूर्व - पर - अवर - दक्षिण - उत्तर - अपर - अधर - स्व - अन्तर - एक - उभ - उभय - द्वि - त्वत - भवत् - तद् - त्यद् - यद् - एतद् - युष्मद् - अस्मद् - किम् - इदम् - अदस् ;

వీని యర్థములు :—सर्व సమస్త, विश्व సమస్త, एकतर ఇద్దటిలో ఒక, एकतम పెక్కండ్రలో ఒక, अन्य మఱియొక్క, अन्यतर రెంటిలో ఏదో ఒక, इतर వేరు, सम సమస్త, सिम సమస్త, नेम సగము, पूर्व ముందటి, पर తర్వాతి, अवर వెనుకటి, दक्षिण కుడి, उत्तर హెచ్చు, తర్వాతి, अपर వేరు, अधर క్రింది, తక్కువ, स्व సొంత, अन्तर బయటి.

అ కారాన్తములగు పుంలిఙ్గ సర్వనామ శబ్దములకు ముఖ్యముగా ఈ దిగువ చెప్పఁబడిన ప్రత్యయములు వచ్చును ప్ర-బ. లో ई, చ-ఏ. లో स्मै, పం-ఏ. లో स्मात्, ష - బ లో इषाम्, స - ఏ. లో स्मिन् - తక్కిన విషయములలో వీనికిని ఇతర అ కారాన్త పుంలిఙ్గ శబ్దములకును భేదము ఉండదు.

ఉదా :—అ కారాన్త పుంలిఙ్గ सर्व శబ్దము - ప్ర - బ. सर्वे, చ. ఏ - सर्वस्मै, పం. ఏ - सर्वस्मात्, ష. బ. सर्वेषाम्, స. ఏ - सर्वस्मिन् - विश्व శబ్దము మొదలు सिम శబ్దమువఱకును ఇట్లే రూపములు.

(3) ఆ కారాన్త స్త్రీలిఙ్గ సర్వనామశబ్దమునకు ముఖ్యముగావచ్చు ప్రత్యయములు:—చ. ఏ. లో स्यै. పం. ఏ. లో स्यास्. ష-ఏ-లో स्यास्. ష-బ-లో साम्. స-ఏ. లో स्याम्. వీనిలో साम् అను ప్రత్యయమునకు ముందు తప్ప తక్కినచోట్ల ఆ కారము హ్రస్వమగును. మిగిలినవిషయములలో ఇతర ఆ కారాన్త స్త్రీలిఙ్గ శబ్దములవలెనే ఉండును.

ఉదా:—आ కారాన్త స్త్రీలిఙ్గ सर्वा శబ్దములకు చ-ఏ. सर्वस्यै. పం. ఏ. सर्वस्याः. ష. ఏ. सर्वस्याः ష. బ. सर्वासाम्. స. ఏ. सर्वस्याम्.

विश्वा శబ్దము మొదలు उभया శబ్దము వఱకును ఇట్లే రూపములు.

(4) నపుంసక सर्व శబ్దమునకు ప్రథమా ద్వితీయలు- सर्वम्. सर्वे. सर्वाणि యగును. తక్కిన విభక్తులు పుంలిఙ్గములో వలెనే.

विश्व. एकतर శబ్దములకును, त्व శబ్దము మొదలు उभय శబ్దమువఱకును ఇట్లే రూపములు.

अकारान्त నపుంసకలిఙ్గ कतर (రెంటిలో ఏదిలేక ఇద్దఱిలో ఎవఁడు) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	कतरत्	कतरे	कतराणि
సం. ప్ర.	(हे) ,,	(हे) ,,	(हे) ,,
ద్వి.	कतरत्	कतरे	कतराणि

శేషము सर्व శబ్దమువలెనే.

ఇట్లే एकतर శబ్దముగాక कतम శబ్దము మొదలు इतर శబ్దమువఱకును.

నపుంసక ప్రథమా ద్వితీయలయందు तद्. एतद्. यद्. किम् శబ్దములకు వరుసగా:—

	ఏ	ద్వి	బ
	तत्	ते	तानि
	एतत्	एते	एतानि
	यत्	ये	यानि
	किम्	के	कानि అనివచ్చును.

तत् = అది; एतत् = ఇది; यत्=ఏది (సంబంధార్థకము); किम् = ఏది (ప్రశ్నార్థకము.)

	ఏ	ద్వి	బ
పుంలిఙ్గములో ద్వి.	एतम् / एनम्	एतौ / एनौ	एतान् / एनान्

తృ - ఏ. एतेन - एनेन ; ష - ద్వి. एतयोः - एनयोः ; స - ద్వి. एतयोः - एनयोः.

	ఏ	ద్వి	బ
నపుంసకద్వితీయ.	एतत् / एनत्	एते / एने	एतानि / एनानि

द కారాన్త పుంలిఙ్గ अस्मद् (నా) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	अहम्	आवाम्	वयम्
ద్వి.	माम् / मा	आवाम् / नौ	अस्मान् / नः

తృ.	मया	आवाभ्याम्	अस्माभिः
చ.	मह्यम् मे	आवाभ्याम् नौ	अस्मभ्यम् नः
పం.	मत्	आवाभ्याम्	अस्मत्
ష.	मम मे	आवयोः नौ	अस्माकम् नः
స.	मयि	आवयोः	अस्मासु

अहम् = నేను　　　वयम् = మేము లేక మనము.

द కారాన్త పుంలిఙ్గ యుష్మద్ (నీ) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	त्वम्	युवाम्	यूयम्
ద్వి.	त्वाम् त्वा	युवाम् वाम्	युष्मान् वः
తృ.	त्वा	युवाभ्याम्	युष्माभिः
చ.	तुभ्यम् ते	युवाभ्याम् वाम्	युष्मभ्यम् वः
పం.	त्वत्	युवाभ्याम्	युष्मत्
ష.	तव ते	युवयोः वाम्	युष्माकम् वः
స.	त्वयि	युवयोः	युष्मासु

त्वम् = నీవు　　　यूयम् = మీరు.

(1) युष्मद् - अस्मद् శబ్దములకు మూఁడు లిఙ్గముల యందును ఒకటే రూపము.

(2) मा - त्वा మొదలగు వీనివైకల్పికరూపములు వాక్యమునకుఁగాని శ్లోకమునకుఁగాని మొదట ఉండవు. च, वा, एव అను వానికిముందు వీని మొదటి రూపములే వచ్చును.

ఉదా:—त्वां च, मां च, त्वां वा, मां वा అనుట ఒప్పు, त्वा च, मा च, त्वा वा, मा वा అనుట తప్పు. तद् - एतद् - युष्मद् - अस्मद् - यद् శబ్దములు द् (द) కారాన్తములు.

स् కారాన్త పుంలిఙ్గ अदस् (వీఁడు, ఈయన) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	असौ	अमू	अमी
ద్వి.	अमुम्	,,	अमून्
తృ.	अमुना	अमूभ्याम्	अमीभिः
చ.	अमुष्मै	,,	अमीभ्यः
పం.	अमुष्मात्	,,	,,
ష.	अमुष्य	अमुयोः	अमीषाम्
స.	अमुष्मिन्	,,	अमीषु

असौ = వీఁడు, ఈయన   अमी = వీరు.

स् కారాన్త స్త్రీలిఙ్గ अदस् (ఈమె) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	असौ	अमू	अमूः

ద్వి.	अमूम्	अमू	अमूः
తృ.	अमुया	अमूभ्याम्	अमूभिः
చ.	अमुष्यै	,,	अमूभ्यः
పం.	अमुष्याः	,,	,,
ష.	,,	अमुयोः	अमूषाम्
స.	अमुष्याम्	,,	अमूषु

असौ = ఈమె. अमूः = వీరు.

స కారాన్త నపుంసకలిఙ్గ अदस् (ఇది) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర. ద్వి.	अदः	अमू	अमूनि

తక్కిన విభక్తులు పుంలిఙ్గమునకు వలెనే.

अदः = ఇది. अमूनि = ఇవి.

మ కారాన్త పుంలిఙ్గ इदम् (వీడు, ఈయన) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	अयम्	इमौ	इमे
ద్వి.	इमम्, एनम्	इमौ, एनौ	इमान्, एनान्
తృ.	अनेन, एनेन	आभ्याम्	एभिः
చ.	अस्मै	,,	एभ्यः
పం.	अस्मात्	,,	,,

ష.	अस्य	अनयोः एनयोः	एषाम्
స.	अस्मिन्	अनयोः एनयोः	एषु

अयम् = వీఁడు, ఈయన. इमे = వీరు.

म् కారాన్త స్త్రీలిఙ్గ इदम् (ఈమె) శబ్దము.

	ఏ	ద్వి	బ
ప్ర.	इयम्	इमे	इमाः
ద్వి.	इमाम् एनाम्	इमे एने	इमाः एनाः
తృ.	अनया एनया	आभ्याम्	आभिः
చ.	अस्यै	आभ्याम्	आभ्यः
పం.	अस्याः	,,	,,
ష.	,,	अनयोः एनयोः	आसाम्
స.	अस्याम्	,,	आसु

इयम् = ఈమె. इमाः=వీరు.

म् కారాన్త నపుంసకలిఙ్గ इदम् (ఇది) శబ్దము

	ఏ	ద్వి	బ
ప్ర. ద్వి.	इदम्	इमे	इमानि

इदम् = ఇది. इमानि = ఇవి.

తక్కిన విభక్తులు పుంలిఙ్గమునకు వలెనే.

సంఖ్యావాచక సర్వనామములు.

Numeral Pronouns.

अ కారాన్త నిత్యైకవచన పుంలిఙ్గ एक (ఒకఁడు) శబ్దము.

ప్రథమాది విభక్తులు వరుసగా పుంలిఙ్గ सर्व శబ్దము వలెనే.

ఉ. एकः - (हे) एक - एकम् - एकेन - एकस्मै - एकस्मात् एकस्य - एकस्मिन्.

आ కారాన్త స్త్రీలిఙ్గ एका (ఒకతె) శబ్దము.

ప్రథమాది విభక్తులు వరుసగా सर्वा (స్త్రీ) వలెనే.

ఉ. एका (हे) एके - एकाम् - एकया - एकस्यै - एकस्याः एकस्याः - एकस्याम्.

अ కారాన్త నపుంసకలిఙ్గ एक (ఒకటి) శబ్దము.

ప్రథమాది విభక్తులు వరుసగా सर्व (నపుం.) వలెనే.

ఉ: एकम् (हे) एक - एकम् - एकेन - एकस्मै-एकस्मात् - एकस्य - एकस्मिन्.

इ కారాన్త నిత్యద్వివచన द्वि (ఇద్దఱు) శబ్దము.

పుం. ప్రథమాది విభక్తులు द्वौ, द्वौ, द्वाभ्याम्, द्वाभ्याम्, द्वाभ्याम् द्वयोः - द्वयोः.

స్త్రీ. द्वे, द्वे, द्वाभ्याम्, द्वाभ्याम्, द्वाभ्याम्, द्वयोः, द्वयोः.

నపుం. द्वे, द्वे, द्वाभ्याम्, द्वाभ्याम्, द्वाभ्याम्, द्वयोः, द्वयोः.

अ కారాన్త పుంలిఙ్గ నిత్యద్వివచన उभ (ఇద్దఱు) శబ్దము.

उभौ, उभौ, उभाभ्याम्, उभाभ्याम्, उभाभ्याम्, उभयोः, उभयोः.

अ కారాన్త పుంలిఙ్గ उभय శబ్దము (రెండు అంగములు గలది) ద్వివచనము లేనిది.

	ఏ	బ
ప్ర.	उभयः	उभये
సం. ప్ర.	(हे) उभय	(हे) उभये
ద్వి.	उभयम्	उभयान्
తృ.	उभयेन	उभयैः
చ.	उभयस्मै	उभयेभ्यः
పం.	उभयस्मात्	,,
ష.	उभयस्य	उभयेषाम्
స.	उभयस्मिन्	उभयेषु

इ కారాన్త నిత్యబహువచన त्रि (ముగ్గురు) శబ్దము.

ప్రథమాది విభక్తులు:—

పుం—त्रयः, त्रीन्, त्रिभिः, त्रिभ्यः, त्रिभ्यः, त्रयाणाम्, त्रिषु.

స్త్రీ—तिस्रः, तिस्रः, तिसृभिः, तिसृभ्यः, तिसृभ्यः तिसृणाम्, तिसृषु—

నపుం—त्रीणि, त्रीणि, त्रिभ्यः, त्रिभ्यः, त्रिभ्यः त्रयाणाम्, त्रिषु.

(४) రేఫాన్త నిత్యబహువచన चतुर् (నలుగురు) శబ్దము.

పుం—चत्वारः, चतुरः, चतुर्भिः, चतुर्भ्यः, चतुर्भ्यः, चतुर्णाम् चतुर्षु.

స్త్రీ—चतस्रः, चतस्रः, चतसृभिः, चतसृभ्यः चतसृभ्यः, चतसृणाम्, चतसृषु.

నపుం—चत्वारि (నాలుగు), चत्वारि, चतुर्भिः, चतुर्भ्यः, चतुर्भ्यः, चतुर्णाम् चतुर्षु.

न् కారాన్త పుంలిఙ్గ నిత్యబహువచన पञ्चन् (ఐదుగురు) శబ్దము

पञ्च, पञ्च, पञ्चभिः, पञ्चभ्यः, पञ्चभ्यः, पञ्चानाम्, पञ्चसु (ఇట్లే) सप्तन् (ఏడుగురు), नवन् (తొమ్మండుగురు), दशन् (పదుగురు).

ष् కారాన్త పుంలిఙ్గ నిత్యబహువచన षष् (षट्) (ఆరుగురు) శబ్దము.

षट्, षट्, षड्भिः, षड्भ्यः, षड्भ्यः, षण्णाम्, षट्सु—

न् కారాన్త పులింఙ్గ నిత్యబహువచన अष्टन् (ఎనమండ్రు) శబ్దము.

ప్ర—अष्टौ, अष्ट ద్వి. अष्टौ, अष्ट తృ. अष्टाभिः अष्टभिः చ. अष्टाभ्यः, अष्टभ्यः, పం. अष्टाभ्यः, अष्टभ्यः, ష. अष्टानाम्, స. अष्टासु, अष्टसु. पञ्चन्, षष्, सप्तन्, अष्टन्,

नवन् , दशन् శబ్దములు మూఁడు లింగములయందును ఒకటే రూపముగలిగి యుండును.

ఈ క్రింద ఒకటి రెండు మొదలగు సంఖ్యలవరుస తెలుపునట్టి విధము చూపఁబడును:—

(1) एक, (2) द्वि (3) त्रि (4) चतुर् (5) पंचन् (6) षष् (7) सप्तन् (8) अष्टन् (9) नवन् (10) दशन् (11) एकादशन् (12) द्वादशन् (13) त्रयोदशन् (14) चतुर्दशन् (15) पञ्चदशन् (16) षोडशन् (17) सप्तदशन् (18) अष्टादशन् (19) एकोनविंशति లేక ऊनविंशति (20) विंशति (21)एकविंशति (22) द्वाविंशति (23) त्रयोविंशति (26) षड्विंशति (28) अष्टाविंशति (29) ऊनत्रिंशत्,(30)त्रिंशत् (33) त्रयस्त्रिंशत्(38)अष्टात्रिंशत् (39) ऊनचत्वारिंशत् (40) चत्वारिंशत् (48) अष्टचत्वारिंशत् (50) पञ्चाशत् (53) त्रिपञ्चाशत् (54) चतुष्पञ्चाशत् (60) षष्टि (70) सप्तति (80) अशीति (90) नवति (99) नवनवति (100) शतम् (103) त्र्यधिकशतम् (200) द्विशतम् (300) त्रिशतम् (1000) सहस्रम् (10000) अयुतम् , (100000) लक्षम्.

(1) వీనిలో **एक** మొదలు **एकोनविंशति** వఱకు విశేషణములుగా వచ్చును. 3—19 బహువచనములో ప్రయోగింపఁబడును. వీనికిని వీని నామవాచకములకును వచన విభక్తులు. ఒకటిగానే (**त्रि, चतुर्** అనువానికి లింగముకూడ) ఉండవలెను

ఉ. **तिसृभिः बालिकाभिः** (ముగ్గురు బాలికలచేత) **चतुर्भिः मनुष्यैः** (నలుగురు మనుష్యులచేత) మొ॥

(2) **विंशति** మొదలు **नवनवति** వఱకును స్త్రీ లిఙ్గము, ఏకవచనము. **शत, सहस्र** శబ్దములు నపుం. ఏకవచనములో వర్తించును. వీనికిని వీనినామవాచకములకును విభక్తి ఒకటిగానే ఉండవలెను. లేదా అవి (వీని నామవాచకములు) షష్ఠీ బహువచనములోనైన ఉండవలెను.

ఉ. **शतं गावः, गवांशतम्** (నూఱు ఆవులు).

ఈ క్రింద మొదటి రెండవ మొదలగు సంఖ్యల క్రమము తెలుపునట్టి విధము చూపబడును.

1-వ	**प्रथमः** (పుం)	మొదటివాఁడు.
	प्रथमा (స్త్రీ)	,, ఆమె
	प्रथमम् (నపుం)	మొదటిది
2-వ	**द्वितीयः** (పుం)	**द्वितीया** (స్త్రీ) **द्वितीयम्** (నపుం)
3-వ	**तृतीयः** (పుం)	**तृतीया** (స్త్రీ) **तृतीयम्** (నపుం)
4-వ	**चतुर्थः** ,,	**चतुर्थी** ,, **चतुर्थम्** ,,
	లేక **तुरीयः** ,,	**तुर्या** ,, **तुरीयम्** ,,
	లేక **तुर्यः** ,,	**तुरी** ,, **तुर्यम्** ,,
5-వ	**पञ्चमः** (పుం)	**पञ्चमी** (స్త్రీ) **पञ्चमम्** (నపుం)
6-వ	**षष्ठः** ,,	**षष्ठी** ,, **षष्ठम्** ,,
7-వ	**सप्तमः** ,,	

8-వ	अष्टमः	(పుం)		
9-వ	नवमः	,,		
10-వ	दशमः	,,		
11-వ	एकादशः	,,	एकादशी	(స్త్రీ)
12-వ	द्वादशः	,,	द्वादशी	,,
13-వ	त्रयोदशः	,,	त्रयोदशी	,,
19-వ	ऊनविंशः	,,		
20-వ	विंशः	,,		
22-వ	द्वाविंशः	,,		
30-వ	त्रिंशः / त्रिंशत्तमः	,, / ,		
40-వ	चत्वारिंशः	,,		
50-వ	पंचाशः	,,		

మొదటి, రెండవ, మూఁడవ అని క్రమమును తెలుపునప్పుడు प्रथम, द्वितीय, तृतीय అనువిధముగాఁ జెప్పవలయును.

ఈ క్రిందిశబ్దములను గుర్తింపుఁడు:—

(1) अ కారాన్త పుంలిఙ్గ प्रथम (మొదటివాఁడు) శబ్దము.

ప్ర.	प्रथमः	प्रथमौ	प्रथमे, प्रथमाः
సం. ప్ర.	(हे) प्रथम	(हे) ,,	(हे) ,,

శేషము राम శబ్దమువలె.

2. అ కారాన్త పుంలిఙ్గ द्वितीय (రెండవవాఁడు) శబ్దము.
ఈ శబ్దములో చతుర్థి విభక్తి మొదలు విశేషము.
తక్కినది (सर्व) శబ్దమువలెనే.

ప్ర.	द्वितीयः	द्वितीयौ	द्वितीयाः
సం. ప్ర.	(हे) द्वितीय	(हे) ,,	(हे) ,,
ద్వి.	द्वितीयम्	द्वितीयौ	द्वितीयान्
తృ.	द्वितीयेन	द्वितीयाभ्याम्	द्वितीयैः
చ.	द्वितीयस्मै / द्वितीयाय	,,	द्वितीयेभ्यः
పం.	द्वितीयस्मात् / द्वितीयात्	,,	,,
ష.	द्वितीयस्य	द्वितीययोः	द्वितीयानाम्
స.	द्वितीयस्मिन् / द्वितीये	,,	द्वितीयेषु

आ కారాన్త స్త్రీలిఙ్గ द्वितीया (రెండవ ఆమె) శబ్దము.
ఈ శబ్దము కడపటినాలుగు విభక్తులలో తప్ప తక్కినదంతయు
रमा శబ్దమువలెనే చెప్పఁబడును.

	ఏ	ద్వి	బ
చ.	द्वितीयस्यै / द्वितीयायै	द्वितीयाभ्याम्	द्वितीयाभ्यः
పం.	द्वितीयस्याः / द्वितीयायाः	,,	,,

ష.	द्वितीयस्याः द्वितीयाया:	द्वितीययोः	द्वितीयानाम्
స.	द्वितीयस्याम् द्वितीयायाम्	,,	द्वितीयासु

ఇట్లే तृतीया శబ్దముకూడ.

అధ్యాయము ౫.

విశేషణములు.

(Adjectives.)

1. విశేషణములకు నామవాచకములకుముందు వాని లింగవిభక్తి వచనములు వచ్చును.

ఉదా:—सुन्दर (అందమైన), सुन्दरं वपुः = అందమైన దేహము, शुभ्रा (శుభ్రమైన) शुभ्रा कीर्तिः = శుభ్రమైన కీర్తి. మొ.

2. రెండు వస్తువులలో హెచ్చు చెప్పునప్పుడును (Comparative లోను) పెక్కువస్తువులలో హెచ్చు చెప్పునప్పుడును (Superlative లోను) సామాన్యముగా విశేషణములకు పుంలిఙ్గములో तर, तम అనునవియును, స్త్రీలిఙ్గములో तरा, तमा అనునవియును చేర్పఁబడును.

ఉ.	गुरु	(బరువైన)	(పుం) गुरुतर,	गुरुतम
	,,	,,	(స్త్రీ) गुरुतरा,	गुरुतमा

शुचि (స్వచ్ఛమైన) (పుం) शुचितर, शुचितम
,, ,, (స్త్రీ) शुचितरा, शुचितमा మొ॥

3. కొన్ని చోట్ల तर, तम లకు ముందు విశేషణమందలి కడపటి హల్లు మారును.

ఉదా:—तमोनुद् పుం. (చీకటిని పోగొట్టునట్టి) तमोनुत्तर, तमोनुत्तम - స్త్రీలిఙ్గమునందు तमोनुत्तरा, तमोनुत्तमा మొ॥

4. इन् తుదనుండు విశేషణముల కడపటి न् కారము तर, तम లకు ముందు లోపించును.

ఉదా:—धनिन् (ధనముగల) - धनितर, धनितम.

5. ఈ క్రిందివి మఱికొన్ని విధములు:—

विद्वस्	(చదువుకొన్న)	विद्वत्तर	विद्वत्तम
उरु	(గొప్పదియైన)	वरायस्	वरिष्ठ
पटु	(నేర్పుగల)	पटीयस्	पटिष्ठ
पाप	(చెడు)	पापीयस्	पापिष्ठ
दृढ	(గట్టి)	द्रढीयस्	द्रढिष्ठ
अल्प	(చిన్న)	कनीयस्	कनिष्ठ
दूर्	(దూరముగానుండు)	दवीयस्	दविष्ठ
दीर्घ	(పొడవైన)	द्राघीयस्	द्राघिष्ठ
बहु	(చాల)	भूयस्	भूयिष्ठ
वृद्ध	(వయసులో పెద్ద)	ज्यायस्	ज्येष्ठ

6. अ కారము తుదనుండు విశేషణములు తఱుచుగా స్త్రీలిఙ్గమునందు आ కారాంతము లగును.

ఉదా :—शान्त (పుం) शान्ता (స్త్రీ) ; కొన్నిచోట్ల ఈ కారాంతములును అగును.

ఉదా:—गौर (పసుపురంగుగల) పుం. गौरी (స్త్రీ).

7. కర్త్రార్థకములో భూతార్థకవిశేషణమునకు आ చేర్చుటవలన స్త్రీలిఙ్గ రూప మేర్పడును.

ఉదా:—कृ (చేయు) कृत (క.భూ.వి.)

कृता స్త్రీ कृतम् (నపుం). ఈ విశేషణములు తఱచుగా క్రియలవలె ఉపయోగించఁబడును. అప్పుడు ఇవి విశేష్యములై వీనితర్వాత अस् (ఉండు) అనుధాతువుయొక్క క్రియారూపములు అధ్యాహార్యమగును.

ఉదా:—श्रु (విను), श्रुत (క.భూ.వి.) - వినఁబడిన ; गीतं श्रुतम् = गीतं श्रुतम् (अस्ति) = పాట వినఁబడినది (గా ఉన్నది) అనఁగా పాటవినఁబడినది. ఇచట (अस्ति - గా ఉన్నది) అను క్రియ అధ్యాహార్యము. लभ् (లభించు) - लब्ध - పొందఁబడిన (క. భూ. వి.); धनं लब्धम् = धनं लब्धं (आसीत्) = ధనము పొందఁబడినది (గా అయ్యెను) అనఁగా ధనము పొందఁబడినది.

भक्ष् (తిను) - भक्षित (క. భూ. వి.) - తినఁబడిన ; बालैः फलानि भक्षितानि - बालैः फलानि भक्षितानि (आसन्) = బాలుర

చేత పండ్లు తినఁబడినవి. (గా అయ్యేను) అనఁగా బాలురచేత పండ్లు తినఁబడినవి.

8. मत्, वत् అంతమందుండు విశేషణములకు ई చేర్చుటవలన స్త్రీలిఙ్గము ఏర్పడును.

ఉదా:—धीमत् (తెలివిగల)-धीमती (తెలివిగల ఆఁడుది) गुणवत् (గుణముగల) - गुणवती (గుణముగల ఆఁడుది).

9. भवत् అనునది గౌరవార్థకమైనప్పుడు పుంలిఙ్గములో भवान् అనియు, స్త్రీలిఙ్గములో भवती అనియు అగును. भवान् - తమరు.

వర్తమానార్థక విశేషణమగు भवत् (ఉండు) కును దీనికిని భేదము కలదు. भवत् (ఉండు) కు స్త్రీలిఙ్గము भवन्ती- మొదటిదానికి పుంలిఙ్గ ప్రథమావిభక్తిలో भवान् भवन्तौ भवन्तः అనివచ్చును. दिशत् వ-వి- (చూపించు) అనునది నపుంసక ప్ర-వి-లో दिशत् అనియు, స్త్రీలిఙ్గ ప్ర-వి-లో दिशन्ती లేక दिशती అనియు ఉండును. महत् అనునది పుం-ప్ర-వి-లో महान् అగును. దీనికి స్త్రీలిఙ్గము महती-సమాసములలో महत् అనునది. महा అగును.

ఉదా:—महाराजः (మహారాజు) సమాసములు చూడుము. तनु (సన్నని) అనుదానికి స్త్రీలిఙ్గము तन्वी.

అధ్యాయము. ౬.

ఉపసర్గలు.

Prepositions.

(1) క్రియలకుముందు వానియర్థమును మార్చుటకు పెట్టఁబడు प्र, परा మొదలగునవి ఉపసర్గలు (Prepositions) అని చెప్పఁబడును.

ఈ క్రిందివి ఉపసర్గలు:—

प्र, परा, अप, सम्, अनु, अव, निस्, निर्, दुस्, दुर्, वि, आङ्, नि, अधि, अपि, अति, सु, उत्, अभि, प्रति, परि, उप.

వీనిలో కొన్నిఁటి ఉపయోగమునకు ఉదాహరణములు:

रोहति = ఎదుగును. अधि = పైన; अधिरोहति = ఎక్కును.

पतति = పడును. अभि=మీఁద, పైపు; अभिपतति = పైనపడును.

सरति = కదలును. अनु=తర్వాత, వెనుక; अनुसरति = వెంబడించును.

नयति = తీసికొనిపోవును. अप = దూరముగా. अप-नयति = తొలఁగించును.

तरति = దాఁటును. अव = క్రిందికి. अवतरति=దిగును.

गच्छति = పోవును. उप = దాపునకు. उपगच्छति = సమీపించును.

सिञ्चति = చల్లును. नि = లోపలికి, క్రింద. निषिञ्चति= పోయును.

धावति = పరుగెత్తును. प्र = ముందుకు. प्रधावति = ముందుపరుగెత్తును.

वदति = చెప్పును. प्रति = బదులు. प्रतिवदति=బదులు చెప్పును.

नृत्यति = ఆడును. परि = చుట్టు. परिनृत्यति=చుట్టిచుట్టి ఆడును.

అధ్యాయము. ౭.

శత్రర్థకాది క్రియారూపములు.

(1) సంస్కృతములో కర్త్రర్థకమునందు వర్తమానార్థకవిశేషణము (Present Participle) పరస్మైపదములో ధాతువుకు మొదటివికరణిగుర్తుచేర్చి పిదప अत् చేర్చుట వలన ఏర్పడును.

ఉ. गम् (गच्छ्) - పోవు - गच्छ् + अ + अत् అని ఉండగా మొదటి अ కారమునకు లోపము కలుగుటచేత गच्छत् (పోవుచున్న) అగును. ఇట్లే अस् (విసరివేయు) అను దానికి अस् + य + अत् = अस्यत् (విసరివేయుచున్న) అని యగును.

(गच्छत् అనుదానిలో మొదటి अ కారము వికరణిగుర్తు. अस्यत् అనుదానిలో य కారము వికరణిగుర్తు.)

(2) కర్మార్థకమునందు వర్తమానార్థక విశేషణము (Passive Present Participle) ధాతువునకు వికరణిగు ర్తుతో मान చేర్చుటవలన ఏర్పడును.

ఉ. भज् (పూజించు) అనుదానికి भज् + य + मान = भज्यमान (పూజింపఁబడుచున్న) అనిఏర్పడును.

(3) కర్మార్థకములో భూతార్థక విశేషణము (Past Passive Participle) ధాతువునకు त చేర్చుటవలన ఏర్పడును.

ఉ. कृ (చేయు) कृत (చేయఁబడిన), स्मृ (స్మరించు) स्मृत (స్మరింపఁబడిన) మొ॥

(4) క్త్వార్థకము (Indeclinable Past Participle) ధాతువునకు त्वा చేర్చుటవలన ఏర్పడును.

ఉ. कृ (చేయు) कृत्वा (చేసి), स्मृ (స్మరించు) स्मृत्वा (స్మరించి) మొ॥

మఱియు ధాతువునకుముందు ఉపసర్గ ఉండెనేని అప్పుడు त्वा కు బదులు य చేర్చఁబడును. अस् అనుధాతువునకుముందు निर् అను ఉపసర్గ ఉన్నయెడల निरस्य (నిర్లక్ష్యము చేసి) అనునదిదానికి క్త్వార్థకమగును. ఇట్లే संगृह्य (సంగ్రహించి) మొ॥ ఈ य అను ప్రత్యయముచేరు క్త్వార్థకమును 'ల్యబన్త' అవ్యయమందురు.

(5) తుమున్నర్థకము (Infinitive of Purpose) ధాతువునకు तुम् చేర్చుటవలన ఏర్పడును.

ఉ. कृ (చేయు). कृ + तुम् = कर् + तुम् = कर्तुम् (చేయఁగ, చేయుటకు)

దీనిని తెనుఁగులో తుమున్నాద్యర్థక అవ్యయమందురు. तुम् అను ప్రత్యయము చేరినపుడు ధాతువుతుది అచ్చునకుఁగాని దానికి ముందుండు హ్రస్వాచ్చునకుఁగాని గుణము వచ్చును. कृ అనునది कर् అగుటకు ఇదియే కారణము. (౪) ను (౫) ను అవ్యయములలో చేరినవి, అనఁగా లింగ విభక్తి వచనములు లేనివి. తుమున్నర్థకము ఉద్దేశమును తెలుపును.

ఉ. पठितुम् आगतः = చదువుటకు వచ్చినాఁడు.

(౬) य గాక తక్కిన ప్రత్యయములకు ముందు ధాతువుకు इ అను ఆగమముచేరును. ఈ ఆగమము సామాన్యముగా హ్రస్వాచ్చు తుదనుండు ధాతువులకు రాదు.

ఉ. श्रु (విను) అనుధాతువుకు श्रुत, श्रुत्वा, श्रोतुम् అని వచ్చును. కాని पठ् (చదువు) అనుధాతువుకు पठित, पठित्वा, पठितुम् అనివచ్చును.

ధాతుప్రకృతివలనను సన్ధివలనను ప్రత్యయములు చేరినప్పుడు అన్ని ధాతువులకును ఈ రూపములు ఒకటే విధముగా నుండవు.

ఈ క్రింది రూపములను చూడుము:—

	1	2	3	4	5
गम् (गच्छ्) - పోవు.	गच्छत्,	गत,	गत्वा,	°गम्य,	गन्तुम्
पत् పడు.	पतत्,	पतित,	पतित्वा,	°पत्य,	पतितुम्

नी (नय्) తీసికొనిపోవు. नयत्, नीत, नीत्वा, °नीय, नेतुम्
भू (भव्) అగు. भवत्, भूत, भूत्वा, °भूय, भवितुम्
जीव् (బ్రతుకు). जीवत्, जीवित, जीवित्वा, °जीव्य, जीवितुम्
नम् (నమస్కరించు) नमत्, नत, नत्वा, °नम्य, नमितुम् లేక नंतुम्
त्यज् (విడుచు) त्यजत्, त्यक्त, त्यक्त्वा, °त्यज्य, त्यक्तुम्
जि (जय्) జయించు. जयत्, जित, जित्वा, °जित्य, जेतुम्
बुध् (बोध्) తెలిసికొను. बोधत्, बुद्ध, बुद्ध्वा, °बुध्य, बोद्धुम्
क्षिप् (విసరివేయు) क्षिपत्, क्षिप्त, क्षिप्त्वा, °क्षिप्य, क्षेप्तुम्
स्पृश् (తాకు) स्पृशत्, स्पृष्ट, स्पृष्ट्वा, °स्पृश्य, स्प्रष्टुम्
प्रच्छ् (पृच्छ) అడుగు. पृच्छत्, पृष्ट, पृष्ट्वा, °पृच्छ्य, प्रष्टुम्
चर् (కదలు) चरत्, चरित, चरित्वा, °चर्य, चरितुम्
रुह् (ఎదుగు) रोहत्, रूढ, रूढ्वा, °रुह्य, रोढुम्
दृश् (पश्य्) చూచు. पश्यत्, दृष्ट, दृष्ट्वा, °दृश्य, द्रष्टुम्
सृज् (పుట్టించు) सृजत्, सृष्ट, सृष्ट्वा, °सृज्य, स्रष्टुम्
रक्ष् (కాపాడు) रक्षत्, रक्षित, रक्षित्वा, °रक्ष्य, रक्षितुम्
हृ (हर्) హరించు. हरत्, हृत, हृत्वा, °हृत्य, हर्तुम्
स्मृ (स्मर्) స్మరించు. स्मरत्, स्मृत, स्मृत्वा, °स्मृत्य, स्मर्तुम्
मुच् (मुञ्च्) వదలు. मुञ्चत्, मुक्त, मुक्त्वा, °मुच्य, मोक्तुम्
स्था (तिष्ठ्) నిలుచు. तिष्ठत्, स्थित, स्थित्वा, °स्थाय, स्थातुम्

వీనిలో (1) కర్త్రర్థకములో వర్తమానార్థక విశేషణములు.
(2) కర్మార్థకములో భూతార్థక విశేషణములు.
(3) క్త్వార్థకములు.

(4) 'ల్యబన్త' అవ్యయములు.

(5) తుమున్నంతములు.

'ల్యబన్త' అవ్యయములకు అర్థము:—

गम् - उपगम्य సమీపించి

पत् - उत्पत्य ఎగిరి

नी - अपनीय పోఁగొట్టి

भू - अनुभूय అనుభవించి

वस् - उपोष्य ఉపవసించి

जीव् - उपजीव्य ఒకరివలన బ్రతికి

नम् - प्रणम्य పద్ధతి ప్రకారము నమస్కరించి

त्यज् - संत्यज्य పూర్తిగా విడిచి

जि - विजित्य పూర్తిగా జయించి లేక ఓడించి

बुध् - प्रबुध्य మేల్కొని

क्षिप् - निक्षिप्य పెట్టి

स्पृश् - उपस्पृश्य చేతితోఁ తాఁకి

प्रच्छ् - आपृच्छ्य చక్కఁగా అడిగి

चर् - आचर्य ఆచరించి

रुह् - आरुह्य ఎక్కి

दृश् - पारदृश्य చుట్టును చూచి

सृज् - विसृज्य విడిచివేసి

रक्ष् - संरक्ष्य బాగుగా కాపాడి

हृ - अपहृत्य అపహరించి

स्मृ - संस्मृत्य చక్కఁగా జ్ఞప్తియందుంచుకొని

विस्मृत्य మఱచిపోయి

मुच् - विमुच्य వదలివేసి

स्था - आस्थाय దగ్గఱనిలిచి.

అధ్యాయము. ౮.

అవ్యయములు.

ఈ క్రింద చెప్పఁబడినవి అవ్యయములు, అనఁగా లింగ విభక్తి వచనములు లేనివి:—

स्वर् - స్వర్గము	दिवा - పగలు
अन्तर् - నడుమ	रात्रौ - రాత్రియందు
प्रातर् - ఉదయమున	सायम् - సాయంకాలమున
पुनर् - తిరుగ	चिरम् - చాలకాలము
उच्चैस् - హెచ్చుగా	अपि - కూడ
नीचैस् - తగ్గుగా	ईषत् - కొంచెము
शनैस् - మెల్లగా	तूष्णीम् - ఊరక
ऋते - తప్ప	बहिस् - బయట
युगपत् - ఒక్కటేసారి	स्वयम् - స్వయముగా
आरात् - దూరమున, దాపున	वृथा - వృథాగా
ह्यस् - నిన్న	वत् - వలె
श्वस् - రేపు	अन्तरेण - తప్ప, లేకుండ

सहसा - తొందరగా
विना - లేకుండ
नाना - వేర్వేఱు
स्वस्ति - స్వాగతము
अलम् - చాలినంత
मृषा - అసత్యముగా
मिथ्या - అసత్యముగా
मुधा - వృథాగా
पुरा - పూర్వము
अधुना - ఇప్పుడు
इदानीम् - ఇప్పుడు
तदानीम् - అప్పుడు
मिथस् - పరస్పరము
प्रायस् - తఱచుగా
मुहुस् - మరలమరల
साकम् - తో (కూడ)
नमस् - గౌరవము
धिक् - ఛీ
अथ - ఇట్లు
मा - వలదు
च - మఱియు
वा - లేక
एव - మాత్రమే, సరిగా
एवम् - అట్లు, ఇట్లు
नूनम् - నిశ్చయముగా
भूयस् - మరలమరల
चेत् - అయినయెడల
यत्र - ఎచ్చట
तत्र - అచ్చట
हन्त - అయ్యో
अत्र - ఇచ్చట
यावत् - ఎంతయో
तावत् - అంత
सुष्ठु - బాగు
खलु - నిశ్చయముగా
किल - సందేహము లేకుండ
अथ - మఱి, ఇప్పుడు
हे - ఓ
भोस् - ఓయి
अयि - ఓసి
इति - అని
कथम् - ఎట్లు

तु - అయినను	कुतः - ఎచటనుండి, ఎందువలన?
इत्थम् - ఈప్రకారము	कदा - ఎప్పుడు
अतः - ఇందువలన, ఇచ్చటినుండి	कुत्र - ఎచ్చట
सह - తో	क्व - ఎచ్చట
सदा - ఎల్లపుడు	ततः - అచ్చటినుండి, అందువలన
सर्वत्र - అన్నిచోట్ల	तत्र - అచ్చట
अद्य - ఈవేళ	तदा - అప్పుడు
तर्हि - అప్పుడు, అందువలన	तथा - అట్లు
इव - వలె	यतः - ఎచ్చటినుండి (సంబంధాధికము.)
किंतु - కాని	

వీనిలో नमः, स्वस्ति అనునవి చతుర్థీవిభక్తితోను विना అనునది ద్వితీయా తృతీయా విభక్తులతోఁగాని పఞ్చమీవిభక్తితోఁగాని అన్వయించును.

ఉ. गुरवे नमः (గురువునకు నమస్కారము), स्वस्तिदेवेभ्यः (దేవతలకు స్వాగతము) कारणं विना कार्यं न भवति. కారణములేక కార్యము కలుగదు. मित्रेण विना ग्रामं गतः (మిత్రుఁడులేకుండ గ్రామమునకు పోయెను.) अन्नाद्विना नरो न जीवति (అన్నము లేకుండ మనుష్యుఁడు బ్రతుకఁడు.)

ऋते అనునది పంచమీవిభక్తితో అన్వయించును.

ఉ. रामादृते न कोऽपि बन्धुरस्ति (రాముఁడు తప్ప ఎవఁడుగాని బంధువు లేఁడు).

ఈ క్రింద చెప్పఁబడినవి వాక్యరచనలో ఉపయోగించునవి:—

साधु - బాగుగా. साधूक्तं त्वया = నీచేత బాగుగా చెప్పఁబడినది.

स्वयम् - తానే. स्वयं कृतवान् = తానే చేసెను.

किम् - అను ప్రశ్నార్థక సర్వనామముయొక్క అన్ని విభక్తులకును चित्, चन, अपि చేర్చుటవలన 'ఏదో ఒక,' 'ఏదిగాని' అను అర్థమువచ్చు రూపము లేర్పడును.

ఉ. किंचित्, किंचन, किमपि = ఏదో ఒకటి ఇదిపుంలిఙ్గములో.

ప్ర.	कश्चित्	कश्चन	कोऽपि
ద్వి.	कञ्चित्	कंचन	कमपि
తృ.	केनचित्	केनचन	केनापि

ఇట్లే कति (ఎందరు) कदा (ఎప్పుడు) అనువానికి కూడ పైన చెప్పినవి చేర్చినయెడల कतिचित् (కొన్ని) 'ఒకానొకప్పుడు' లేక 'ఎప్పుడో ఒకప్పుడు' అను అర్థముగల कदाचित्, कदाचन, कदापि అనురూపము లేర్పడును.

పుం, నపుం.	స్త్రీ.
मदीय	मदीया - నాయొక్క, నాది
त्वदीय	त्वदीया - నీయొక్క, నీది
अस्मदीय	अस्मदीया - మాయొక్క, లేక మనయొక్క, మాది లేక మనది

युष्मदीय	युष्मदीया-మీయొక్క, మీది
तदीय - వానియొక్క, వానిది, దానియొక్క, దానిది, వారియొక్క, వారిది, వానియొక్క, వానిది ?	तदीया - ఆమెయొక్క, ఆమెది, వారియొక్క, వారిది వానియొక్క, వానిది ?

एतदीय एतदीया

(ఈమనుష్యునికిగాని, స్త్రీకిగాని, వస్తువునకుగాని సంబంధించిన.)

यदीय यदीया

(ఎవనికి, దేనికి, వేనికి, ఎవతెకు సంబంధించిన.)

स्व, स्वीय, स्वकीय स्वा, स्वीया, स्वकीया (స్వంత)

వీనిలో स्व శబ్దమును सर्व శబ్దమువలె చెప్పవలెను. తక్కిన వానిని పుంలిఙ్గములో अ కారాంతములవలెను స్త్రీలింగములో आ కారాంతములవలెను చెప్పవలెను.

तावत् = ఆ మాత్రము, అంత.

एतावत् = ఈ మాత్రము, ఇంత.

कियत् = ఏమాత్రము, ఎంత.	एतादृश = ఇట్టి.
तति = అన్ని	ईदृश = ,,
कति = ఎన్ని	यादृश = ఎట్టి.
तादृश = అట్టి	कीदृश = ,,

अन्योन्यम् = ఒకరితో నొకరు.

परस्परम् = తమలో తాము.

अन्योन्यप्रीतिः = ఒకరియం దొకరికి ప్రీతి

परस्परस्नेहः = తమలో తమకు స్నేహము.

सकृत् = ఒక్కసారి

द्विः = రెండుసార్లు

त्रिः = మూఁడుసార్లు

चतुः = నాలుగుసార్లు

पञ्चकृत्वः = ఐదుసార్లు మొ॥

एकधा = ఒకవిధముగా

द्विधा = రెండువిధములుగా

त्रिधा=మూఁడువిధములుగా

चतुर्धा = నాలుగువిధములుగా

पञ्चधा = అయిదు విధములుగా మొ॥

एकशः = ఒక్కటొక్కటిగా

द्विशः = రెండురెండుగా

त्रिशः = మూఁడు మూఁడుగా

त्रय (నపుం)
त्रितय (నపుం) } మూఁడు చేరినది.

चतुष्टय (నపుం)=నాలుగు చేరినది.

అధ్యాయము ౯.

ధాతువులు.

1. క్రియలు.

1. ఒకపని తెలుపునట్టి అర్థముగల పదమునకు క్రియ (verb) అనిపేరు. ఉ. स्फुरति (అదరును, అదరుచున్నది.)

2. स्फुरति అనుపదము ఏర్పడుటకు మూలము (base లేక root) అనఁగా ఆధారమైన రూపము स्फुर् (అదరు) అను

అనునది. वद् అనుదానిని 'ధాతువు' అందురు. 'ధాతువు' అనఁగా క్రియ ఏర్పడుటకు దానికి ఆధారమైన మొదటిరూపము. ఇట్లు वदामि (మాటాడుదును, మాటాడుచున్నాను), चरसि (నడతువు, నడచుచున్నావు) మొదలగునవి క్రియలు. వీనిమూలములగు वद्, चर् మొదలగునవి ధాతువులు.

3. క్రియలు రెండు విధములు. పరస్మైపదియని, ఆత్మనేపదియని. పరస్మైపది క్రియ తెలుపునట్టిపని పరుని అనఁగా మఱియొకనిని చెందును.

ఉ. गच्छति పోవును, పోవుచున్నాఁడు, పోవుచున్నది.

ఆత్మనేపది క్రియ తెలుపునట్టి పని ఆత్మను అనఁగా తన్ను (కర్తనే), చెందును.

ఉ. भजते పొందును, పొందుచున్నాడు, పొందుచున్నది. रामः गच्छति అన్నపుడు गच्छति అను క్రియయొక్క ఫలము రామునికే చెందును అనియర్థము కాదు. కాని रामः भजते అన్నపుడు भजते అను క్రియయొక్క ఫలము రామునికే (ఆత్మకే) చెందును అని అర్థమగును.

ఇట్లు రెంటికిని భేదము తెలిసికొనవలెను. వీనికి ఆధారమగు రూపములు అనఁగా गच्छ्, भज् అనునవి వరుసగా పరస్మైపది, ఆత్మనేపది ధాతువులని చెప్పఁబడును. ఆత్మనేపదార్థకములగు సంస్కృత ధాతువులకు తెనుఁగులో అర్థము చెప్పునపుడు తెనుఁగు ధాతువుకు 'కొను' వర్ణకము చేర్పఁబడును.

ఉ. वृणीते ఎన్నుకొనుచున్నాఁడు మొ॥

4. వీనిలో సకర్మకములు (Transitive) అకర్మకములు (Intransitive) కర్త్రర్థకములు (Active) కర్మార్థకములు (Passive) భావార్థకములు (Impersonal) అని భేదములు కలవు.

5. సకర్మకములకు కర్మ (object) ఉండును. అకర్మకములకు కర్మ ఉండదు. కర్త్రర్థకములు కర్త (Subject)ను చూపును. కర్మార్థకములు కర్మను చూపును. భావార్థకములు కర్తను చూపక క్రియయొక్క పనిని లేక స్థితిని మాత్రము తెలుపును. అకర్మక క్రియలు కర్మార్థకములో నున్నపుడు భావార్థకములనఁబడును.

ఉదా:—रामोऽश्वमारोहति - ఇట క్రియ కర్త్రర్థకము

रामेण फलं भुज्यते - ఇట క్రియ కర్మార్థకము

रामेण स्थीयते - ఇట క్రియ భావార్థకము

సంస్కృత క్రియల (Tenses)ను క్రియజరుగునట్టి రీతి (mood) ని తెలుపుటకు పది విధములుకలవు. వీనికి (దశ=పది) 'ల' కారములని పేరు. ఇవి లట్, లిట్, లుట్, లృట్, లేట్, లోట్, లఙ్, లిఙ్, లుఙ్, లృఙ్ అనునవి. వీనిలో లేట్ అనునది ఇప్పుడు వాడుకలో లేదు. మిగిలిన తొమ్మిది మాత్రమే వాడుకలో ఉన్నవి. క్రియ తెలుపు కాలముల్లు లట్, లిట్, లుట్, లృట్, లోట్, లఙ్, లిఙ్, లుఙ్, లృఙ్ అనునవి.

క్రియ తెలుపు రీతులు (moods) మూఁడు:— ఇవి (1) సంగతిని తెలుపురీతి (Indicative mood).

లట్ మొదలు లృఙ్ వఱకునుగల కాలములన్నియు సంగతిని తెలుపునవి, అనగా Indicative mood లో ఉండునవి.

(2) లిఙ్ అనునది విధి, ఏర్పాటు, పిలుపు, కోరిక, విచారణ, ప్రార్థనలను తెలుపును. ఇది ఆశీర్వాదమును కూడ తెలుపును. కొందరు దీనినే Precative లేక Benedictive mood అందురు. ఇది తెనుఁగులో ఆశీరర్థకమునకు సరిపోలును. దీనిని ఆంగ్లపరిభాషలో Potential లేక Optative mood అందురు.

(3) ఆజ్ఞ, ప్రార్థన, ఆశీర్వాదములను తెలుపుటకు లోట్ అనునదివచ్చును. దీనిని తెనుఁగులో ప్రార్థనాద్యర్థకమందురు. ఆంగ్లమునందు దీనికి Imperative mood అనిపేరు.

కాలములలో లట్ అనునది తెనుఁగులో వర్తమాన కాలము Present Tense లేక Present Indefinite Tense కుఁగాని తద్ధర్మార్థకమునకుగాని సమానమగును. వదతి (Present Tense లేక Pr. Indef. Tense) అను దానికి తెనుఁగు వాడుకలో 'మాటాడును' మాటాడుచున్నాఁడు, మాటాడుచున్నది అని అర్థమగును.

లఙ్, లిట్, లుఙ్ భూతకాలము (Past Tense) ను తెలుపును. వీనిలో లఙ్ (Imperfect Tense) అనునది ఈదినమునకు ముందు జరిగిన (కర్తకు తెలిసిన) పనిని తెలుపుటకును లిట్ (Perfect) అనునది ఈదినమునకుముందు జరిగిన (కర్త చూడని) పనిని తెలుపుటకును వచ్చును. ఈరెండును తెలి

చుగా చాలకాలమునకు ముందు జరిగిన పనులను తెలుపుటకు ఉపయోగింపఁబడును. लुङ् (Aorist) అనునది సామాన్యముగా గతకాలములో పూర్తి అయినపనులను గాని ఈదినము జరిగినపనులనుగాని తెలుపును. ఇది ఇంగ్లీషులో Present Perfect Tense కు సమానమగును.

(3) लुट् (1st Future) అనునది ఈదినమునకు తర్వాత కొలఁదికాలములో జరుగఁబోవు పనులను తెలుపును. ఇది Simple Future కు సమానము. ఇది భవిష్యత్కాలములలో ఒకవిధము.

(4) लृट् (2nd Future) అనునది దూరస్థ భవిష్యత్కాలమును తెలుపును. అనఁగా చాలకాలమునకు పిమ్మట జరుగఁబోవుపనులను తెలుపును.

(5) लृङ् (Conditional Future లేక Conditional Tense) ఇది ఒకపని జరిగియుండినయెడల మఱియొకపని జరిగియుండును అనునిబంధన (condition) ను తెలుపుటకు लिङ् రాఁదగిన చోట ప్రయోగింపఁబడును. అనఁగా క్రియ తెలుపు పని వేఱొకపని జరుగకున్న పూర్తియగుట సందేహమని తెలుపుటకువచ్చును.

ఉ. सुवृष्टिः चेत् अभविष्यत् सुभिक्षम् अभविष्यत् =మంచి వర్షము కురిసియుండిన యెడల అన్నము పుష్కలము అయి ఉండును. सुवृष्टिः = మంచివర్షము अभविष्यत्=అయి ఉండును.

ఇట క్రియ వర్షము లేకున్న సుభిక్షము సందేహమని తెలుపు చున్నది.

ఈ కాలము ఆంగ్లమున క్రియాఫలము సందేహాస్పద మని తెలుపుటకు would have, should have మొదలగు సహాయ క్రియలవలన ఏర్పడు క్రియల కాలమువంటివి.

ఉ. "I would have come if he had gone." వాఁడుపోయి ఉండినయెడల నేనువచ్చియుందును మొ॥

ధాతువులు.

సంస్కృత ధాతువులు పది తరగతులుగా భాగింపబడియున్నవి.

6. వీనికి వికరణులు (Conjugations) అని పేరు. ఇవి వరుసగా भू, अद्, हु, दिव्, सु, तुद्, रुध्, तन्, क्री, चुर् ధాతువులు అనునవి. भू అనునది మొదటివికరణి (1st Conjugation). ఇవి మరల రెండుభాగములు చేయఁబడినవి. 1, 4, 6, 10 వికరణులు మొదటిభాగములోను తక్కినవి రెండవభాగములోను చేరును.

7. తెనుఁగులోవలెనే సంస్కృత క్రియలకుకూడ మూఁడు పురుషములు (Persons) కలవు. ప్రథమ పురుషము (1st Person), మధ్యమపురుషము (2rd Person), ఉత్తమ పురుషము (3rd Person) అని కాని ఒక్కొక్క పురుషమునకు ఏకవచనము (Singular), ద్వివచనము (Dual), బహువచనము (Plural) అని మూఁడు వచనములు (Numbers) కలవు.

(1) సంస్కృతములో ప్రథమపురుషము ఆంగ్లములో ఉత్తమపురుషము (Third person) అగును. ఏకవచనము ఒక వస్తువును, ద్వివచనము రెండింటిని, బహువచనము పెక్కింటిని తెలుపును.

(2) ప్రథమపురుషములో ఏకవచనమునందు క్రియకు 'వాఁడు', 'ఆమె,' 'అది' అనునవియు, ద్వివచనమునందు 'వారు ఇద్దఱు,' 'అవి రెండు' అనునవియును, బహువచనమునందు 'వారు, అవి' అనునవియును కర్త లగును. మధ్యమపురుషములో ఏకవచనమునందు 'నీవు'ను, ద్వివచనమునందు 'మీరు ఇద్దఱు'ను, బహువచనమునందు 'మీరు'ను కర్తలగును. ఉత్తమపురుషమునందు ఏకవచనములో 'నేను' ను, ద్వివచనములో 'మేము ఇద్దఱము లేక మనము ఇద్దఱము'ను, బహువచనములో 'మేము లేక మనము'ను కర్తలగును.

కాలభేదములు (Tenses).

కాలభేదముల (Tenses) ను తెలుపునట్టి క్రియా రూపములేర్పడుటకు కొన్ని పనులు చేయవలెను. అవి యేవనఁగా :—

(1) మనము తీసికొను ధాతువు పరస్మైపద ధాతువా ఆత్మనేపద ధాతువా అని చూడవలెను.

(2) ధాతువు మొదటి రూపమునకు గుణవృద్ధులవలనఁ గాని వేఱువిధముగాఁగాని కలుగునట్టి మార్పులను తెలిసికొనవలెను. వీనికి వికరణి గుర్తుల (Conjugational Signs) ను కనుఁగొనవలెను. ఏ కాలమును తెలుపఁగోరుదుమో ఆ కాల

ములో మూఁడు పురుషములయందును (ఏకవచన, ద్వివచన, బహువచనములయందు) చేర్చవలసిన ప్రత్యయములను అనఁగా తుదను చేర్చవలసిన వర్ణములను వికరణి గుర్తుతో చేర్చవలెను. పరస్మైపద ధాతువులకు పరస్మైపద ప్రత్యయములను ఆత్మనేపద ధాతువులకు ఆత్మనేపద ప్రత్యయములను చేర్చవలెను. ఇట్లు చేయుటవలన కాలమును తెలుపునట్టి రూపము ఏర్పడును. కాలభేదములు తెలుపునప్పుడు క్రియలలో అచ్చటచ్చట కొన్ని మార్పులు చేయవలసివచ్చును. వానిని ఉదాహరణములవలన తెలియనగును.

ఈ గ్రంథమునందు మొదటిభాగములో చేరిన ధాతువులకు, అనఁగా 1,4,6,10 వికరణుల ధాతువులకు మాత్రము నాలుగు కాలములయందు రూపములు చూపఁబడును.

(1) 1,4,6,10 వికరణులకు వరుసగా अ, य, अ, अय అనునవి వికరణి గుర్తులు.

भू (అగు) అను ఒక ధాతువును తీసికొందము. ఇది 1-వ వికరణిలో చేరిన పరస్మైపద ధాతువు. ఇందలి ऊ గుణము వచ్చుటవలన ओ అగుటచేత దీనికి भो అను రెండవరూపము వచ్చును. ఈ రూపమునకు अ అను వికరణి గుర్తు చేరఁగా भो+अ=भव అగును.

(2) పరస్మైపద ధాతువులకు వర్తమానకాలము (लट्= Present లేక Present Indefinite Tense) లో,

	ఏ	ద్వి	బ
ప్ర.	ति	तः	अन्ति
మ.	सि	थः	थ
ఉ.	मि	वः	मः

అను ప్రత్యయములు చేర్చఁబడును. ఇట్లు भू ధాతువుకు लट् (వర్తమానకాలము).

	ఏ	ద్వి	బ
ప్ర.	भवति	भवतः	भवन्ति
మ.	भवसि	भवथः	भवथ
ఉ.	भवामि	भवावः	भवामः

అని ఏర్పడును. ఇట भव అనుదానికి अन्ति అను ప్రత్యయము చేరునప్పుడు ముందుండు अ కారమునకు లోపము కలుగును. मि, वः मः లకు ముందుండు अ కారమునకు దీర్ఘము వచ్చును.

కాఁబట్టి, भव + अन्ति = भवन्ति

भव + मि = भवामि

भव + वः = भवावः

भव + मः = भवामः

నాల్గవ వికరణిలో य అనునదియు 6-వ వికరణిలో अ అనునదియు ప్రత్యయములు చేరుటకుముందు ధాతువుతో చేర్చఁబడును.

ఈ వికరణులలో ధాతువునందలి అచ్చుకు గుణము వచ్చుటవలన రూపము మారదు.

नश् (నశించు) పరస్మై. 4-వ వికరణి.

లట్ (వర్తమానకాలము).

नश्+य=नश्य-దీనికి ప్రత్యయములు చేరఁగా,

	ఏ	ద్వి	బ
ప్ర.	नश्यति	नश्यतः	नश्यन्ति
మ.	—सि	—थः	—थ
ఉ.	नश्यामि	नश्यावः	नश्यामः

అగును.

विश् (ప్రవేశించు) పరస్మై, 6-వ వికరణి.

లట్ (వర్తమానకాలము).

विश् + अ = विश—ప్రత్యయములు చేరఁగా,

	ఏ	ద్వి	బ.
ప్ర.	विशति	विशतः	विशन्ति
మ.	—सि	—थः	—थ
ఉ.	विशामि	विशावः	विशामः

అని అగును.

गण् (లెక్కించు) పరస్మై, 10-వ వికరణి.

गण्+अय=गणय—ప్రత్యయములు చేరఁగా,

లట్ (వర్తమానకాలము).

	ఏ	ద్వి	బ
ప్ర.	गणयति	गणयतः	गणयन्ति
మ.	—सि	—थः	—थ
ఉ.	गणयामि	गणयावः	गणयामः

ఈ వికరణి ధాతువులలో తుది అచ్చులకును కడపటి వర్ణమునకు ముందుండు అ కారమునకును పెక్కుచోట్ల వృద్ధి వచ్చుటచేతను, కడపటి వర్ణమునకు ముందుండు హ్రస్వమునకు కొన్నిచోట్ల గుణము వచ్చుటచేతను అయ చేరుటకుముందు మారురూపము వచ్చును.

ఉదా:—क्षल्, क्षाल् (కడుగుకొను), పరస్మై, 10-వ వికరణి- क्षाल्+अय=क्षालय.

లట్ (వర్తమానకాలము).

	ఏ	ద్వి	బ
ప్ర.	क्षालयति	क्षालयतः	क्षालयन्ति
మ.	—सि	—थः	—थ
ఉ.	क्षालयामि	क्षालयावः	क्षालयामः

चुर्, चोर् (దొంగిలించు), పరస్మై 10-వ వికరణి-चोर्+अय = चोरय.

లట్ (వర్తమానకాలము).

	ఏ	ద్వి	బ
ప్ర.	चोरयति	चोरयतः	चोरयन्ति
మ.	—सि	—थः	—थ
ఉ.	चोरयामि	चोरयावः	चोरयामः

ఆత్మనేపద ప్రత్యయములు.

లట్ (వర్తమానకాలము).

	ఏ	ద్వి	బ
ప్ర.	ते	इते	अन्ते
మ.	से	इथे	ध्वे
ఉ.	इ	वहे	महे

పరస్మైపదములోవలెనే अन्ते కు ముందుండు అ కారము లోపించును. ఉత్తమ పురుషములో वहे, महे లకు ముందు అ కారము దీర్ఘమగును.

భాష్ (చెప్పుకొను) ఆత్మనే, 1-వ వికరణి.

లట్ (వర్తమానకాలము).

	ఏ	ద్వి	బ
ప్ర.	भाषते	भाषेते	भाषन्ते
మ.	—से	—थे	—ध्वे
ఉ.	भाषे	भाषावहे	भाषामहे

भाष + इते = भाषेते, भाष + अन्ते = भाषन्ते

भाष + वहे = भाषावहे, भाष + महे = भाषामहे.

యుధ్ (యుద్ధముచేయు), ఆత్మనే, 4-వ వికరణి.

లట్ (వర్తమానకాలము).

	ఏ	ద్వి	బ
ప్ర.	युध्यते	युध्येते	युध्यन्ते
మ.	—से	—थे	—ध्वे
ఉ.	युध्ये	युध्यावहे	युध्यामहे

विद्, विन्द् (పొందు), ఆత్మనే, 6-వ వికరణి.

लट् (వర్తమానకాలము).

	ఏ	ద్వి	బ
ప్ర.	विन्दते	विन्देते	विन्दन्ते
మ.	—से	—थे	—ध्वे
ఉ.	विन्दे	विन्दावहे	विन्दामहे

ఈ వికరణిలో ధాతువు తుదనుండు హ్రస్వ ऋ కారము रि గా మారును.

ఉదా:—मृ (చచ్చు) ఆత్మనే, 6-వ వికరణి, म्रियृ అగును. దీనికి వికరణి గుర్తు अ చేర్చిన म्रिय అగును. ఇట్లు దీనికి.

लट् (వర్తమానకాలము).

	ఏ	ద్వి	బ
ప్ర.	म्रियते	म्रियेते	म्रियन्ते
మ.	—से	—थे	—ध्वे
ఉ.	म्रिये	म्रियावहे	म्रियामहे

मृग् (వెదకు) ఆత్మనే, 10-వ వికరణి.

लट् (వర్తమానకాలము).

	ఏ	ద్వి	బ
ప్ర.	मृगयते	मृगयेते	मृगयन्ते
మ.	—से	—थे	—ध्वे
ఉ.	मृगये	मृगयावहे	मृगयामहे

దీనియందలి ऋ కారమునకు గుణము రాదు.

కర్మార్థకరూపములు, అకర్తృకరూపములు.

(1) ఇవి ఏర్పడుటకు ధాతువునకు य కారమును ఆత్మనే పద ప్రత్యయములును చేర్పవలెను.

ఉ. गम् – गम् + य + ते = गम्यते ;

त्यज् – त्यज् + य + ते = त्यज्यते ;

తక్కినవి गम्येते, गम्यन्ते ; त्यज्येते, त्यज्यन्ते మొ॥

(2) సంయుక్త హల్లు ముందు లేని ऋ కారము ధాతువు తుదను ఉన్నయెడల దానికి బదులు रि వచ్చును.

ఉదా :—कृ అనునది क्रि అగును. क्रि+य+ते=क्रियते ఇట్లు क्रियेते, क्रियन्ते మొ॥ ఏర్పడును.

(3) ధాతువు చివరనుండు इ, उ లకు य కారమునకు ముందు దీర్ఘము వచ్చును.

ఉదా :—जि+य+ते=जीयते (జయింపఁబడును.)

(4) కర్త్రర్థకము (Active voice) లో నుండు 10-వ వికరణి ధాతువులు వానియందలి అచ్చులకు గుణవృద్ధులవలన మార్పు కలిగినను కర్మార్థకము (Passive voice) లో పై విధముగానే ఉండును.

ఉదా :—चुर् (Active voice) चोर्यते (Passive voice) (దొంగిలించఁబడును).

లఙ్

దీనినే Imperfect Tense అనియు 1st Preterite అనియు చెప్పుదురు. ఇది భూతకాలములలో మొదటిది. ఇది కొంతకాలమునకు ముందు జరిగిన పనులను తెలుపుటకు వచ్చును. దీనికి పరస్మైపద ప్రత్యయములు:—

	ఏ	ద్వి	బ
ప్ర.	त्	ताम्	अन्
మ.	स्	तम्	त
ఉ.	अम्	व	म

ఈ కాలము వేర్పడుటకు మొదట ధాతువునకు ముందు अ కారము పెట్టవలెను. పిమ్మట వికరణి గుర్తులను ప్రత్యయములను చేర్చవలెను. अम् అను ప్రత్యయము చేరినప్పుడు దానికి ముందుండు अ కారమునకు లోపము కలుగును.

లఙ్ (Imperfect లేక 1st Preterite.)

भू (भव्)=అగు-పరస్మై, 1-వ వికరణి.

	ఏ	ద్వి	బ
ప్ర.	अभवत्	अभवताम्	अभवन्
మ.	—:	—तम्	—त
ఉ.	अभवम्	अभवाव	अभवाम

ఉత్తమపురుషములో व కార म కారములకు ముందు अ కారము దీర్ఘమగును.

पुष् (పోషించు), పరస్మై, 4-వ వికరణి.

లఙ్ (Imperfect లేక 1st Preterite.)

	ఏ	ద్వి	బ
ప్ర.	अपुष्यत्	अपुष्यताम्	अपुष्यन्
మ.	—ः	—तम्	—त
ఉ.	अपुष्यम्	—ष्याव	—ष्याम

स्पृश् (తాకు) పరస్మై, 6-వ వికరణి.

లఙ్ (Imp. లేక 1st Pre.)

	ఏ	ద్వి	బ
ప్ర.	अस्पृशत्	अस्पृशताम्	अस्पृशन्
మ.	अस्पृशः	अस्पृशतम्	अस्पृशत
ఉ.	अस्पृशम्	अस्पृशाव	अस्पृशाम

गण् (లెక్కించు), పరస్మై, 10-వ వికరణి.

లఙ్ (Imp. లేక 1st Pre.)

	ఏ	ద్వి	బ
ప్ర.	अगणयत्	अगणयाताम्	अगणयन्
మ.	—ः	—तम्	—त
ఉ.	—म्	—याव	—याम

లఙ్ (Imp. లేక 1st Pre.)

ఆత్మనేపద ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	त	इताम्	अन्त
మ.	थाः	इथाम्	ध्वम्
ఉ.	इ	वहि	महि

అచ్చులు మొదటనుండు ధాతువులకు अ కారమునకు బదులు आ కారము ఆగమముగా వచ్చును. ఇది దానికి పరమైన इ, ई లతో చేరి ऐ గాను, उ ऊ లతో చేరి औ గాను మారును. ऋ తో చేరినపుడు आर् ఆగును.

ఉదా:—ऋज् (సంపాదించుట), ఆత్మనే 1-వ వికరణి. आ+ऋज्+अ+त=आर्जत=సంపాదించెను.

ईक्ष् (చూచు), ఆత్మనే, 1-వ వికరణి.

आ + ईक्ष् + अ+त = ऐक्षत.

లఙ్ (Imp. లేక 1st Pre.)

	ఏ	ద్వి	బ
ప్ర.	ऐक्षत	ऐक्षेताम्	ऐक्षन्त
మ.	—थाः	—थाम्	—ध्वम्
ఉ.	ऐक्षे	ऐक्षावहि	ऐक्षामहि

జన్ (జా), పుట్టు, ఆత్మనే, 4-వ వికరణి.

లఙ్ (Imp. లేక 1st Pre.)

	ఏ	ద్వి	బ
ప్ర.	अजायत	अजायेताम्	अजायन्त
మ.	—थाः	—थाम्	—ध्वम्
ఉ.	अजाये	अजायावहि	अजायामहि

లజ్జ్ (సిగ్గుపడు), ఆత్మనే, 6-వ వికరణి.

లఙ్ ((Imp. లేక 1st Pre.)

	ఏ	ద్వి	బ
ప్ర.	अलज्जत	अलज्जेताम्	अलज्जन्त
మ.	—थाः	—थाम्	—ध्वम्
ఉ.	अलज्जे	अलज्जावहि	अलज्जामहि

भूष् (అలంకరించు), ఆత్మనే, 10-వ వికరణి.

లఙ్ (Imp. లేక 1st Pre.)

	ఏ	ద్వి	బ
ప్ర.	अभूषयत	अभूषयेताम्	अभूषयन्त
మ.	—थाः	—थाम्	—ध्वम्
ఉ.	अभूषये	अभूषयावहि	अभूषयामहि

లొట్ (ప్రార్థనాద్యర్థకము)

Imperative Mood.

పరస్మైపద ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	तु	ताम्	अन्तु
మ.	లేదు	तम्	त
ఉ.	आनि	आव	आम

ఈ 'ల'కారమునందు ప్రత్యయములకు ముందు వికరణి గుర్తులను చేర్పవలెను.

यज् (పూజించు), పరస్మై, 1-వ వికరణి.

లొట్ (ప్రార్థనాద్యర్థకము.)

	ఏ	ద్వి	బ
ప్ర.	यजतु	यजताम्	यजन्तु
మ.	यज	यजतम्	यजत
ఉ.	यजानि	यजाव	यजाम

तुष् (సంతోషించు), పరస్మై, 4-వ వికరణి.

లొట్ (ప్రార్థనాద్యర్థకము.)

	ఏ	ద్వి	బ
ప్ర.	तुष्यतु	तुष्यताम्	तुष्यन्तु
మ.	तुष्य	—तम्	—त
ఉ.	तुष्यानि	तुष्याव	तुष्याम

దిశ్ (చూపు), పరస్మై, 6-వ వికరణి.

లోట్ (ప్రార్థనాద్యర్థకము.)

	ఏ	ద్వి	బ
ప్ర.	दिशतु	दिशताम्	दिशन्तु
మ.	दिश	—तम्	—त
ఉ.	दिशानि	दिशाव	दिशाम

गण् (లెక్కించు), పరస్మై, 10-వ వికరణి.

లోట్ (ప్రార్థనాద్యర్థకము.)

	ఏ	ద్వి	బ
ప్ర.	गणयतु	गणयताम्	गणयन्तु
మ.	गणय	—तम्	—त
ఉ.	गणयानि	गणयाव	गणयाम

లోట్ లో పరస్మైపద ధాతువులకు ప్రథమమధ్యమ పురుషైకవచనములలో तात् అను ప్రత్యయము చేరిన రూపము వైకల్పికము.

ఉదా:—यजतु, यजतात्; यज, यजतात्; गणयतु, गणयतात्; गणय, गणयतात्.

లోట్

ఆత్మనేపద ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	ताम्	इताम्	अन्ताम्
మ.	स्व	इथाम्	ध्वम्
ఉ.	ऐ	आवहै	आमहै

ईक्ष् (చూచు), ఆత్మనే, 1-వ వికరణి.

లోట్

	ఏ	ద్వి	బ
ప్ర.	ईक्षताम्	ईक्षेताम्	ईक्षन्ताम्
మ.	ईक्षस्व	ईक्षेथाम्	ईक्षध्वम्
ఉ.	ईक्षै	ईक्षावहै	ईक्षामहै

युध् (యుద్ధముచేయు), ఆత్మనే, 4-వ వికరణి.

లోట్

	ఏ	ద్వి	బ
ప్ర.	युध्यताम्	युध्येताम्	युध्यन्ताम्
మ.	युध्यस्व	युध्येथाम्	युध्यध्वम्
ఉ.	युध्यै	युध्यावहै	युध्यामहै

विद्, विन्द् (పొందు), ఆత్మనే, 6-వ వికరణి.

లోట్

	ఏ	ద్వి	బ
ప్ర.	विन्दताम्	विन्देताम्	विन्दन्ताम्
మ.	विन्दस्व	विन्देथाम्	विन्दध्वम्
ఉ.	विन्दै	विन्दावहै	विन्दामहै

मृग् (వెదకు), ఆత్మనే, 10-వ వికరణి.

లోట్

	ఏ	ద్వి	బ
ప్ర.	मृगयताम्	मृगयेताम्	मृगयन्ताम्
మ.	मृगयस्व	मृगयेथाम्	मृगयध्वम्
ఉ.	मृगयै	मृगयावहै	मृगयामहै

లిఙ్ (ఆశీరాద్యర్థకము.)

Potential లేక Optative Mood.

పరస్మైపద ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	ईत्	ईताम्	ईयुः
మ.	ईः	ईतम्	ईत
ఉ.	ईयम्	ईव	ईम

जीव् (బ్రతుకు), పరస్మై, 1-వ వికరణి.

లిఙ్ (ఆశీరాద్యర్థకము.)

Potential లేక Optiative Mood.

దీనిలో ప్రత్యయములకు ముందు వికరణి గుర్తుల చేర్చవలెను.

	ఏ	ద్వి	బ
ప్ర.	जीवेत्	जीवेताम्	जीवेयुः
మ.	जीवेः	जीवेतम्	जीवेत
ఉ.	जीवेयम्	जीवेव	जीवेम

नृत् (ఆడు), పరస్మై, 4-వ వికరణి.

	ఏ	ద్వి	బ
ప్ర.	नृत्येत्	नृत्येताम्	नृत्येयुः
మ.	नृत्येः	नृत्येतम्	नृत्येत
ఉ.	नृत्येयम्	नृत्येव	नृत्येम

प्रच्छ्, पृच्छ् (అడుగు), పరస్మై, 6-వ వికరణి.

	ఏ	ద్వి	బ
ప్ర.	पृच्छेत्	पृच्छेताम्	पृच्छेयुः
మ.	पृच्छेः	पृच्छेतम्	पृच्छेत
ఉ.	पृच्छेयम्	पृच्छेव	पृच्छेम

पूज् (పూజించు), పరస్మై, 10-వ వికరణి.

	ఏ	ద్వి	బ
ప్ర.	पूजयेत्	पूजयेताम्	पूजयेयुः
మ.	पूजयेः	पूजयेतम्	पूजयेत
ఉ.	पूजयेयम्	पूजयेव	पूजयेम

लिङ्

ఆత్మనేపద ప్రత్యయములు.

	ఏ	ద్వి	బ
ప్ర.	ईत	ईयाताम्	ईरन्
మ.	ईथाः	ईयाथाम्	ईध्वम्
ఉ.	ईय	ईवहि	ईमहि

वन्द् (నమస్కరించు), ఆత్మనే, 1-వ వికరణి.

	ఏ	ద్వి	బ
ప్ర.	वन्देत	वन्देयाताम्	वन्देरन्
మ.	वन्देथाः	वन्देयाथाम्	वन्देध्वम्
ఉ.	वन्देय	वन्देवहि	वन्देमहि

जन् (जा) పుట్టు, ఆత్మనే, 4-వ వికరణి.

	ఏ	ద్వి	బ
ప్ర.	जायेत	जायेयाताम्	जायेरन्
మ.	जायेथाः	जायेयाथाम्	जायेध्वम्
ఉ.	जायेय	जायेवहि	जायेमहि

विन्द् (పొందు), ఆత్మనే, 6-వ వికరణి.

	ఏ	ద్వి	బ
ప్ర.	विन्देत	विन्देयाताम्	विन्देरन्
మ.	विन्देथाः	विन्देयाथाम्	विन्देध्वम्
ఉ.	विन्देय	विन्देवहि	विन्देमहि

अव + धीर् = अवधीर् (నిర్లక్ష్యముచేయు),
ఆత్మనే, 10-వ వికరణి.

	ఏ	ద్వి	బ
ప్ర.	अवधीरयेत	अवधीरयेयाताम्	अवधीरयेरन्
మ.	अवधीरयेथाः	अवधीरयेयाथाम्	अवधीरयेध्वम्
ఉ.	अवधीरयेय	अवधीरयेवहि	अवधीरयेमहि

ఇచట ఒకటే వికరణిలోని ధాతువులకు పరస్మైపదరూపములయందును, ఆత్మనేపదరూపములయందును గల భేదమును తెలుపుటకు 1-వ వికరణిలోని రెండుధాతువులకు అన్ని 'ల'కారములును చూపబడును.

भू (भव्), పరస్మై, 1-వ వికరణి.

लट् (Pr. లేక Pr. Indef. Tense).

	ఏ	ద్వి	బ
ప్ర.	भवति	भवतः	भवन्ति
మ.	भवसि	भवथः	भवथ
ఉ.	भवामि	भवावः	भवामः

लिट् (2nd Preterite లేక Perfect Tense).

	ఏ	ద్వి	బ
ప్ర.	वभूव	वभूवतुः	वभूवुः
మ.	वभूविथ	वभूवथुः	वभूव
ఉ.	वभूव	वभूविव	वभूविम

लुट् (1st Future).

	ఏ	ద్వి	బ
ప్ర.	भविता	भवितारौ	भवितारः
మ.	भवितासि	भवितास्थः	भवितास्थ
ఉ.	भवितास्मि	भवितास्वः	भवितास्मः

लृट् (2nd Future).

	ఏ	ద్వి	బ
ప్ర.	भविष्यति	भविष्यतः	भविष्यन्ति
మ.	भविष्यसि	भविष्यथः	भविष्यथ
ఉ.	भविष्यामि	भविष्यावः	भविष्यामः

లోట్ (Imperative Mood).

	ఏ	ద్వి	బ
ప్ర.	भवतु भवतात्	भवताम्	भवन्तु
మ.	भव भवतात्	भवतम्	भवत
ఉ.	भवानि	भवाव	भवाम

లఙ్ (Imperfect లేక 1st Preterite.)

	ఏ	ద్వి	బ
ప్ర.	अभवत्	अभवताम्	अभवन्
మ.	अभवः	अभवतम्	अभवत
ఉ.	अभवम्	अभवाव	अभवाम

విధి మొ॥ యందు.

లిఙ్ (Potential Mood).

	ఏ	ద్వి	బ
ప్ర.	भवेत्	भवेताम्	भवेयुः
మ.	भवेः	भवेतम्	भवेत
ఉ.	भवेयम्	भवेव	भवेम

ఆశీర్వాదమునందు.

లిఙ్ (Optative Mood).

	ఏ	ద్వి	బ
ప్ర.	भूयात्	भूयास्ताम्	भूयासुः
మ.	भूयाः	भूयास्तम्	भूयास्त
ఉ.	भूयासम्	भूयास्व	भूयास्म

लुङ् (3rd Preterite లేక Aorist).

	ఏ	ద్వి	బ
ప్ర.	अभूत्	अभूताम्	अभूवन्
మ.	अभूः	अभूतम्	अभूत
ఉ.	अभूवम्	अभूव	अभूम

लृङ् (Conditional Future).

	ఏ	ద్వి	బ
ప్ర.	अभविष्यत्	अभविष्यताम्	अभविष्यन्
మ.	अभविष्यः	अभविष्यतम्	अभविष्यत
ఉ.	अभविष्यम्	अभविष्याव	अभविष्याम

एधू (వృద్ధియందు), ఆత్మనే, 1-వ వికరణి.

लट् (Pres. లేక Pr. Indef. Tense).

	ఏ	ద్వి	బ
ప్ర.	एधते	एधेते	एधन्ते
మ.	एधसे	एधेथे	एधध्वे
ఉ.	एधे	एधावहे	एधामहे

लिट् (Perfect లేక 2nd Preterite).

		ఏ	ద్వి	బ
(1)	ప్ర.	एधाञ्चक्रे	एधाञ्चक्राते	एधाञ्चक्रिरे
	మ.	एधाञ्चकृषे	एधाञ्चक्राथे	एधाञ्चकृढ्वे
	ఉ.	एधाञ्चक्रे	एधाञ्चकृवहे	एधाञ्चकृमहे

(2)	ప్ర.	एधाम्बभूव	एधाम्बभूवतुः	एधाम्बभूवुः
	మ.	एधाम्बभूविथ	एधाम्बभूवथुः	एधाम्बभूव
	ఉ.	एधाम्बभूव	एधाम्बभूविव	एधाम्बभूविम
(3)	ప్ర.	एधामास	एधामासतुः	एधामासुः
	మ.	एधामासिथ	एधामासथुः	एधामास
	ఉ.	एधामास	एधामासिव	एधामासिम

लुट् (1st Future).

	ఏ	ద్వి	బ
ప్ర.	एधिता	एधितारौ	एधितारः
మ.	एधितासे	एधितासाथे	एधिताध्वे
ఉ.	एधिताहे	एधितास्वहे	एधितास्महे

लृट् (2nd Future).

	ఏ	ద్వి	బ
ప్ర.	एधिष्यते	एधिष्येते	एधिष्यन्ते
మ.	एधिष्यसे	एधिष्येथे	एधिष्यध्वे
ఉ.	एधिष्ये	एधिष्यावहे	एधिष्यामहे

लोट् (Imperative Mood).

	ఏ	ద్వి	బ
ప్ర.	एधताम्	एधेताम्	एधन्ताम्
మ.	एधस्व	एधेथाम्	एधध्वम्
ఉ.	एधै	एधावहै	एधामहै

లఙ్ (Imperfect లేక 1st Preterite).

	ఏ	ద్వి	బ
ప్ర.	ऐधत	ऐधेताम्	ऐधन्त
మ.	ऐधथाः	ऐधेथाम्	ऐधध्वम्
ఉ.	ऐधे	ऐधावहि	ऐधामहि

విధ్యాదులయందు.

లిఙ్ (Potential Mood).

	ఏ	ద్వి	బ
ప్ర.	एधेत	एधेयाताम्	एधेरन्
మ.	एधेथाः	एधेयाथाम्	एधेध्वम्
ఉ.	एधेय	एधेवहि	एधेमहि

ఆశీర్వాదమునందు.

లిఙ్ (Optative mood).

	ఏ	ద్వి	బ
ప్ర.	एधिषीष्ट	एधिषीयास्ताम्	एधिषीरन्
మ.	एधिषीष्ठाः	एधिषीयास्थाम्	एधिषीध्वम्
ఉ.	एधिषीय	एधिषीवहि	एधिषीमहि

లుఙ్ (3rd Pre. లేక Aorist).

	ఏ	ద్వి	బ
ప్ర.	ऐधिष्ट	ऐधिषाताम्	ऐधिषत
మ.	ऐधिष्ठाः	ऐधिषाथाम्	ऐधिढ्वम् / ऐधिध्वम्
ఉ.	ऐधिषि	ऐधिष्वहि	ऐधिष्महि

लृङ् (Conditional Future).

	ఏ	ద్వి	బ
ప్ర.	ऐधिष्यत	ऐधिष्येताम्	ऐधिष्यन्त
మ.	ऐधिष्यथाः	ऐधिष्येथाम्	ऐधिष्यध्वम्
ఉ.	ऐधिष्ये	ऐधिष्यावहि	ऐधिष्यामहि

II

ఈ క్రియలకు సంబంధించిన కొన్ని విషయములు జ్ఞప్తి యందుంచుకొనదగినవి:—

(1) గత్యర్థకములగు (పోవుట అర్థమగు) క్రియలతో వచ్చునట్టి స్థలమును తెలుపునామవాచకము ద్వితీయావిభక్తి లోఁగాని, చతుర్థీవిభక్తిలోఁగాని ఉండవలెను.

ఉ. रामः ग्रामं गच्छति = రాముఁడు గ్రామమునకు పోవుచున్నాఁడు; दूतः नगराय प्रस्थितः - దూత నగరమునకు బయలుదేరెను.

(2) క్రోధము, ఈర్ష్య, ద్రోహము, అసూయ అను గుణములను తెలుపుక్రియలు వానికి సంబంధించిన మనుష్యునిఁ గాని వస్తువునుగాని చూపు నామవాచకముయొక్క చతుర్థీ విభక్తితో అన్వయించును.

ఉ. नीचाः गुरवे द्रुह्यन्ति-నీచులు గురువునకు ద్రోహము చేయుదురు. नृपः दुष्टाय कुप्यति - రాజు దుష్టునిమీఁద కోపపడును. स्पृह् (కోరు, అపేక్షించు) అను ధాతువుకు సంబం

ధించిన వస్తువును తెలుపు నామవాచకముకూడ చతుర్థీవిభ క్తిలో ఉండవలెను.

ఉ. बालः फलेभ्यः स्पृहयति - బాలుఁడు పండ్లను కోరు చున్నాఁడు.

(3) नी (తీసికొనిపోవు), प्रच्छ् (అడుగు) याच् (యాచించు) అను ధాతువులు ద్వికర్మకములు, అనఁగా వీనికి రెండేసి కర్మలు వచ్చును.

ఉ. गोपः धेनूः ग्रामं नयति - గొల్లవాఁడు ఆవులను గ్రామమునకు తీసికొని (తోలుకొని) పోవుచున్నాఁడు. पथिकः बालं मार्गं पृच्छति - బాటసారి బాలుని మార్గమును అడుగు చున్నాఁడు. दरिद्रः धनिकं धनं याचते - దరిద్రుఁడు ధనవంతుని ధనమును యాచించు చున్నాఁడు.

(4) रुच् (ఇష్టపడు) అను ధాతువుకు సంబంధించిన నామవాచకము (మనుష్యుని పేరుగాని వస్తువు పేరుగాని) చతుర్థీ విభక్తిలో ఉండవలెను.

ఉ. गीतं न रोचते वृद्धाय - వృద్ధునికి పాట ఇష్టపడదు.

(5) కొన్నిచోట్ల कथ् (చెప్పు) అనుధాతువుకు రెండు కర్మలు వచ్చును. అప్పుడు రెండవకర్మ (మనుష్యుని తెలుపు నది) షష్ఠీవిభక్తిలోఁగాని చతుర్థీవిభక్తిలోఁగాని ఉండవలెను.

ఉ. आचार्यः शिष्याय లేక शिष्यस्य कथाः कथयति - ఉపాధ్యాయుఁడు శిష్యునికి కథలు చెప్పుచున్నాఁడు.

III

ఇప్పుడు రెండవవికరణి (అదాదిగణము) లో చేరిన ब्रू, दुह ధాతువులకు ఉభయపద (పరస్మైపద, ఆత్మనేపద) రూపములలో తొమ్మిది 'ల' కారములయందును కలుగు భేదమునకు దృష్టాంతము చూపఁబడును.

ब्रू (మాటాడు), పరస్మై, ౨వ వికరణి.

లట్ (వర్తమానకాలము.)

	ఏ	ద్వి	బ
ప్ర.	ब्रवीति	ब्रूतः	ब्रुवन्ति
మ.	ब्रवीषि	ब्रूथः	ब्रूथ
ఉ.	ब्रवीमि	ब्रूवः	ब्रूमः

లేక

లట్ (వర్తమానకాలము.)

	ఏ	ద్వి	బ
ప్ర.	आह	आहतुः	आहुः
మ.	आत्थ	आहथुः	ब्रूथ
ఉ.	ब्रवीमि	ब्रूवः	ब्रूमः

लिट्

	ఏ	ద్వి	బ
ప్ర.	उवाच	ऊचतुः	ऊचुः
మ.	उवचिथ / उवक्थ	ऊचथुः	ऊच
ఉ.	उवाच / उवच	ऊचिव	ऊचिम

लुट्

ఏ	ద్వి	బ
वक्ता	वक्तारौ	वक्तारः
वक्तासि	वक्तास्थः	वक्तास्थ
वक्तास्मि	वक्तास्वः	वक्तास्मः

लृट्

ఏ	ద్వి	బ
वक्ष्यति	वक्ष्यतः	वक्ष्यन्ति
वक्ष्यसि	वक्ष्यथः	वक्ष्यथ
वक्ष्यामि	वक्ष्यावः	वक्ष्यामः

लोट्

ఏ	ద్వి	బ
ब्रवीतु } ब्रूतात् }	ब्रताम्	ब्रुवन्तु
ब्रूहि } ब्रूतात् }	ब्रूतम्	ब्रूत
ब्रवाणि	ब्रवाव	ब्रवाम

लङ्

ఏ	ద్వి	బ
अब्रवीत्	अब्रूताम्	अब्रुवन्
अब्रवीः	अब्रूतम्	अब्रूत
अब्रवम्	अब्रूव	अब्रूम

విధి లిఙ్

	ఏ	ద్వి	బ
ప్ర.	ब्रूयात्	ब्रूयाताम्	ब्रूयुः
మ.	ब्रूयाः	ब्रूयातम्	ब्रूयात
ఉ.	ब्रूयाम्	ब्रूयाव	ब्रूयाम

ఆశీర్లిఙ్ (లిఙ్.)

	ఏ	ద్వి	బ
ప్ర.	उच्यात्	उच्यास्ताम्	उच्यासुः
మ.	उच्याः	उच्यास्तम्	उच्यास्त
ఉ.	उच्यासम्	उच्यास्व	उच्यास्म

లుఙ్

	ఏ	ద్వి	బ
ప్ర.	अवोचत्	अवोचताम्	अवोचन्
మ.	अवाचः	अवोचतम्	अवोचत
ఉ.	अवोचम्	अवोचाव	अवोचाम

లృఙ్

	ఏ	ద్వి	బ
ప్ర.	अवक्ष्यत्	अवक्ष्यताम्	अवक्ष्यन्
మ.	अवक्ष्यः	अवक्ष्यतम्	अवक्ष्यत
ఉ.	अवक्ष्यम्	अवक्ष्याव	अवक्ष्याम

ब्रू (మాటాడు), ఆత్మనే, 2-వ వికరణి.

लट्

	ఏ	ద్వి	బ
ప్ర.	ब्रूते	ब्रुवाते	ब्रुवते
మ.	ब्रूषे	ब्रुवाथे	ब्रूध्वे
ఉ.	ब्रुवे	ब्रूवहे	ब्रूमहे

लिट्

	ఏ	ద్వి	బ
ప్ర.	ऊचे	ऊचाते	ऊचिरे
మ.	ऊचिषे	ऊचाथे	ऊचिध्वे
ఉ.	ऊचे	ऊचिवहे	ऊचिमहे

लुट्

	ఏ	ద్వి	బ
ప్ర.	वक्ता	वक्तारौ	वक्तारः
మ.	वक्तासे	वक्तासाथे	वक्ताध्वे
ఉ.	वक्ताहे	वक्तास्वहे	वक्तास्महे

लृट्

	ఏ	ద్వి	బ
ప్ర.	वक्ष्यते	वक्ष्येते	वक्ष्यन्ते
మ.	वक्ष्यसे	वक्ष्येथे	वक्ष्यध्वे
ఉ.	वक्ष्ये	वक्ष्यावहे	वक्ष्यामहे

లోట్

	ఏ	ద్వి	బ
ప్ర.	ब्रूताम्	ब्रुवाताम्	ब्रुवताम्
మ.	ब्रूष्व	ब्रुवाथाम्	ब्रूध्वम्
ఉ.	ब्रवै	ब्रवावहै	ब्रवामहै

లఙ్

	ఏ	ద్వి	బ
ప్ర.	अब्रूत	अब्रुवाताम्	अब्रुवत
మ.	अब्रूथाः	अब्रुवाथाम्	अब्रूध्वम्
ఉ.	अब्रुवि	अब्रूवहि	अब्रूमहि

విధి లిఙ్

	ఏ	ద్వి	బ
ప్ర.	ब्रुवीत	ब्रुवीयाताम्	ब्रुवीरन्
మ.	ब्रुवीथाः	ब्रुवीयाथाम्	ब्रुवीध्वम्
ఉ.	ब्रुवीय	ब्रुवीवहि	ब्रुवीमहि

ఆశీర్లిఙ్ (లిఙ్.)

	ఏ	ద్వి	బ
ప్ర.	वक्षीष्ट	वक्षीयास्ताम्	वक्षीरन्
మ.	वक्षीष्ठाः	वक्षीयास्थाम्	वक्षीध्वम्
ఉ.	वक्षीय	वक्षीवहि	वक्षीमहि

లుఙ్

	ఏ	ద్వి	బ
ప్ర.	अवोचत	अवोचेताम्	अवोचन्त
మ.	अवोचथाः	अवोचेथाम्	अवोचध्वम्
ఉ.	अवोचे	अवोचावहि	अवोचामहि

లృఙ్

	ఏ	ద్వి	బ
ప్ర.	अवक्ष्यत	अवक्ष्येताम्	अवक्ष्यन्त
మ.	अवक्ष्यथाः	अवक्ष्येथाम्	अवक्ष्यध्वम्
ఉ.	अवक्ष्ये	अवक्ष्यावहि	अवक्ष्यामहि

दुह् (పాలుపితుకు), పరస్మై, 2-వ వికరణి.

లట్

	ఏ	ద్వి	బ
ప్ర.	दोग्धि	दुग्धः	दुहन्ति
మ.	धोक्षि	दुग्धः	दुग्ध
ఉ.	दोह्मि	दुह्वः	दुह्मः

లిట్

	ఏ	ద్వి	బ
ప్ర.	दुदोह	दुदुहतुः	दुदुहुः
మ.	दुदोहिथ	दुदुहथुः	दुदुह
ఉ.	दुदोह	दुदुहिव	दुदुहिम

లుట్

	ఏ	ద్వి	బ
ప్ర.	दोग्धा	दोग्धारौ	दोग्धारः
మ.	दोग्धासि	दोग्धास्थः	दोग्धास्थ
ఉ.	दोग्धास्मि	दोग्धास्वः	दोग्धास्मः

లృట్

	ఏ	ద్వి	బ
ప్ర.	धोक्ष्यति	धोक्ष्यतः	धोक्ष्यन्ति
మ.	धोक्ष्यसि	धोक्ष्यथः	धोक्ष्यथ
ఉ.	धोक्ष्यामि	धोक्ष्यावः	धोक्ष्यामः

లోట్

	ఏ	ద్వి	బ
ప్ర.	दोग्धु दुग्धात्	दुग्धाम्	दुहन्तु
మ.	दुग्धि दुग्धात्	दुग्धम्	दुग्ध
ఉ.	दोहानि	दोहाव	दोहाम

లఙ్

	ఏ	ద్వి	బ
ప్ర.	अधोक् (ग्)	अदुग्धाम्	अदुहन्
మ.	अधोक् (ग्)	अदुग्धम्	अदुग्ध
ఉ.	अदोहम्	अदुह्व	अदुह्म

విధి लिङ्

	ఏ	ద్వి	బ
ప్ర.	दुह्यात्	दुह्याताम्	दुह्युः
మ.	दुह्याः	दुह्यातम्	दुह्यात
ఉ.	दुह्याम्	दुह्याव	दुह्याम

ఆశీర్లిఙ్ (लिङ्)

	ఏ	ద్వి	బ
ప్ర.	दुह्यात्	दुह्यास्ताम्	दुह्यासुः
మ.	दुह्याः	दुह्यास्तम्	दुह्यास्त
ఉ.	दुह्यासम्	दुह्यास्व	दुह्यास्म

लुङ्

	ఏ	ద్వి	బ
ప్ర.	अधुक्षत्	अधुक्षताम्	अधुक्षन्
మ.	अधुक्षः	अधुक्षतम्	अधुक्षत
ఉ.	अधुक्षम्	अधुक्षाव	अधुक्षाम

लृङ्

	ఏ	ద్వి	బ
ప్ర.	अधोक्ष्यत्	अधोक्ष्यताम्	अधोक्ष्यन्
మ.	अधोक्ष्यः	अधोक्ष्यतम्	अधोक्ष्यत
ఉ.	अधोक्ष्यम्	अधोक्ष्याव	अधोक्ष्याम

దుహ్ (పాలుపితుకు, ఆత్మనే, 2-వ వికరణి.)

లట్

	ఏ	ద్వి	బ
ప్ర.	दुग्धे	दुहाते	दुहते
మ.	धुक्षे	दुहाथे	धुग्ध्वे
ఉ.	दुहे	दुहवहे	दुह्महे

లిట్

	ఏ	ద్వి	బ
ప్ర.	दुदुहे	दुदुहाते	दुदुहिरे
మ.	दुदुहिषे	दुदुहाथे	दुदुहिध्वे లేక दुदुहिढ्वे
ఉ.	दुदुहे	दुदुहिवहे	दुदुहिमहे

లుట్

	ఏ	ద్వి	బ
ప్ర.	दोग्धा	दोग्धारौ	दोग्धारः
మ.	दोग्धासे	दोग्धासाथे	दोग्धाध्वे
ఉ.	दोग्धाहे	दोग्धास्वहे	दोग्धास्महे

లృట్

	ఏ	ద్వి	బ
ప్ర.	धोक्ष्यते	धोक्ष्येते	धोक्ष्यन्ते
మ.	धोक्ष्यसे	धोक्ष्येथे	धोक्ष्यध्वे
ఉ.	धोक्ष्ये	धोक्ष्यावहे	धोक्ष्यामहे

లోట్

	ఏ	ద్వి	బ
ప్ర.	दुग्धाम्	दुहाताम्	दुहताम्
మ.	धुक्ष्व	दुहाथाम्	धुग्ध्वम्
ఉ.	दोहै	दोहावहै	दोहामहै

లఙ్

	ఏ	ద్వి	బ
ప్ర.	अदुग्ध	अदुहाताम्	अदुहत
మ.	अदुग्धाः	अदुहाथाम्	अधुग्ध्वम्
ఉ.	अदुहि	अदुह्वहि	अदुह्महि

విధి (లిఙ్)

	ఏ	ద్వి	బ
ప్ర.	दुहीत	दुहीयाताम्	दुहीरन्
మ.	दुहीथाः	दुहीयाथाम्	दुहीध्वम्
ఉ.	दुहीय	दुहीवहि	दुहीमहि

ఆశీర్లిఙ్ (లిఙ్)

	ఏ	ద్వి	బ
ప్ర.	धुक्षीष्ट	धुक्षीयास्ताम्	धुक्षीरन्
మ.	धुक्षीष्ठाः	धुक्षीयास्थाम्	धुक्षीध्वम्
ఉ.	धुक्षीय	धुक्षीवहि	धुक्षीमहि

लुङ्

	ఏ	ద్వి	బ
ప్ర.	अदुग्ध अधुक्षत	अधुक्षाताम्	अधुक्षन्त
మ.	अदुग्धाः अधुक्षथाः	अधुक्षाथाम्	अधुग्ध्वम् अधुक्षध्वम्
ఉ.	अधुक्षि	अधुक्षावहि	अधुक्षामहि

लृङ्

	ఏ	ద్వి	బ
ప్ర.	अधोक्ष्यत	अधोक्ष्येताम्	अधोक्ष्यन्त
మ.	अधोक्ष्यथाः	अधोक्ष्येथाम्	अधोक्ष्यध्वम्
ఉ.	अधोक्ष्ये	अधोक्ष्यावहि	अधोक्ष्यामहि

అధ్యాయము ౧౦.

సమాసములు.

(Compounds.)

అనేక పదములను చేర్చి ఒక్కటే పదముగా చెప్పుట సమాస మనఁబడును. ముఖ్యమైన సమాసములు :—

(1) तत्पुरुष, (2) कर्मधारय, (3) द्विगु, (4) बहुव्रीहि (5) अव्ययीभाव, (6) द्वन्द्व.

వీనిలోఁజేరిన విశేష సమాసములు:—

(1) अलुक्, (2) गति, (3) नित्य, (4) असमर्थ-సమాసములు.

సమాసార్థమును బోధించు వాక్యము విగ్రహమనఁబడును.

I. తత్పురుషము (Determinative Compounds.)

ఇది రెండు పదములవలన నేర్పడును. వీనిలో మొదటి పదముయొక్క అర్థము ముఖ్యము. ఇది ఎనిమిది విధములు—ఇవి:—

(1) ప్రథమా తత్పురుషము.

ఉ. उत्तरकायः=उत्तरः कायस्य=దేహముయొక్క క్రింది భాగము.

पूर्वकायः=पूर्वः कायस्य=దేహముయొక్క పై భాగము.

अर्धपिप्पली—अर्धं पिप्पल्याः=పిప్పలియొక్క సగము మొ॥

(2) ద్వితీయా తత్పురుషము:—

ఉ. अन्नबुभुक्षुः=अन्नं बुभुक्षुः=అన్నమును తినఁగోరినవాఁడు.

खट्वारूढः=खट्वाम् आरूढः=మంచమును ఎక్కినవాఁడు.

(3) తృతీయా తత్పురుషము:—

ఉ. मासावरः=मासेन अवरः=నెలచేత చిన్నవాఁడు.

विद्यानिपुणः=विद्यया निपुणः=విద్యచేత నిపుణుఁడు (సమర్థుఁడు.)

(4) చతుర్థీతత్పురుషము :—

ఉ. भूतबलिः=भूतेभ्यो बलिः=భూతముల కొఱకు బలి.

यूपदारु=यूपाय दारु=యూపము కొఱకు దారు(కొయ్య.)

(5) పఞ్చమీ తత్పురుషము :—

ఉ. चोरभयम्=चोरात् भयम्=చోరునివలన భయము.

सुखापेतः = सुखात् अपेतः = సుఖమునుండి తొలఁగిన వాఁడు.

(6) షష్ఠీ తత్పురుషము:—

ఉ. राजपुरुषः=राज्ञः पुरुषः=రాజుయొక్క బంటు.

वृक्षमूलम्=वृक्षस्य मूलम्=చెట్టుయొక్క మొదలు మొ॥

(7) సప్తమీ తత్పురుషము :—

ఉ. स्थालीपक्वम् = स्थाल्यां पक्वम् = స్థాలియందు వండఁబడినది.

दानशौण्डः=दाने शौण्डः=దానమునందు ప్రసిద్ధుఁడు.

(8) నఞ్ తత్పురుషము :—

ఉ. अज्ञानम्=न ज्ञानम्= జ్ఞానము కానిది.

अब्राह्मणः=न ब्राह्मणः=బ్రాహ్మణుఁడు కానివాఁడు.

अनश्वः=न अश्वः=అశ్వము కానిది.

II. కర్మధారయ సమాసము.

(Appositional Determinative Compounds.)

ఇది ఏడువిధములు :—

(1) విశేషణపూర్వపదకర్మధారయము:—ఇందు పూర్వ

పదము విశేషణముగాను ఉత్తరపదము విశేష్యముగాను ఉండును. మొదటిది రెండవదానియొక్క గుణమును వర్ణించును.

ఉ. नीलोत्पलानि=नीलानि च तानि उत्पलानि च=నల్లనివైన ఉత్పలములు (కమలములు) ఇట 'नील' అనువిశేషణము 'उत्पलानि' అను విశేష్యముయొక్క గుణమును తెలుపును

अल्पवातः = अल्पश्चासौ वातश्च = అల్పమైన వాయువు. सत्सरांसि = सन्ति च तानि सरांसि च = మంచివైన సరస్సులు. रम्यलता=रम्या च सा लता च=రమ్యమైన లత (తీగ) మొ॥

(2) విశేష్యపూర్వపదకర్మధారయము:—ఇందు మొదటిపదము విశేష్యముగా నుండును.

ఉ. मयूरव्यंसकाः= व्यंसकाश्च ते मयूराश्च=వ్యంసకములైన (మోసముచేయు) నెమళ్లు.

वैयाकरण खसूचिः = ఖసూచి (ప్రతిభలేని) వైయాకరణుడు మొ॥

(3) విశేషణోభయపదకర్మధారయము :— ఇందు రెండు పదములును ఒక విశేష్యమునకే విశేషణములుగా నుండును.

ఉ. स्नातानुलिप्ताः = स्नाताश्च ते अनुलिप्ताश्च=స్నాతులును (వారు) అనులిప్తులును, అనగా స్నానముచేసినవారును (వారు) ఒడలికి పూతపూసికొన్నవారును అని యర్థము. ఇచట 'स्नात' అను పదము, 'अनुलिप्त' అనుపదము రెండు

విశేషణములు. भोज्योष्णम्=भोज्यं च (तत्) उष्णं च = భోజ్యముసు (అది) ఉష్ణమును.

भोज्य, उष्ण అనుపదములు రెండును విశేషణములు.

(4) ఉపమానోత్తరపదకర్మధారయము :— ఇందు రెండవపదము ఉపమానమును లేక పోలికను తెలుపును.

ఉ. पुरुषव्याघ्रः=पुरुषः व्याघ्र इव=పురుషుడు వ్యాఘ్రమువలె, అనగా పులివంటి పురుషుడు అని యర్థము. कपिकुञ्जराः=कपयः कुञ्जराः इव=కపులు కుంజరములవలె.

అనగా ఏనుగులవంటి కోతులు. ఈసమాసముయొక్క విగ్రహములో 'इव' అనునది ఉపమానమును సూచించునట్టి పదము.

(5) ఉపమానపూర్వపదకర్మధారయము :— ఇందు పూర్వపదము ఉపమానమును తెలుపును.

ఉ. घनश्यामः = घन इव श्यामः = మేఘమువలె నల్లనివాడు; द्राक्षामधुरा = द्राक्षा इव मधुरा = ద్రాక్షవలె తీయనిది.

(6) సంభావనా పూర్వపద కర్మధారయము :—

ఉ. तमालवृक्षः = तमालः इति वृक्षः = తమాలము అను చెట్టు. विन्ध्यपर्वतः = विन्ध्यः इति पर्वतः = వింధ్య అను పర్వతము మొ॥.

ఇందు మొదటిపదము పేరుగా ఉండును.

(7) అవధారణా పూర్వపద కర్మధారయము.

ఉ. मुक्तिरत्नानि = मुक्तयः एव रत्नानि = ముక్తులే రత్నములు. कल्पनोर्मयः = कल्पना एव ऊर्मयः = కల్పనలే ఊర్ములు, అనఁగా ఊహలే అలలు మొ॥

ఇందు మొదటిపదము చెప్పునది రెండవ పదముయొక్క అర్థమును దృఢపఱచును.

III. ద్విగుసమాసము.

(Numeral Determinative Compounds.)

(1) ఏకవద్భావిద్విగువు:—పెక్కు వస్తువులను ఒక్కటిగా తీసికొని సమాహారముగా (మొత్తముగా) చెప్పునది.

ఉ. पञ्चवटी = पञ्चानां वटानां समाहारः = అయిదు అయిన వటముల (మఱ్ఱిచెట్ల) యొక్క సమాహారము లేక చేరిక.

त्रिलोकी = त्रयाणां लोकानां समाहारः = మూఁడు అయిన లోకములయొక్క సమాహారము.

त्रिभुवनम् = त्रयाणां भुवनानां समाहारः = మూఁడైన భువనముల (ప్రపంచముల)యొక్క సమాహారము.

पञ्चगवम् = पञ्चानां गवां समाहारः = అయిదు అయిన గోవులయొక్క సమాహారము.

(2) అనేకవద్భావి ద్విగువు:—

ఉ. षाण्मातुरः = षण्णां मातॄणाम् अपत्यं पुमान् = ఆఱుగురు తల్లులయొక్క అపత్యము (బిడ్డ) అయిన పురుషుఁడు (కుమారస్వామి).

अष्टाकपालः = अष्टसु कपालेषु संस्कृतः पुरोडाशः = ఎనిమిదియైన కపాలముల (మట్టి పిడతల)యందు సంస్కరింపఁబడిన పురోడాశము (హోమముచేయఁగా మిగిలినది).

IV. బహువ్రీహి సమాసము.

(Attributive Compounds.)

ఇందు ఏడు విధములు కలవు. ఇవి ద్విపద బహువ్రీహి మొదలగునవి. ఇది అన్యపదార్థ ప్రధానము, అనఁగా దీని యర్థము మఱియొకవస్తువుకు సంబంధించియుండును.

1. ద్విపద బహువ్రీహి.

ఇందు రెండుపదములు మాత్రము ఉండును.

ఉ. **प्राप्ताग्निः = प्राप्तः अग्निः येन सः** = ఎవనిచేత అగ్ని పొందఁబడినదో వాఁడు. ఇచట అగ్నిని పొందినవాఁడు మఱియొకఁడని యర్థము. **दत्तपशुः = दत्तः पशुः यस्मै सः** = ఎవనికొఱకు (కి) పశువు ఈయఁబడినదో వాఁడు. ఇచట పశువును తీసికొన్నవాఁడు మఱియొకఁడు. **महाबलः = महत् बलम् यस्य सः** = ఎవనికి బలము ఎక్కువో వాఁడు మొ॥

2. బహుపదబహువ్రీహి.

ఇందు పెక్కుపదములుండును.

ఉ. **दिव्यसुन्दरविग्रहः = दिव्यः सुन्दरः विग्रहः यस्य सः** = దివ్యము సుందరమును అగు రూపము ఎవనికో వాఁడు. **नीलोज्ज्वलवपुः = नीलं च उज्ज्वलं च वपुः यस्य सः** = నీలమును,

ఉజ్జ్వలమును (ప్రకాశమానమును) అగు దేహము ఎవనికో వాఁడు మొ॥

3. సంఖ్యోభయపదబహువ్రీహి.

ఇందు రెండు పదములును సంఖ్యలుగా ఉండును.

ఉ. द्वित्राः = द्वौ वा त्रयो वा= రెండుగాని మూఁడుగాని, पञ्चषाः = पञ्च वा षट्वा = అయిదుగాని ఆఱుగాని కలవి మొ॥

4. సంఖ్యోత్తరపదబహువ్రీహి.

ఇందు ఉత్తరపదము అనఁగా రెండవ పదము సంఖ్యగా ఉండును.

ఉ. उपदशाः = दशानां समीपे ये सन्ति ते = పదికి దగ్గఱగానుండునవి ఏవో అవి. उपैकादशाः = एकादशानां समीपे ये सन्ति ते =పదునొకటికి దగ్గఱగా ఉండునవి ఏవో అవి మొ॥

5. సహపూర్వపదబహువ్రీహి.

ఇందు 'సహ' అనునది పూర్వపదముగా ఉండును.

ఉ. सकलाः = कलाभिः सहवर्तन्त इति = కళలతో కూడనుండువారు (గనుక). सहसन्तानाः = सन्तानैः सह वर्तन्त इति = సంతానములతో కూడ ఉండువారు (గనుక).

6. దిగన్తరాళ లక్షణ బహువ్రీహి.

ఇది దిక్కులయొక్క అంతరాళ (నడిమిభాగము)లక్షణమును తెలుపును.

ఉ. उत्तरपूर्वा = उत्तरस्याश्च पूर्वस्याश्च दिशोर्यदन्तरालं सा = ఉత్తరపుదిక్కునకు తూర్పుదిక్కునకు నడిమ ఉండునదియో

అది. दक्षिणपूर्वा = दक्षिणस्याश्च पूर्वस्याश्च दिशोर्यदन्तरालं सा = దక్షిణదిక్కునకును తూర్పు దిక్కునకును నడుమ ఉండునది ఏదియో అది మొ॥

7. వ్యతిహార లక్షణ బహువ్రీహి.

ఉ. मुष्टीमुष्टि = मुष्टिभिः मुष्टिभिः प्रहृत्य इदं युद्धं प्रवृत्तम् = పిడికిళ్లతో పిడికిళ్లతో గ్రుద్ది ఈ యుద్ధము జరిగినది (గనుక). केशाकेशि = केशेषु केशेषु गृहीत्वा इदं युद्धं प्रवृत्तम् = జుట్టుజుట్టు పట్టుకొని ఈ యుద్ధము జరిగినది (గనుక). ఇందలి పదములు పరస్పరము ఒకటే పనిని తెలుపును.

V. అవ్యయీభావసమాసము.

(Adverbial Compounds.)

ఇది రెండువిధములు - అవ్యయపూర్వపదమని, నామపూర్వపదమనియు. అవ్యయపూర్వపదమునందు అవ్యయము పూర్వపదముగా ఉండును.

ఉ. प्रत्यहम् = अहनि अहनि = దినదినము. यथाशक्ति = शक्तिम् अनतिक्रम्य = శక్తిని మించకుండ. నామపూర్వపదమునందు నామము పూర్వపదముగా ఉండును :—

ఉ. सूपप्रति = सूपस्य लेशः = పప్పుయొక్క లేశము, అ - కొంచెము పప్పు. शाकप्रति = शाकस्य लेशः = కూరయొక్క కొంచెము, అ - కొంచెము కూర - మొ॥

VI. ద్వంద్వసమాసము.
(Copulative Compounds.)

ఈ సమాసమునందు రెండుపదార్థములు ప్రధానముగా ఉండును. ఇది నాలుగు విధములు.

(1) ద్విపదేతరేతరయోగద్వంద్వము.

రెండు పదములు ఒకటిగా చేరుట:—

ఉ. रामरावणौ = रामश्च रावणश्च = రాముడును, రావణుడును. भार्यापुत्रौ = भार्या च पुत्रश्च=భార్యయు పుత్రుడును.

(2) బహుపదేతరేతరయోగద్వంద్వము.

అనేకపదార్థములు ఒకదానితో ఒకటిచేరుట:—

ఉ. धर्मार्थकाममोक्षाः = धर्मश्च अर्थश्च कामश्च मोक्षश्च = ధర్మమును అర్థమును కామమును మోక్షమును ధర్మార్థ కామ మోక్షములు.

(3) ద్విపద సమాహారద్వంద్వము.

రెండు పదార్థములనుచేర్చి ఒక మొత్తముగా చెప్పుట.

ఉ. शीतोष्णम् = शीतं च उष्णं च तयोः समाहारः = శీతము ఉష్ణము రెంటియొక్క మొత్తము. सुखदुःखम् = सुखं च दुःखं च तयोः समाहारः = సుఖము దుఃఖము రెంటియొక్క మొత్తము.

(4) బహుపద సమాహారద్వంద్వము.

అనేకపదార్థములనుచేర్చి ఒకమొత్తముగా చెప్పుట.

ఉ. अश्वहस्तिरथम् = अश्वश्च हस्ती च रथश्च तेषां समाहारः= గుఱ్ఱము,ఏనుగు, రథము వీనియొక్క మొత్తము.

ढक्कामृदङ्गपटहम् = ढक्का च मृदङ्गश्च पटहश्च तेषां समाहारः= ఢక్క, మద్దెల, తప్పెట వీనియొక్క సమాహారము.

వీనిలో అంతర్గతమైన విశేషసమాసము——

అలుక్సమాసము.

ఉ. कण्ठेकालः = कण्ठे कालः यस्य सः = మెడయందు నలుపుగలవాఁడు, जनुषान्धः = जनुषा अन्धः = పుట్టుకచేత గ్రుడ్డి = పుట్టుగ్రుడ్డి.

వృత్తులు.

కృద్వృత్తి.

క్రియయొక్క రూపము మారి ఏర్పడు విశేష్యము (వస్తువాచకము) కృద్వృత్తి యనఁబడును.

ఉ. (1) भजन्त इति - भक्ताः = భజించువారు గనుక భక్తులు.

(2) म्रियन्त इति = मर्त्याः = చచ్చువారు గనుక మర్త్యులు.

(3) न म्रियन्त इति = अमराः = చచ్చువారు కారు గనుక అమరులు.

(4) ज्ञायते अनेनेति = ज्ञानम् = దీనిచేత తెలిసికొనఁబడును గనుక జ్ఞానము.

(5) उच्यते इति = वाक् = చెప్పఁబడునది గనుక వాక్కు

తద్ధితవృత్తి.

ఉ. (1) मनोरपत्यानि पुमांसः = मानवाः = మనువుయొక్క బిడ్డలైన పురుషులు - మానవులు

(2) अदितेरपत्यानि पुमांसः = आदितेयाः = అదితియొక్క బిడ్డలైనపురుషులు - ఆదితేయులు. ఒక నామవాచకమునుండి దానికి సంబంధించిన యర్థమును లేక వస్తువును తెలుపుటకు రూపభేదమును పొందివచ్చునట్టి నామవాచకము తద్ధితమనం బడును.

(3) दितेः अपत्यानि पुमांसः = दैतेयाः — దితియొక్క బిడ్డలైనపురుషులు - దైతేయులు

(4) दशरथस्य अपत्यं पुमान् - दाशरथिः - దశరథుని బిడ్డ అయిన పురుషుఁడు - దాశరథి (రాముఁడు).

(5) पुलस्त्यस्य गोत्रापत्यं पुमान् - पौलस्त्यः - పులస్త్యుని వంశపుబిడ్డ అయిన పురుషుఁడు. పౌలస్త్యుఁడు (రావణుఁడు)

ఏకశేషవృత్తి.

(ఒక్కటే మిగులుట.)

ఉ. 1. माता च पिता च - తల్లియు, తండ్రియు (ఇద్దఱికిని) - पितरौ.

2. सा च स च - ఆమెయు, అతఁడును (ఇద్దఱికిని)- तौ.

3. शिवा च शिवश्च - పార్వతియును, శివుఁడును (ఇద్దఱికిని) - शिवौ.

'Vavilla' Press, Madras, P. 1. Card Q. H, No. Ms. 22. 29-1-49—500.

సంస్కృతవ్యాకరణము.

శుద్ధపత్రము.

పంక్తి.	తప్పు.	ఒప్పు.
9	क	कृ
1	ख्य	ख्यं
5	वङ	अङ्क
6	छक	छट
3	गुरूणाम्	गुरूणाम्
17	పూర్ణసంఖ	పూర్ణస్వరసంఖ్య
10	धन + ऋद्धि	धन + ऋद्धिः
11	पैरधत	परैधते
21	रेम	रमे
9	आत्माक्षो पुत्र	आत्माक्षौश्र
10	अहर्तुंत्वे	अर्हंस्तुत्वे
12	उत्तरहिँरवसि	उत्तराहिँखसि
14	हरिवँन्दे	हरिँवन्दे
16	मू	मृ
14	నింది	నిండు
16	गुरूणाम्	गुरूणाम्
4	नेप	नप
5	तहन्	तहन्
3	मती:	नती
12	गौर्या	गौर्याः
16	పుంలిఙ్గ	పుంలింగ
3	వచన	వచన
12	कर्तॄ	कर्तॄ

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
52	7	आस्	अस्
54	4	సం. ప్ర.	—
54-ఫుట్నోటు		(సంయోగసమయములలో తప్పు). విభక్తులలో-అని ఉండవలెను. "విభక్తులలో" అనుమాట (Brackets) కు అవతల ఉండవలెను.	
54	17	वन्त्	वन्त्-मन्त्
54	18	वान्	वान्- मान्
55	21	విశె	విశే
57	13	సం. ప్ర.	—
57	16	రాజ	రాజు
58	11	ఙ కారము	ఙ కారఞకారములు
59	8	राजन्	राज्न्
59	10	ज्ञ	ज्ञ्
59	17	अत्मनः	आत्मनः
60	13	महिमन्	महिम्न्
62	16	पयस्	पयस्
62	19	न्	स्
63	3	ములలో	ములతో
63	4	మొదటనుండు	అంతమందుండు
63	9	సం. ప్ర.	—
63	13	द	द्
64	8	(हे) ,,	(हे)श्रेयन्
64	19	(हे) ,,	(हे) वेधः
64	21	भ्याम्	भ्याम्
66	1	गरयोभिः	गरीयोभिः
67	5	भ्याम्	भ्याम्
67	6	भिः	भिः
67	7	भ्यः	भ्यः

పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	ना	नी
4	पुस्	पुंस्
3	बिया	भिया
6	इ . ु	ई ु
16	,,	,,
7	पद्भ्याम्	पद्भ्याम्
15	अद्भ्यः	अद्भिः
17	त्व	त्व, त्वत्
19	त्वत्	—
2	యొక్క	యొక
16	గుంలకు	ములకు
10	లకు	నకు
12	त्वा	त्वया
1	अस्मद्	अस्मद्
20	तिस्रभ्यः	तिसृभ्यः
1	त्रिभ्यः	त्रिभिः
16	పులింగ్గ	పుంలిఙ్గ
16	धुरि	धुरी
2	मरा	राम
12	करायस्	वरीयस्
15	द्रढिष्ट	द्रढिष्ठ
15	fकल	किल
19	अय	अये
10	यथा	ఏప్రకారము (సంబంధార్థకము)
,,	यदा	ఎప్పుడు (సంబంధార్థకము)
17	मह	महे
20	म्रापत	मृगयते
16	याताम्	यताम्

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
125	13	हृश्	दृश्
139	20	गाति	यांति
141	13	ग्रतास्म	यत्रास्म
111	12	शमेण	रामेण
142	14	अन्याच:	अन्योन्य:
143	9	उच्चिरे	ऊचिरे
,,	10	ऊचिन्त	ऊँचिन्ते
,,	16	स्मन्न	पुत्रे

నిఘంటువులు

		ప్రతి 1-కి రూ.	అ.
శ్రీవేంకటేశాంధ్రము, పద్యకావ్యము	...	0	6
బాలచంద్రోదయము	...	0	8
షడ్భాషామంజరి, (ఆరుభాషల వొకేబ్యులరి)	...	1	8
తెనుగుసామెతలు with English Translation by Captain Carr.	...	1	4
శబ్దార్థచంద్రిక, శ్రీమహాకాళి సుబ్బారాయకృత ఆంధ్ర నిఘంటువు	...	3	0
Translation Guide-English to Telugu & Vice Versa.		1	8
సంస్కృతాంధ్రనిఘంటువు	...	3	8
త్రికాండశేషము, సటీక	...	1	12
విశ్వకోశము, (విశ్వనిఘంటువు) సటీక	...	2	8
మేదినీకోశము ,,	...	4	0
హారావళి, ఏకాక్షరీకోశము ,,	...	0	8
అమరము, ప్రథమకాండము, మూలము, పెద్దచ్చు	...	0	4
,, ,, టీక	...	0	8
అమరము 3 కాండలు, మూలము	...	0	12
ధనంజయనిఘంటువు	...	0	12

ఆంధ్రవ్యాకరణములు, అలంకారములు

ఆనందరంగరాట్ఛందము	...	1	8
ఆంధ్రభాషాభూషణము, పద్యకావ్యము	...	0	6
ఆంధ్రచంద్రాలోకము	...	0	12

ప్రతి 1-కి రు

[illegible] ... [illegible]
[illegible] ... [illegible]
[illegible] ... [illegible]
ఆంధ్రశబ్దచింతామణి, సటీక ... [illegible]
ఆంధ్రశబ్దమంజరి బి॥ సి॥ రామానుజాచార్యులు ... [illegible]
బాలవ్యాకరణము, శ్రీ చిన్నయసూరిగారిది ... [illegible]
బాలవ్యాకరణము, సుంకి రామమూర్తిగారి టీకతో ... [illegible]
[illegible] ... [illegible]
ప్రౌఢవ్యాకరణము ... [illegible]
బాలసరస్వతీయము ... [illegible]
విభక్తిచంద్రిక ... [illegible]

వ్యాకరణము, అలంకారములు

అభినయదర్పణము, సాంధ్రతాత్పర్యము ... [illegible]
భరతరసప్రకరణము ,, ... [illegible]
అథర్వణకారికావళి, టీకాతాత్పర్యము ... [illegible]
ఆంధ్రీకృతన్యాయదర్శనము, ప్రథమభాగము ... [illegible]
చంద్రాలోకము, సటీక ... [illegible]
లింగమంజరీ, ధాతుమంజరీ ... [illegible]
తర్కసంగ్రహము, సవ్యాఖ్యానము ... [illegible]
ప్రతాపరుద్రీయము ,, ... [illegible]
లఘుకౌముది, సటిప్పణము ... [illegible]
ఆంధ్రీకృతలఘుసిద్ధాంతకౌముది ... [illegible]
న్యాయకుసుమాంజలి, ఆంధ్రతాత్పర్యసహితము ... [illegible]
శబ్దమంజరి, శుద్ధప్రతి ... [illegible]
డిటో (నాగరిలిపి) చిన్నసైజు ... [illegible]

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు
292, ఎస్ప్లనేడ్, మదరాసు